ఆంధ్రసచిత్రవారపత్రిక

5-3-76
60 పైసలు



"నేను ఆ ఐదు రోజులు ఎవరి ముందుకూ వెళ్లేదాన్ని కాదు



ఇప్పుడు నాకు 'కేర్ ఫ్రీ' సానిటరీ నేప్‌కిన్‌లను
గురించి అదృష్టవశాత్తు తెలిసింది మరియు
నెలలో 30 పూర్తి రోజులు హాయిగా వున్నాను!"

వండర్‌రాప్‌గల క్రొత్త కేర్‌ఫ్రీ స్త్రీయొక్క
దేహమునకు పూర్తి సౌఖ్యమును, పూర్తి రక్షణను యిస్తుంది
నెలలో ఆ ఐదు రోజులు స్త్రీయొక్క దేహమునకు ఒక ప్రత్యేక
మైన రకపు రక్షణ తప్పకుండా కావాలి ఆ బాధ్యతను
తీసుకొనుటకు యిప్పుడు కేర్‌ఫ్రీ ఉంది
కేర్‌ఫ్రీ యొక్క పై పొరయగు సాటిలేని వండర్‌రాప్ చెమ్మను లోపలి
పొరలలోనికి త్వరగా పీల్చుకొంటుంది కనుక మీ చర్మము
పొడిగా ఉంటుంది మరియు మీరు సౌఖ్యముగా ఉంటారు



కేర్‌ఫ్రీ మాత్రమే నేప్‌కిన్ లోపలి పొరలలోనికి
చెమ్మను ఏకరీతిగా చేరేలా చేసే ప్రత్యేకమైన
పీల్చే గుణముగల పదార్థముతో తయారుచేయబడినది
అందువలన ఒకేచోటు తడిం పొడవదు

నేప్‌కిన్ అడుగు భాగమంతా మరియు రెండు
వైపులా చుట్టివున్న నీలి అంచు కారణముగా
మరక పడుతుందను బాధ ఉండదు

కేర్‌ఫ్రీ వాడుకలో ఎంతో వీలైనది ఎందుకంటే, దానిని
ఉపయోగించిన తరువాత సులభముగా ఫ్లష్ చేయవచ్చును
కనుక మీరు బయట తిరుగునపుడు లేక ప్రయాణములో
చికాకు పడరు

కేర్‌ఫ్రీ మీ దేహమునకు సౌఖ్యముగా
సరిపోయేలా మార్చుకోగలిగే సైజులో
లభిస్తోంది ప్రతి ప్యాకులోను
ఉచితముగా యివ్వబడే కేర్‌ఫ్రీ
బెల్టు పెట్టబడింది

అమ్మయ్య! మీరు నెలలో
30 పూర్తి రోజులు
హాయిగా ఉండగలరు!

ఇంకా ఎక్కువ
మంచి వస్తువులు
కావాలనే స్త్రీలకు
క్రొత్త, మేలు రకపు,
మార్చుకోగలిగే బెల్టు విడిగా
అమ్మబడుతోంది దానిని కేర్‌ఫ్రీ సానిటరీ
నేప్‌కిన్‌లను అమ్మే షాపులలో చూడండి

ఇప్పుడు
చేతిలో యిమిడే
క్రొత్త
పోలి బ్యాగ్‌లో





జాన్సన్ & జాన్సన్ స్త్రీలకు హాయియైన రక్షణకు

అట్టమీది బొమ్మ

ముఖచిత్రాలు మంచిని అంటే అంజలి, శాంత కుమారి, సూర్యకాంతం వాళ్ళని వేయమని కోరుతున్నాము

కె. అనసూయా, శ్రీరాములు, రాజశ్రీ, జయశ్రీ (గుంటూరు)

ఉత్తరాలు

సీరియల్

మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "జీడిగుంట రామచంద్ర మూర్తిగారి సీరియల్ 'మనుగడలో మలుపులు" అన్న కథ చాలా బాగుంటోంది నిజం చెప్పాలి కథ చాలా బాగుంది సామాన్యుని సణుగుడు ఈ


(45వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం . 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం 5–3–'76
రాక్షసనామ సం ఫాల్గుణ శు చవితి
సంపుటము 69 సంచిక 26
సంపాదకుడు
శివలెంక రాధకృష్ణ
★
సంవత్సరచందా – రు 33–80
ఆరుమాసాల చందా – రు 16–90
విడి ప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

• లోకం పోకడ — ఊమెన్



Statement about ownership and other particulars about newspaper.

ANDHRA SACHITRA VARA PATRIKA

FORM IV (See Rule 8)

1 **Place of publication**
Vijayawada

2. **Periodicity of its publication**
Weekly

3 **Printer's Name**
Sri S Nageswara Rao
Whether citizen of India Yes
Address 16, Luz Avenue, Mylapore, Madras-4

4 **Publisher's Name**
Sri S Nageswara Rao
Whether citizen of India Yes
Address 16, Luz Avenue, Mylapore, Madras-4

5 **Editor's Name**
Sri S Radhakrishna
Whether citizen of India Yes
Address 16, Luz Avenue, Mylopore, Madras-4.

Names and addresses of Individuals who own the newspaper and partners or share-holders - holding more than one percent of the total capital

	Names	Addresses
1	Mr S. Radhakrishna,	16, Luz Avenue Mylapore, Madras-4
2	Mrs S Kamakshamma	Do
3	Mr S Nageswara Rao	Do
4	Mrs S Rajeswari	Do
5	Mrs S Seshamma	Do

I, S. Nageswara Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S. NAGESWARA RAO
1-3-'76. **Signature of Publisher.**

హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

యువాష్టావధాని :

"పేదల్ సాదలు కూడుగుడ్డలకు
తృప్తించెందిరయ్యెయ్యెడన్
మేధావంతులకున్ ప్రయోజనము
లున్మేషించె కృష్యాదిక
ప్రాదుర్భావ పరిష్కృత ప్రబల
దివ్యచ్ఛక్తి రాణించె నీ
మా దేశమ్మున నేడు కన్గొనిన
వింశత్యంశ బంధమ్మునన్"

అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వింశతి సూత్ర ఆర్థిక పథకాన్ని వర్ణించారు యువాష్టావధాని శ్రీ గండ్లూరి దత్తాత్రేయశర్మ ఫిబ్రవరి 7వ తేదీన నాంపల్లి జూనియర్ కళాశాలలో అష్టావధానం చేస్తూ, నాలుగు సంవత్సరాలుగా జంట నగరాలలో ఎన్నో అష్టావధానాలు చూస్తున్నాను. ఎన్నో ఆశుకవితా గోష్ఠులకు హాజరవుతున్నాను. దత్తాత్రేయశర్మ అష్టావధానమంత నామనస్సును ఆకట్టినట్టుగా మరొకటి ఆకట్టలేదు దీనికి కారణం నేను ఈ అవధానానికి అధ్యక్షత వహించడమే నా, కొంత పక్షపాతం ఉందేమోనని ఆత్మపరిశీలన చేసుకొన్నాను కాదు, కాదు, అని అంతరాత్మ ఉద్ఘోషించింది. దత్తాత్రేయశర్మ ఇంకా పహలాపచ్చీసు దాటని యువకుడు, నిజంగా చెప్పాలంటే, చిదిమినపాల్గారు చెక్కుటద్దములవాడు. తిరుపతి సంస్కృత కళాశాలలో పలువురు ఆచార్యుల వద్ద విద్యనేర్చిన పట్టభద్రుడు. మధురకవి బెళ్ళూరి శ్రీనివాస మూర్తి అంతేవాసిత్వంతో తన వ్యుత్పత్తికి మెరుగులు దిద్దుకొని, అవధాన ప్రక్రియ అభ్యసించినవాడు ప్రస్తుతం ద్రోణాచలంలో పండితుడు వీటన్నిటికిలోడు వర్తమాన విషయాలనుఎప్పటికప్పుడు వార్తాపత్రికలను చదివి గ్రహించి, ఎవరైనా పృచ్ఛకులు పృచ్ఛం అల్లాడిస్తారేమోనని, వాటిపైన పద్యాలు అల్లుకొని, సమయస్ఫూర్తితో అలికించే చాతుర్యం కలవాడు కనుకనే మొన్నటి అష్టావధానంలో వింశతిసూత్ర ప్రణాళికపైన ఆనాడే పత్రికలలో వెలువడిన గ్యాటివమాలాభూకం పంపైన ఆశువుగా పద్యాలు చెప్పగలిగారు ఇరవై యేళ్ళ క్రితం నేను మద్రాసులో ఒక అష్టావధానికి "పజిలుకు కట్టవేల వెరపా, పాదుపా, పరిశోధనాధిపా!" అని సమస్య ఇచ్చాను పజిలుఅంటే ఆయన కొంచెం తకమకపడ్డారు. 'గజిబిజి' అని ప్రారంభించి, ఏదో మొక్కుబడిగా ముగించారు అలాకాక, దత్తాత్రేయశర్మ వర్తమాన విషయాలను ఒడుపుగా చెప్పడంఆయన లోకవృత్త పరిశీలనకు తార్కాణ అయింది. నిషేధాక్షరిలోనుఆయన

"భారతము సర్వవిధముల
సారతమంబై చెలంగె సన్మార్గమునన్"

అని ఉత్తరార్థం పూరించారు. "సినిమా తారలలో మీకు ఏ తారఇష్టం ?" అని అప్రస్తుత ప్రశంసాకారులు అడుగగా "వాణిశ్రీ" అనిచెప్పి సద్యస్ఫురణతో 'సరస్వతి, లక్ష్మి నాకు కావాలి" అని వివరించారు శ్రీ గండ్లూరి దత్తాత్రేయ శర్మ అవధానాలలోనే కొట్టుకొనిపోక, సర్జనాత్మక రచనలూ చేసి, తన ప్రతిభకు రాణ కలిగించుకొంటారని ఆశిస్తున్నాను అవధానం ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాలు శ్రీ కామసముద్రం సంపన్నరసింహాచార్యులు స్వాగతం చెప్పి, చివర అవధానిని నూట పదార్లతో సత్కరించారు శ్రీయుతులు పరాయితం కృష్ణమూర్తి, కె ఎస్ నరసింహారావు, మరింగంటి రంగాచార్యులు, టి శ్రీనివాసాచార్యులు, డాక్టర్ ఎస్ గంగప్ప, వేముల నరసింహయ్య, కాండూరి వేంకటాచార్యులు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి పృచ్ఛకులుగా వ్యవహరించారు అధ్యక్షత వహించవలసిన తిరుమల రామచంద్ర ఆలస్యంగా రావడంవల్ల శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి తాత్కాలికంగా అధ్యక్షత వహించి సభ ప్రారంభించారు

కుశలవస్వరూపి రామారావు :

వాల్మీకి రచించిన రామాయణాన్ని కుశలవులు గానం చేశారని ఐతిహ్యం. కాని, ఇటీవల ఆ కుశలవుల స్వరూపియేమో అన్నట్టు వారిని తలపిస్తూ, జంటనగరాలలో జనసామాన్యాన్ని తేట తెలుగు రామాయణ గానంతో ఉర్రూతలూపిస్తున్నవారు మిత్రులు ఎమ్ ఎస్ రామారావు కీర్తిశేషులు, సహృదయతా స్వరూపం శ్రీ అడివి బాపిరాజు గారి సన్నిధానంలో ఎం. ఎస్ రామారావును మూడు దశాబ్దాల క్రితం చూచాను మంచిని ఎక్కడున్నా పట్టుకొనే బాపిరాజుగారు ఈయన్ను పట్టుకొని చలనచిత్రం తీద్దామనుకున్నారు కాని, ఎందుకో అది కుదరలేదు రామారావు చాలకాలంగా అజ్ఞాతంగా ఉన్నారు ఆయనకుమారుడు చెప్పకుండా చెయ్యకుండా విమానదళంలో చేరాడట ఆయనకు ఏమీ ప్రమాదం జరుగకుండా తులసీదాసు రచించిన "హనుమాన్ చాలీసా" అనువాదంతో రామారావు కవితాకంఠం విచ్చుకుంది సుందరకాండ రచనలో పరిణతి చెందింది ఇందుకే కాబోలు. ఎవ్వరో అన్నారు "కన్నులు చెమ్మగిల్తేగాని కావ్యాలు పుట్టవు" అని. రామారావు సంగీతంలోగాని, సాహిత్యంలోగాని పెద్ద పండితుడు కాదు కాని, ఆయనది గొప్ప, శ్రావ్యమైన కంఠం. అది రసానుగుణంగా మైనంవలె సాగుతుంది. పోతపోసినఉక్కువలె బిగుసుకుంటుంది అదే ఆయన సొమ్ము, ఆయన అదృష్టం శ్రుతి పక్కవాద్యం లేక ఎన్ని గంటలు పాడినా, అది తన సహజ గాంభీర్యమాధుర్యాలను కోల్పోదు జంట నగరాల పౌరులను రామకథామృతంలో తనియ తేల్చుతున్నందుకు తనను 'పంచమ్' సంస్థ ఫిబ్రవరి 9వ రవీంద్రభారతిలో శ్రీ పాలగుమ్మి విశ్వనాథం అధ్యక్షతన సన్మానించినప్పుడు, రామారావు తన సుందరకాండ రచనా కారణం వివరించారు. తనకు గొప్పఖ్యాతి తెచ్చిన

శ్రీరాముడు లోకోత్తర పురుషుడు కావడానికి అతనిలోని ఉత్తమ గుణాలూ మహా పరాక్రమమం కారణంగా కానవస్తున్నవి. అంతకంటే కూడ అతని ధర్మజ్ఞత ప్రధాన కారణంగా చెప్పవలసిఉన్నది పరాక్రమ శాలురు, గుణవంతులూ మరి కొందరు ఉండవచ్చును. కాని ధర్మజ్ఞత, ధర్మ పరిపాలన లను బట్టి శ్రీరాముడు వాటిలో సాటిలేనివాడని నిశ్చయించ వలసి ఉన్నది.

రామాయణాన్ని బట్టి చూస్తే ధర్మాచరణలో రెండుభాగాలు ఉన్నవి ఒకటి ధృతి రెండు నియమం.

ఆ యా ధర్మాలను నియమంగా పాటించడం అందరికీ సాధ్యంకాదు కొన్ని నియమాలు ఎంతో కష్టసాధ్యాలు. ఎంతో ధైర్యం లేకపోతే వాటిని అనుసరించడం సాధ్యం కాదు. ఎన్ని కష్టాలు వచ్చినా—ధర్మాన్ని నియమం తప్పకుండా శ్రీరాముడు ధైర్యంతో పాటించాడని రామాయణం చదివినవారికి అందరికీ తెలుస్తూ ఉన్నది.

చిన్నవాళ్లు పెద్దలకు నమస్కరిస్తే, వారు 'చిరంజీవ'తోపాటు 'సత్యం వధ, ధర్మం చర' అని దీవనతోపాటు హితాన్ని ఉపదేశించడమున్నూ ఉన్నది. శ్రీరాముడు అడవికి పోతూ ఉన్నప్పడు జననియొక్క ఆశీస్సులను అందుకొనుటకు కౌసల్యవద్దకుపోగా ఆమె దీవించిన విధం యిది—

'యం పాలయసి ధర్మం త్వం
ధృత్యా చ నియమేన చ,
స వై రాఘవ శార్దూల!
ధర్మస్త్వా మభిరక్షతు''

రఘుకులవంశంలో ఉత్తముడవైన రామా! నాయనా! ఏ ధర్మాన్నయితేనువ్వు ధైర్యంతోనూ నియమంతోనూ పాలిస్తూ ఉన్నావో, ఆ ధర్మమే నిన్ను రక్షించుగాక అని దీని అభిప్రాయం

ఆ తల్లి ధర్మంగా ప్రవర్తించాలని పుత్రుణ్ణి కోరలేదు. ధర్మంగా నడుచుకుంటున్నవానికి అలా చెప్పడం అనవసరమేకదా! శ్రీరాముడు ధైర్యంతో నియమంగా ధర్మాన్ని పాలిస్తున్నాడని కౌసల్యకు తెలుసు. అందువల్ల "ధర్మం నిన్ను రక్షించుగాక!" అని దీవించడం జరిగింది.

ధర్మాన్ని పాలించాలనే ఆసక్తి చాలామందికి ఉండవచ్చును. కాని ఆచరించడానికి తగిన ధైర్యం లేకపోవచ్చు. ధైర్యమున్నా చాలదు. ఆ యా నియమాలను పాటించవలసి కూడ ఉంటుంది. అది కొందరికి సాధ్యం కాదు.

శ్రీరామునికి మాత్రంధర్మపాలన సాధ్యమయిందంటే అతడు ధైర్యంతో ఆ యా నియమాలను పాటిస్తూ ఉండే వాడన్నమాట.

ఈవిధంగా ఉండేవాడు కేవలం ధర్మజ్ఞుడే కాడు, మూర్తీభవించిన ధర్మమని చెప్పవచ్చు. అందువల్లనే అతనిని వాల్మీకి మహర్షి "రామో విగ్రహవాన్ ధర్మ" అనిచెప్పవలసి వచ్చింది.

—బులుసు వేంకటరమణయ్య

శ్రీహరి (హిందూ పత్రికా విలేఖరి)మున్నగుమిత్రులకు కృతజ్ఞత తెలిపారు.

డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మ :


పశ్చిమ జర్మనీలోని మ్యూనిక్ నగరంలో జరిగిన సాహిత్య సదస్సులో పాల్గొని, ఆగ్నేయాసియాలో రామాయణాల అన్నోటేటెడ్ బిబ్లియాగ్రఫీనితయారు చేయాలని సూచించి తెలుగు రామాయణాల విశేషాలను ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయరామాయణ సదస్సులో తెలియబరచి విద్వాంసుల మన్ననలు పొందిన మిత్రుడు డాక్టర్ చల్లా రాధాకృష్ణ శర్మను ఇటీవల సాహిత్య అకాడెమీ సమావేశాలలో కలుసుకొన్నప్పుడు, ముప్ఫయిసంవత్సరాలుగా ఆయన సాహిత్యసేవ, పదవి అభివృద్ధులు స్ఫురణకువచ్చి, మనస్సును ఆనందంతో ముంచెత్తాయి శర్మ వయస్సింకా 47 సంవత్సరాలే. కాని, వయస్సుకు మించిన పనులు చాలా చేశారు. కవితలు, పిల్లల కోసం కవితలు,చారిత్రక వ్యాసాలు, జీవితచరిత్రలు దళవాయి రామప్పయ్య అనే చారిత్రక నవల, నాటకాలు, ఆంగ్ల తమిళాల నుంచి అనువాదాలు ఒక్కటేమిటివివిధ సాహిత్య ప్రక్రియలలో దాదాపు 40 పుస్తకాలు రచించి ముద్రించారు అముద్రితాలు చాలా ఉన్నాయి. ఎం ఎ ఎం లిట్ పి. హెచ్. డి పట్టాలు (మద్రాసు విశ్వవిద్యాలయం) పొందారు ఆంగ్లంలో తమిళ, తెలుగు రామాయణాలపైన తులనాత్మక గ్రంథం, తెలుగు సాహిత్య చరిత్ర, కేయూర బాహుచరిత్రలోని కథలసంపుటి వ్రాశారు వేయి పడగలను తమిళంలో 'ఆయిరంతలైనాగం, అని అనువదించారు. తెలుగు సాహిత్యం గురించి పెక్కు వ్యాసాలు తమిళంలో వ్రాశారు ఈయన రచించిన 'సుబ్రహ్మణ్య భారతికి' తమిళనాడు ప్రభుత్వం, 'కడుపులో గారడీ' పిల్లల పుస్తకానికిఆంధ్ర ప్రభుత్వం బహుమతి ఇచ్చాయి ఇంగ్లీషు=ఇంగ్లీషు, తెలుగు నిఘంటువు కూర్చారు. తమిళ రచయితల సంఘం, భారతియార్ సంఘం, చెన్నపురి ఆంధ్ర మహాసభ మొదలైన సంస్థలు, ప్రపంచతెలుగు మహాసభలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్మానించాయి.

ప్రస్తుతం కేంద్ర సాహిత్య అకాడెమీ దక్షిణ ప్రాంలీయ శాఖా కార్యదర్శిగా ఉన్నారు ఫిలింసెన్సార్ బోర్డులోనూ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలోను సభ్యులు తెలుగు భాషా సాహిత్యాలను ఆంగ్ల తమిళాల ద్వారా ఇతరులకు పరిచయం చేయాలని తమిళ, తెలుగు సాహిత్యాల మధ్య సద్భావసేతువు నిర్మించాలని, దేశ విదేశాలలోని రామ కథను తులనాత్మకంగా పరిశీలించి, ఇప్పటి మార్పులతో, సచిత్రంగా ప్రచురించాలనికలలుకంటుంటారు.

"తన పనేమో, తానేమోగా" నిరంతరం కృషిచేస్తూ సాహిత్య వ్యాసంగ, రచనలే వ్యసనమైన శర్మ కలలు నిక్కలలవుతాయని నా సంపూర్ణ విశ్వాసం.ఈయన ఇంత కృషి చేయడానికి కారణం ఈయన తండ్రిగారు స్వర్గీయులు శ్రీ చల్లా లక్ష్మీనారాయణ శాస్త్రిగారేనని నేను తరచు అనుకుంటుంటాను.

ఉపశ్రుతి

"ఏమిసార్, మీలో మహాత్మ్యం అందరూ దిగిపోయినా మీరు ఇంకా పదంలో ఉన్నారే అనడిగాను ఒక బహుకాల పదవీధరుణ్ని. "స్వామీ భారతకర్త గడ్డిపోచ న్యాయం చెప్పనే చెప్పాడు. ఇచ్చింది పుచ్చుకో, నచ్చినట్టు నడచుకో చచ్చినట్టు పడిఉండు ఇవి నా సేవా సౌగతమత త్రిరత్నాలు" అన్నారు ఆయన



"ఇందాక మీటింగులో ప్రజలు అన్ని దుర్భాషలాడారు, మీకేమీ బాధ కలగలేదా!?"

"నేను ప్రజల మధ్యకెప్పుడు వెళ్లి నా చెవుల్లో దూది పెట్టుకుంటానోయ్!!"

మా ఇంట్లో ఎలుకల బెడద మరీ ఎక్కువయ్యేసరికి 'ఎలుకలు రారాదు', 'నో ఎడ్మిషన్ టు రాట్స్' అని అలమరాలనిండా రాశాను

నోటీసులు

కె.వి.యల్ నరసింహశాస్త్రి

రెండు మూడు రోజుల తర్వాత ఒక అలమరా తలుపు తెరవంగానే రెండు పంది కొక్కుల్లాంటి ఎలుకలు ఎగిరి దూకినయ్. ఇట్లా కాదనుకుని 'పిల్లి ఉన్నది జాగ్రత్త' అని మరో నోటీసు అంటించాను, అదీ లాభం లేకపోయింది.

ఎప్పుడా ? ఎప్పుడో చిన్నప్పటి నుంచీ నాకు నోటీసు లివ్వటం అలవాటు. 'ఇవాళ [illegible]గా బళ్ళోకెళ్ళాలి, అన్నం పెట్టు' అని అమ్మకు వ్రాసి చూపించేవాణ్ణి. ఎప్పుడన్నా డబ్బు కావాల్సివస్తే, 'ఫలానా దానికి డబ్బు కావాలి'అని వ్రాసిచూపిస్తే నాన్న ఇచ్చేవారు

కాని, అదేమిటో నా నుంచీ ఏవన్నా పనికావాల్సి వచ్చినా ' నోటీసు ' ఇచ్చేవారు. అమ్మయితే 'రమణా, బజారుకెళ్ళి కిలో కంది పప్పు పట్టుకొస్తావా' అని రాసి చూపించేది నేను తలూపుకుంటూ వెళ్ళి తీసుకొచ్చేవాణ్ణి.

నాకు చదువు వయసుకు మించి వచ్చిందని మాయింట్లో మాటల సందర్భం వస్తే ఇప్పటికీ అంటుంటారు కానినేను మెట్రిక్ దాటి చదవలేకపోయినాను స్కూల్లో.

ఉన్న ఊళ్ళోనే వో కొట్లో గుమాస్తా ఉద్యోగానికి కుదిరాను తమ్ముడు కాలేజి చదువులకెళ్ళి పోయినా, నేనింట్లో ఉండాల్సి వచ్చింది. 'నువ్వు మమ్మల్ని కనిపెట్టుకుని ఉండాలిరా కన్నా' అని అమ్మ అంటూఉండేది. అలా అంటున్నపుడు ఎందుకో అమ్మ కళ్ళల్లో లీలగా నీళ్ళు కనిపించేవి, నేను వేదాంతిలా నవ్వుకుంటూ ''ఆ 'అదృష్టం' చాలు'' అని నాకు నేను నోటీసిచ్చుకునే వాణ్ణి.

మనం అనేక గోడలమీద చూస్తుంటాం, 'ఇచట నో టీ సు లు అంటించరాదు,' 'స్టిక్‌నోబిల్స్' అని. అక్కడే బోల్డు సినిమా పోస్టర్లు, వ్యాపార ప్రకటనలు ఉంటాయి. అసలు 'స్టిక్‌నోబిల్స్' అన్న నోటీసులే ఎక్కువ.

ఏమయితేనేం, నాది నోటీసుల బ్రతుకై పోయింది. అన్నానికి నోటీసు. అల్పాహారానికి నోటీసు, ఆమోదానికి నోటీసు, ఆవేశానికి నోటీసు. నా నోటీసుల జీవితా న్నెవరూ అశ్రద్ధ చేయలేదు

మొక్కలు పెరిగి చెట్లయి చిగిర్చి పూలు పూస్తాయి. తర్వాత అవి రాలిపోయి ఒట్టి మోడు మిగుల్తుంది. ఇంతలో ఒక సంవత్సర కాలం గిర్రున తిరుగుతుంది.

కాలం ఆగదు ఏ ఒక్కరికోసం, కాని ప్రతిజీవియొక్క జీవించిన కాలం మాత్రం పెరిగిపోతూ ఉంటుంది కాలంతోపాటు.

చెట్లయి పుట్టినందుకు చిగర్చకా తప్పదు, పూలు పూయకా తప్పదు. మనిషై పుట్టి నందుకు ఆశలుండకా తప్పదు, వాటిలో కొన్నిటినైనా తీర్చుకోక తప్పదు.

నాకు యుక్తవయసు వచ్చినట్లు, మా యింట్లోవాళ్ల మాటలబట్టి తెలుసుకున్నాను. వాళ్ళు నాకు పెళ్ళి చేయాలనుకుంటున్నారనీ తెల్సింది. మరి నా నోటీసుల జీవితానికి నోటీసులా వచ్చి అతుక్కునేదెవరు ? ఎవరు ఏరికోరి నోటీసులివ్వడానికి ఒప్పుకుంటారు ?

ఎడారిలో జలపాతం ప్రవహిస్తుందని



తెలిస్తే, ఆ ఎడారి ఎంత పులకించిపోతుంది? విరిగిన కొమ్మకి కూడా పూలు విరగకాస్తా యంటే ఆధారంలేని ఆ కొమ్మ ఆకులు ఎండి పోతాయా ?

కాని ఇప్పుడు కావాల్సింది, ఎడారిలో జల పాతమున్నూ, విరిగిన కొమ్మకు పూలున్నూ, ఇవి సాధ్యమయ్యేవేనా ?

అయినా మా ఇంట్లో కార్యక్రమాలు చురుకుగానే సాగిపోతున్నయ్ నేనుగూడ అడ్డుపెట్ట దలుచుకోలేదు నామూలంగా నా తమ్ముడు, చెల్లెళ్ళ బంగారు భవిష్యత్తు ఆగిపోకూడదు

ఓ సంబంధం వచ్చింది. 'మా అబ్బాయి మహాద్భుతంగా నోటీసులు తయారు చేస్తా డని' చెప్పేసరికి వాళ్ళదారి వాళ్ళు వెతుక్కు న్నారు

నాలో నేను నవ్వుకున్నాను.

తర్వాతే వో రెండు మూడు వచ్చాయి. వాటికి నోటీసులివ్వటంగాని, పుచ్చుకోటం గాని ఇష్టంలేదు అంచేత ఆపి అంతే!

మా వాళ్ళు విసిగినట్టున్నారు.

'ఈనోటీసుల విషయం చెప్పండా'అన్నారు.

నేనేమంటాను ? సరే అన్నాను.

దాదాపు ఐదారు నెలల తర్వాత ఓ సంబంధం వచ్చింది. నాన్న ముందువెళ్లి చూసొచ్చి 'అపరంజిబొమ్మ' అన్నారు.

తర్వాత అందరితోపాటు నేనూ వెళ్ళాను, ఆ 'అపరంజిబొమ్మ'ని చూసే నిమిత్తం.

పెళ్లిచూపులేర్పాటు చేయబడ్డాయి.

అన్ని ప్రశ్నలకు నాన్నే సమాధానం చెప్తు న్నారు. నా కవకాశం లేకుండా. కాబోయే మామగారనుకుంటా 'అమ్మాయెట్లా ఉంది బాబూ' అనడిగాడు.

నేను సమాధానంగా నవ్వి నాన్నవైపు చూశాను

ఆ 'అపరంజి' పేరు సుభాషిణి.

లోపలనుంచి ఏవో మాటలు వినపడు తున్నాయి. ఆడవాళ్ల మాటలు. 'అబ్బాయి మితభాషి అనుకుంటా, మన మ్మాయికి సరైన జోడీ ..'

నాన్న హడావిడిని చూసి, మోసగిస్తున్నా నేమోనని అనుకున్నాను.

నాన్నకు వ్యతిరేకంగా మాట్లాడే అవకాశం, నా అభిప్రాయాన్ని నచ్చచెప్పే ధైర్యం — ఏవీనాకు ?

అంచేతే సుభాషిణి మెళ్లో పురోహితుల మంత్రాలమధ్య, సన్నాయి బాజాలతో 'తాళి' కట్టేశాను.

సుభాషిణి నా ఇల్లాలైంది.

అది—

ఎన్నోరాత్రులు వస్తాయి,
కాని అదియే తొలిరేయి,

సుభాషిణి గదిలోకి వచ్చింది. నేనామె వైపు నడిచాను.

ఆమె కళ్లల్లో కన్నీరు చూసి ఉలిక్కి పడ్డాను ఆమె పెదాలు వణుకుతున్నాయి.

ఆమె ఎందుకు బాధపడుతోందో, మనసులో ఏంవుందో, నాకెలా తెలుస్తుంది ?

ఇక నేను ఉండబట్టలేకపోయాను.

కాగితమూ, కలం తీసుకున్నాను 'నోటీ సులకి ' అవెప్పుడూ నాపక్కనే ఉంటాయిగదా?

నోటీసుల జీవితంలో నోటీసు లెందు కిస్తారో మీకు తెలుసా ? నోటీసులంటే నోటి ఈసులు కావు, నోటి ఊసులు. గలగల మాట్లాడాల్సిన నోరు, 'ఒక్క మాట కూడా మాట్లాడొద్దు' అని శాసిస్తే, అప్పుడే కాగితం కలం, నోటీసుల తయారీ!

నేను కాగితంమ్మీద 'సుభాషిణీ, నాకు మాటలురావు, నీ అందాన్ని అభివర్ణించ టానికి కాదు. అసలు రావు, అంటే మూగ వాణ్ణి' అని రాసి ముందుపడేశాను.

సుభాషిణి చదివింది. చురుగ్గా తలెత్తింది.

ఇప్పుడు నేనేమైపోవాలి ? ఆమె ఉసురు గీసిన అగ్గిపుల్లకి భస్మమైపోవాలా ? స్వార్థం కోసం మావాళ్ళు చేసిన ఈ తడిగుడ్డతో గొంతుకోతకు, పాపం, అమాయకురాలు బలికావాల్సిందేనా ?

సుభాషిణి నా దగ్గరనుంచి కలం తీసుకుంది.

ఓహ్, సుభాషిణి నాకు తగిన ఇల్లాలు, నాకేదో నోటీసిస్తోందన్నమాట! పెద్దవాళ్ళు 'గంతకుతగ్గ బొంత' అంటారు. మా జంటని భగవంతుడిందుకే కలిపాడేమో ? ఎంత సహనం సుభాషిణికి ?

ఇక నా జీవితానికేం ఫర్వాలేదు. సుభాషిణి సహచర్యంలో నా నోటీసులు, నోటి ఈసులు కాదుసుమా నోటి ఊసులే, నిరాటంకంగా సాగిపోతాయి. చాలు, నాకది చాలు.

సుభాషిణి పూర్తిచేసినట్లుంది.

కాగితం నాకిచ్చింది.

"క్షమించండి, నాపేరు సుభాషిణేగాని, భాషే లేదు. నన్ను భగవంతుడెవ్వరితోనూ మాట్లాడవద్దన్నాడు, కనీసం మీతోగూడా."

'సుభాషిణీ,' అరుద్దామనుకున్నాను.

గొంతు పెగల్లేదు.

మా యిద్దరి మనసుల్లోని ఆవేదన ఒక్కటే నన్నమాట. సుభాషిణి నాలాగే మూగ జీవం. ఈ విషయం మావాళ్ళు నానుంచీ దాచినా వాళ్ళమీద కోపం రాలేదు.

మూగ జీవాలమైనా 'ఇద్దరం ఒక్కటే' నన్నభావం మమ్మల్ని సుదూర తీరాలకు తీసుకు పోయింది. అది మాకు అమృతరాత్రే!

సుభాషిణికి నేను, నాకు సుభాషిణి.

అంతటితో ఆగిపోతే బావున్ను! ఊహుం.

మా అవ్యాజమైన ప్రేమకు నిదర్శనం, దర్శనం ఇచ్చింది.

ఎడారిలో జలపడి నీరు పైకి ఎగచిమ్మింది. విరిగిన కొమ్మ, ఇంకా చెట్టుకి అతుక్కు న్నట్టుగానే, ఆకుపచ్చగా, శోభాయమానంగా పూలు విరబూశాయి.

మా కలలు పండాయి.

మాకో బాబు పుట్టాడు.

వాడి పేరు సమస్యకాలేదుకాని, కొంత చర్చ జరిగింది.

చివరికి సుభాషిణి "శ్రీ 'కంఠ' రమణ మూర్తి అయిన మీకు కంఠమూ లేదు. సుభాషిణి అయిన నాకు భాషాలేదు. ప్రస్తు తానికి 'బాబూ' అని పిలుద్దాం. తర్వాత వాడే నిర్ణయించుకుంటాడు పేరు; అన్న అభిప్రాయాన్ని వెలుబుచ్చింది.

నేనేకీభవించాను.

తొలిబిడ్డ! కలలపంట!!

బాబు చేసే ప్రతిపనీ మాకు వింతగా తోచేది.

బాబుకి అన్నెల్లు వచ్చాయి.

అన్నప్రాశన చేశాము.

ఒక రోజున...

ఉయ్యాల్లో పడుకున్న బాబు 'ఉం...' లు కొడుతూ ఒక్కసారిగా 'అత్తా' అన్నాడు. 'అత్తత్తా' అంటున్నాడు.

వంటింట్లోంచి పరిగెత్తుకొచ్చింది సుభాషిణి, ఆమె కళ్ళల్లో నీళ్ళు. నావంక చూసింది. నా కళ్ళల్లో నీళ్ళు.

వాడికి నోటీసుల జీవితంలేదు.

మాలా నోటీసులివ్వనవసరమూ లేదు, పుచ్చుకోనవసరమూ లేదు. చాలు! మాకది చాలు !!

వారఫలం

మహేష్

5–3–1976 శుక్రవారం మొదలు
11–3–1976 గురువారం వరకు

మేషం :— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది మిత్రులకు సహాయం చేస్తారు. వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

వృషభం .— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మిథునం :— రావలసినడబ్బు అందగలదు మిత్రుల సహాయం లభిస్తుంది వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది.

కర్కాటకం :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి సాహసికవ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకుంటారు. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు — దైవ కార్యాలు నెరవేరతాయి వ్యతిరేకమైన వార్తలను వింటారు

సింహం — వృత్తిలో అనుకూలమయినవార్తలను వింటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది వ్యాపారంలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు ప్రయాణాలు ఫలించగలవు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కన్య :— చికాకులకు గురి కాగలరు. సాహసిక వ్యవహారాలలో నష్టం రాగలదు వారం మధ్యలో విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది రావలసిన డబ్బు అందుతుంది స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది పుణ్యకార్యాలు చేస్తారు

తుల — ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి మీ ఆలోచనలు ఫలిస్తాయి వారం మధ్యలో

రాలిన ముత్యాలు

.......శ్రీ సోమసుందర్.......

'ఆలోచనకీ కవితా భావనకీ
భాష పరిచారికకాదు, తల్లి !'
— అంటాడాధునికాంగ్లకవి ఆడెన్
'భావన ప్రాణమైతే భాష శరీరం'
— అని ఈ ఆధునికాంధ్రకవి పాడెన్!

శ్రమ కలుగుతుంది మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. అలంకార వస్తువులు కొంటారు

వృశ్చికం — రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి పోటీవారిలో గౌరవం లభిస్తుంది రావలసిన డబ్బు అందుతుంది వారం ఆఖరులో ఎవరిని విశేషంగా నమ్మడం తగదు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి

ధనుస్సు :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది అనవసరమైన సందేహాలు కలుగుతాయి పోటీ వారితో వాద ప్రతివాదాలు తగవు వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది

మకరం :— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

కుంభం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సంతోషకరమయిన వార్తలను వింటారు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం — మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది రావలసిన డబ్బు అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి వారం ఆఖరులో సామాన్యమయిన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అనుకూలమైన సమాచారం అందగలదు. ●

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఎమ్. ఎమ్. కాకినాడ

మీది బాబ్డ్ హెయిర్ అని మా స్నేహితులు వాదిస్తున్నారు నిజమేనా ? నేను సందేహించ లేకుండా వున్నాను.

దీనికో సందేహం కూడానా? దండుగ, నాది వదిలేస్తే బాబ్డ్ హెయిర్ అల్లేస్తే పిలకజడ. కొండంత కొప్పు దొంగజుట్టు ఒళ్ళుమంట నాకు !

శివ. గుంటూరు

కమ్యూనిస్టు దశలో పయనిస్తున్న అగ్రగామి దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదా ? దమ్ముంటే తప్పు ఒప్పుకో,

ఉందా ?! ఇటీవల సాహితీకారుల, విజ్ఞుల గతి గమనిస్తూ కూడా ఇంకా మీరిలా కార్డు బెదరింపు రాయడం హాస్యాస్పదంగా ఉంది

బి. ఎస్. ఆర్. గుడివాడ

కథలలో వర్ణన ముఖ్యమా ? కథముఖ్యమా ? ఎవరి కథల్లో ?!

కె జి మడకశిర

ఆడది చిన్న తప్పుచేస్తే కొండంతచేసి దూషిస్తారు అదే మగవాడు ఎంతపెద్ద తప్పు చేసినా ఎవరూ పట్టించుకోరు ఎందుచేత ?

తరతరాలుగా సాంఘిక న్యాయం మగవారి పక్షంగా వుండిపోయినందువల్ల

పి. కె టి ఆర్ హైదరాబాదు

మేము ఒకరి కళ్ళల్లోకి ఒకరం సదా చూసుకొంటూనే ఉన్నాం ఇంత ప్రేమ ఫలితం ఎలా వుంటుందంటారు

ప్రేమ ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకోవడంలో లేదు సోదరా, ఇద్దరూ కలిసి ఒకే పక్క చూడ కల్గడం. ముందా సంగతి గ్రహించు

సిహెచ్. ఎస్. ఆర్. గుడివాడ

.. పాఠకులను రెచ్చకొట్టి వాళ్ల మనస్సులను గాయపర్చడం విజ్ఞానదాయకం కాదేమో ?

ఏం పాఠకులేం పసిపాపలా. మీరు సమాజపురాటు పోటులనుంచి తల్లిపక్షిలా రక్షించాలని చూస్తున్నారు ? రోజూ వారి మనసుని గాయపరిచే ఏ సంఘటనా వారి కళ్లపడదా? పడలేదా ? నానా రకాల మాస్ కమ్యూనికేషన్ మీడియాలకూ ప్రభావితులవుతున్న నేటి పాఠక లోకానికి ఎవరేనా నేర్పవలసినది కప్పదాటుకాదు. విచక్షణ

బిహెచ్. కె. ఖమ్మం

.. ఏ పత్రిక ఏపేజీ తిప్పిచూసినా ఒకటే రొద స్త్రీ స్వాతంత్ర్యం, స్త్రీజాతి ఉద్ధరణ ఉద్ధరణే ఎంత మహిళా సంవత్సరం అయితే మటుకు ఇంత బాకాలా ? స్వతంత్రం అంటే ఏమిటి ? దీన్ని గురించి ఇంకే రచయిత్రిని కదిపినా వో నవలే రాసేట్టుగావుంది. ప్రశ్నావళి అయితే మూడే మూడు మాటల్లో తేల్చి వివరిస్తున్నదనే నమ్మకంతో రాస్తున్నా..

స్వతంత్రం అంటే వ్యక్తిగా బ్రతికే హక్కు. స్వతంత్రం అంటే మనిషిగా గుర్తింపబడే హక్కు. స్వతంత్రం అంటే సమానత్వం ప్రసాదించే హక్కు. అది కావాలన్న ఆక్రందన రొదకాదు. సోదికాదు. ఆడది యీ సంఘంలో మగవాడితో అన్ని రంగాలా సమానంగా గుర్తింపబడాలన్న కోరిక అత్యాశకాదు. ఈనాటి అవసరం. మీలో సగభాగాన్ని యీ జనాభాలో సగభాగాన్ని ఇంత చిన్నచూపుచూసే మీ మనస్సు లెప్పటికి ఎదుగుతాయి ?

ఎస్. ఆర్. బి. కాకినాడ

డబ్బుమీద మమకారం వుండేది వేశ్యలకు కాని పవిత్ర ప్రేమికులకు కాదు.

ఏం ? పవిత్ర ప్రేమలకి కొంపెలా గడుస్తుంది ?

ఎ. కె. కె. వీరఘట్టం

సమాజం స్త్రీలకి పురుషునితో సమాన హక్కులు యిచ్చింది అనుకోడమేగాని ఏ స్త్రీ కూడా రాత్రి ఏడు దాటాక ఒంటరిగ తిరుగ లేకుండా వుంది ..

అది మన దురదృష్టం ! మన మగవారు స్త్రీ పట్ల తమ దృక్పథాన్ని మార్చుకోనంత కాలం ఇది తప్పదు

కె బి ఎ. బుస్సయ్యగారిపల్లె

ప్రతివ్యక్తి కేవలం తన క్లిష్ట పరిస్థితులలోనే దేవుణ్ని స్మరించుతాడు. అదే సుఖ సమయంలో స్మరించడు. కారణమేమి ?

కష్టంలో దైవ సహాయం కావలసినంత సుఖంలో అక్కరలేదని, అంతేకాదు. భగవంతుడనేవాడు నిజం మూర్తీభవించిన మానవత్వం కలవాడన్న నమ్మకం నిజం అయితే మానవుడి ఉమ్మడి కష్టాలు దైనందిన జీవన భృతికై పోరాటం వీటన్నిటికీ మధ్య రోజూ ఎన్నిసార్లు నన్ను తల్చుకోకలడు పాపం' అన్న సానుభూతితోనే చూస్తాడని నా నమ్మకం 'నార' అన్నందుకే 'నా పేరులో సగం ఉచ్చరించాడని కైవల్యం ఇవ్వలేదా ఒక సగటు మనిషికి వోకథలో (మీ రెప్పుడేనా విన్నారా ?)

రామకృష్ణ, ఉప్పలూరు

మీరు స్త్రీకి గౌరవంలేదు.స్థానం లేదుఅని అన్న మానూ లెక్చర్లు ఇస్తున్నారు కదా నేటి

సమాజంలో 75 శాతం కుటుంబాలలో పురుషులు ఇంట్లో స్త్రీల చేతిలో కీలు బొమ్మలుగా ఆడుతున్నారు. దీనికి మీరేమంటారు ?

కీలుబొమ్మలుగా ఆడడం అంటే చెప్పిన మాట వినడమనేగా. మీకు తెలుసోలేదో బహుశా ఆ 75 శాతం కుటుంబాలలోనే కాస్తలో కాస్త అయినా సుఖశాంతులు లభిస్తూ వుంటాయి. ఇంట్లో ఏ భర్త ఏ పెళ్ళాంమాట వినడండీ, అధికాదు. సాంఘికపరంగామగవాడి

> **గమనిక**
>
> "మినీ యింటర్వ్యూలు" అనేవి టపాలో వస్తే వాటిని స్వీకరించి వేయడం సాధ్యం కాదని మా యువ పాఠకులకు మనవి ... సం.

ప్రశ్నావళి

దృక్పథం ఆడదాని పట్ల ఎలా వుంటోందన్నది కాస్త పరిశీలనగా చూడడం అలవాటు చేసుకొండి మీకే అర్థం అవుతుంది.

పి. పి. ఆర్. దుర్వేడు

మీరంటే ప్రేమ ద్వేషం అభిమానం అసహ్యం.

అంతే ఇష్టమైన ప్రతి వ్యక్తిమీదా యీ వరస వుంటూనే వుంటుంది.

వి. ఎస్. ఎస్. అంగుల్ — ఒరిస్సా

మానవునికి సహజంగా ఓర్పు ఎప్పుడు నశిస్తుంది?

కరెక్టుగా చెప్పడం కష్టం. ఒక బరువు దాకా సునాయాసంగా మోసే గాడిదకి ఏ ఒక్క గడ్డిపోచంత అదనమైనా అధికం కావచ్చు. నడుం విరగవచ్చు. మనిషికీ అంతే.

ఎమ్. ఒ. బి గుంతకల్లు

పురుషుడు శీలవంతుడు కాకపోయినా శీలవతి అయిన భార్య కావాలని కోరుకుంటాడు ఎందుకు ?

తనకు లేనిది తన భార్యలోనైనావుంటే కాస్త వంశం బాగుంటుందని.

టి. ఎస్. — పర్లాకిమిడి

మనిషికి యీ ఆకలి లేకుంటే ఇంకేమి సాధించేవాడు ?

ఇంకెందుకు సాధించేవాడు? హాయిగా మన్ను తిన్న పాములా పడి ఉండేవాడు. కూటి కోసమే కదా కోటి విద్యలు?!

సి. వి. ఆర్. — గుడ్లవల్లేరు

అందరూ దొంగలే అందరూ మంచివాళ్లే ఏది నిజం?

రెండూ నిజమే అదే కద యీ ప్రపంచంలో వచ్చిన చిక్కు.



వెన్నెల కన్నెలు

డి. విద్యేశ్వరి

(గత సంచిక తరువాయి)

సాయంత్రానికి నెమ్మదిగా వెళ్ళడానికి సిద్ధపడి, చెప్పివద్దామని వధూవరులున్న వేపుకి వెళ్ళారు. శశిని, కదిలిస్తే కళ్ళనీళ్ళు కురిసేటట్లున్నాయి. అతి కష్టం మీద నిగ్రహించుకుంటోంది. "ఈ భయాలు నెమ్మదిగా అవే పోవాలి" అనుకుంది కుముద. శశి, స్నేహితులని పరిచయం చేసింది ఎంతో కష్టంమీద. పరిచయాలయాక రామకృష్ణ శశి వేపు తిరిగి "నీ స్నేహితులని రేపు మనింట్లో పార్టీకి పిలవ్వా" అని అడిగాడు. అంటూనే ఆ పని తనే చేశాడు. "రేపు మా ఇంట్లో చిన్నపార్టీ ఉంది. సాయంత్రం మీరు తప్పకుండా రావాలి" ఈ అనుకోని ఆహ్వానానికి ముగ్గురూ తటపటాయిస్తూ ఉండిపోయారు. అతను మళ్ళీ శశిని హెచ్చరించడంతో శశికి కూడా మొహమాటం వదిలి పిలవక తప్పలేదు. ముగ్గురూ తప్పకుండా వస్తామని చెప్పేదాకా వదలనివ్వలేదు శశిని రామకృష్ణ.

శశివాళ్ళ కార్లో దింపించింది వీళ్ళ ముగ్గుర్నీ. మర్నాడు తనని కూడా కలుపుకుని శశి వాళ్ళింటికి వెళ్ళాలనీ ఇద్దరికీ చెప్పి ఇంటిదగ్గర దిగిపోయింది జ్యోత్స్న.

కుముదతోపాటు చంద్ర కుముదా వాళ్ళింటిదగ్గరే దిగింది "నీతో మాట్లాడాలి పనుందంటూ". కొద్దిగా ఆశ్చర్యపడినా, శశి ఉత్తరంలో రాసినదేదో ఇప్పుడు బయటకు వస్తుందని, చంద్ర బాధేమిటో తెలుసుకుందామని, తన ఆశ్చర్యాన్ని బయటపెట్టకుండా లోపలికి దారితీసింది కుముద.

ఇద్దరూ ఒక గదిలో కూర్చున్నారు. కుముద పాపని తమ్ముడికి ఇచ్చి బయట తిప్పమని పంపింది. పెళ్ళి కబుర్లు, లోకాభిరామాయణం అయాక, కుముదే ప్రస్తావన తెచ్చింది.

"ఏమిటి చంద్రా, అదోలా ఉన్నావు — ఏమైంది."

"నేను ఉద్యోగం మానేద్దామనుకుంటున్నాను."

అనుకోని సమాధానం విని తెల్లబోయింది కుముద. చంద్రకి ఉద్యోగం ప్రాణం అని తెలుసు. డాక్టరేటు వచ్చి ఇన్నాళ్ళైనా కనీసం ఉద్యోగ ప్రయత్నమైనా చెయ్యలేదని తనమీద విసుక్కునే చంద్ర ఈ మాటంటే నమ్మశక్యం కాలేదు కుముదకి. "చదివిన చదువుకు సార్థకం ఉండాలంటే ఏదో ఒకటి చెయ్యాలి. సంసారం, గోంగూర అని కూర్చో కూడదు. అన్నీ ఎడ్జస్టు "చేసుకోవాలి" అనేది చంద్ర పాలసీ.

"అదేమిటే, ఏమైంది. రెండేళ్లకి మీ ఆయనకి ఇప్పుడు నచ్చలేదా? నువ్విక్కడ ఉద్యోగం చెయ్యడం."

"ఇప్పుడు కాదు కుముదా, అసలాయనకు ఎప్పుడూ ఇష్టంలేదని డాక్టరేటు వచ్చేశాక, నేను వచ్చేస్తానని అనుకున్నారని నాకు మొన్ననే తెలిసింది."

"అసలేమైంది చంద్రా! నీ కభ్యంతరం లేకపోతే మొదటినుంచే చెప్పు."

"అభ్యంతరం ఏముంది. నీతో చెప్పడానికే వచ్చాను. రెండు నెలల నించే నాలో నేను మధనపడుతున్నాను. నాకు ఉత్తరాలు రాయడం ఎంత బద్ధకమో నీకు తెలుసు కదా. శశి పెళ్ళికి నువ్వు తప్పకుండా వస్తావు అన్నీ ప్రత్యక్షంగానే చెప్పుకోవచ్చునని అనుకున్నాను."

మాట్లాడకుండా వినడానికే సన్నట్లు వింటూ కూచుంది కుముద. చంద్ర చెప్పటం మొదలు పెట్టింది.

"అసలాయన్ను నేను మా అన్నయ్య పెళ్లిలో కలిశానని తెలుసుగదా! మా అన్నయ్య మమ్మల్ని పరిచయం చేశాక చాలా స్నేహంగా మాట్లాడారు, ఎదురుకుండా వున్నది ఆడపిల్ల అనీ, ఏ వికారాలు లేకుండాను మాట్లాడితే నాకెంతో సంతోషం అనిపించింది. స్నేహాన్ని కోరే మనిషి అనుకున్నాను. పైగా ఆడపిల్ల చదువుకోవాలనీ అప్పుడే ముందు సంసారాలు, తరువాత దేశం బాగుపడుతుందని మాట్లాడారు. చాలా విషయాల్లో మా యిద్దరి అభిప్రాయాలు కలిశాయి. అందుకే మా అన్నయ్య మధ్యవర్తిగా, ఆయన పెళ్ళిచేసుకోమని నన్ను అడిగితే సరేనన్నాను అప్పటికి నాకు పి. హెచ్ డి. రాలేదు. నేను ఉద్యోగంచేస్తూ రిసెర్చి పూర్తి చేసుకోవచ్చునంటే ఎంతో సంబరపడ్డాను. అదినాకు ముఖ్యం. మొదట ఇద్దరం చాలా హాయిగా వున్నాము. అక్కడా

ఇక్కడా కూడా. ఏడెనిమిది నెలల క్రితం ఒక సారి "నీకు కావాలంటే బెంగుళూరులో ప్రయత్నిస్తే ఉద్యోగం దొరకదా" అన్నారు. ఏదో మాటవరసగా అంటున్నారనుకొని "ఇక్కడ సీనియారిటీ, అన్నీ వదులుకుని, అక్కడ ఏ జూనియరు పోస్టుకో వెళ్లడం ఎందుకని" నా మనసులో ఉన్నమాట అనేశాను. తరువాత ఇంకోసారి "నేనింత సంపాదిస్తుంటే నీకెందుకోయ్ ఉద్యోగం" అంటే కూడా పరిహాసం అనుకుని "చదువుకున్నందుకు ఏదో ఒకటి చెయ్యాలి. అయినా ఉన్న ఉద్యోగం ఈరోజుల్లో ఎవరైనా వదులుకుంటారా" అని సమాధానం చెప్పాను. కాని నాకు అప్పుడే అనుమానం వచ్చింది. 'వెంటవెంటనే నా ఉద్యోగం గురించి ఎందుకు అన్నారా' అని.

"ఇవన్నీ నీ అనుమానాలేమో, ఆయన ఊరికే అన్నారేమో" ఊరికే ఇటువంటి ప్రస్తావన రాదని తెలిసి కూడా కుముద చంద్రకి ధైర్యం చెప్తున్నట్టు అంది.

"ఉత్తి అనుమానం కాదు. పోయినసారి సెలవలకి నేను బెంగుళూరు వెళ్లినప్పుడు ఆయన స్నేహితుడొకరు వచ్చారు. వాళ్ళు చాలా చిన్నప్పటి స్నేహితులు. నేను కాఫీ తెద్దామని లోపలకి వెళ్లాను. నాకు వాళ్ల మాటలు వినపడుతూనే ఉన్నాయి. అతని పెళ్లి మాపెళ్లి అయాక అయింది. కొడుకు పుట్టాడట. భార్యనింకా తీసుకుని రాలేదని ఏవేవో చెప్తూ ఈయన్ని "ఏరా మీఇద్దరికీ ఇంకా ఫ్రీగా వుండాలనే ఉందా, మీకన్నా జూనియర్స్, మేమంతా కుటుంబరావుల మైపోతే" అని అడిగాడు. మామధ్య ఎప్పుడూ పిల్లలప్రసక్తి రాలేదు. ఈయనేం చెప్తారా. ఈయనకి అసలు పిల్లలంటే ఇష్టం ఉందా, లేదా వినాలని, నేను వాళ్ళ సంభాషణే వింటున్నాను."

"ఏమన్నారు ? పిల్లలంటే ఇష్టం లేదన్నారా"

"లేదు. అలా అన్నా బాగానే ఉండేది. నేనే పెంచుతానని, నాకు పిల్లలు కావాలని పోట్లాడేదాన్ని."

"మరేమన్నారు ?"

"నాకు పిల్లలెందుకురా, వాళ్లకి నేనెవరో కూడా తెలియదు. నాన్నంటే తాతగారింటికి అప్పుడప్పుడు వచ్చే చుట్టం అని తప్ప" ఆ సమాధానం కన్నా, సమాధానం చెప్పిన

వెన్నెల కన్నెలు

కంఠంతీరుకి నేను రాయిలా అయిపోయాను. అలాంటి సమాధానం వస్తుందనికాని, ఆయన ఉద్దేశం అదనికాని నాకిన్నాళ్లు తెలియలేదు."

"ఎందుకలా అన్నారని నువ్వడగలేదా ?"

"ఎందుకన్నారని ముందు అడగలేదుగాని "మీకు పిల్లలంటే ఇష్టమా" అని అడిగాను. "పిల్లలంటే ఇష్టం లేని రాక్షసుడిలా ఉన్నానా" అని నన్నే ఎదురడిగారు. ఏం చెప్పాలో తెలియలేదు. చివరికి సాహసించి అడిగేశాను. "అలా ఎందుకన్నారని ?"

"ఏం చెప్పారు ?"

జరిగినకథ 4: ఎం.ఎ. చదువుతున్న కుముద, శశికళ, జ్యోత్స్న, చంద్రకాంతలు ప్రాణ స్నేహితులు. జ్యోత్స్న పెళ్లికి వచ్చిన మిగిలిన ముగ్గురూ కోపిష్ఠిలావున్న పెళ్లికొడుకుని చూసి, భయస్తురాలైన జ్యోత్స్న అతనితో ఎలా సమాధానపడుతుందా అని మధనపడ్తారు. చంద్ర కుముదలతో పాటే రిసెర్చి చేస్తూ లెక్చరరుగా చేరగా శశి ప్రైమరీ స్కూల్లో చేరుతుంది. ఇద్దరు పిల్లల తల్లయినా జ్యోత్స్న కాపురం సరిగా లేదని గ్రహిస్తారు స్నేహితులు ముగ్గురూ. పెళ్లి చేసుకొని భర్తతో బొంబాయి వెళ్లిపోతుంది కుముద. చంద్ర తనకంటె తక్కువ చదువుకున్న సూర్యనారాయణని పెళ్లి చేసుకుంటుంది. శశి పెళ్లి డాక్టర్ రామకృష్ణతో జరుగుతుంది.

"వాడలా అడుగుతుంటే నామనసులో మాట పైకి వచ్చేసిందన్నారు."

"అయితే నన్ను ఒక్కసారిగూడా ఇక్కడకు వచ్చెయ్యమని అనలేదేమని అడిగాను, నువ్వే అర్థం చేసుకుంటావేమో. రిసెర్చి పూర్తయాక వచ్చేస్తావని అనుకున్నాను. నాకెవర్నీ శాసించటం అలవాటు లేదు. పరిస్థితులని నువ్వే అర్థంచేసుకుని బాధ్యతను గుర్తిస్తే బావుంటుందనుకున్నాను" అన్నారు. అదీ నిజమే. ఇన్నాళ్లలో ఒక్కసారి కూడా యిది చెయ్యి అని నన్ను శాసించలేదు.

"ఎవరో ఏదో అంటారని, అనుకుంటారని కాదు గాని. ప్రతి నెలా మీ నాన్నగారి మీద దండెత్తడం నాకే బాగాలేదు. ఎంతైనా అల్లుణ్ణే గదా. నిన్నొక్కదాన్ని వేరుగా వుండ మనటం భావ్యం కాదు. అది మీ నాన్నగారిని బాధ పెట్టినట్టవుతుంది" అని కూడా అన్నారు. ఆయన అలా ఆలోచిస్తారని నేనెప్పుడూ అనుకోలేదు" మాట్లాడటం ఒక్క క్షణం ఆపి మళ్లీ మొదలు పెట్టింది.

"పెళ్లికి ముందు చదువుకున్న ఆడవాళ్ళంటేను. వుద్యోగంచేస్తూ సంసారం కూడా దిద్దుకునే ఆడవాళ్లంటేను మీకు గౌరవం అన్నారు కదా" అన్నాను. 'ఇపుడు మాత్రం కాదన్నానా? అయితే నువ్వు దిద్దుకోవడానికి మనకి సంసారం లేదుకదా' అదోలా నవ్వుతూ అన్నారు. ఆయన ఆలోచనలన్నీ ఆ నవ్వే చెప్పింది. నేనేం చెయ్యాలో నా కర్థం కాలేదు. తనంత తానుగా నన్ను వుద్యోగం మానేసి రమ్మని ఆయన అడగరని తెలిసింది. ఆ పని నేనే చెయ్యాలి. చూస్తూ చూస్తూ వుద్యోగం ఎలా వదులుకోవాలనిపిస్తుంది. అలా అని ఆయన్నీ వదులుకోలేను. ఇన్నాళ్లయినా నేను పుట్టింట్లోనే వున్నానని ఎవరేమనుకున్నా పట్టించుకోలేదు. మాకిద్దరికీ యిష్టం, మా యిష్టంవచ్చినట్టుంటాము అనుకున్నాను. ఆయనకే యిష్టంలేదని తెలిశాక ఇప్పుడు అందరు అనుకునే మాటలు వినిపిస్తున్నాయి. ఇంట్లో పరిస్థితి అలాగే వుంది. పిల్లల పెళ్ళిళ్లు చేశాక తలిదండ్రులకి బాధ్యత తీరాలి గదా! నావల్ల మావాళ్లకేమీ తీరలేదు. చెల్లాయి పెళ్లి చెయ్యాలంటే. పెద్దమ్మాయి పెళ్లయినా ఇక్కడే ఎందుకుందని ఒక ప్రశ్న. అల్లుడు ఇల్లరికమా అని కొందరి సందేహం. ఇలాంటివేప్రశ్నలెన్నో. ఎటూ చెప్పలేక పెద్దవాళ్ళబాధ. అందుకే వెళ్ళిపోవాలని అనుకుంటున్నాను. పూర్తిచేసి ఊపిరి పీల్చుకుంది.

కుముద కొంచెంసేపు మాట్లాడలేదు. తరువాత నెమ్మదిగా అంది.

"చంద్రా ఆలస్యంగానైనా నీ బాధ్యత నువ్వు తెలుసుకున్నావు. నువ్వు చేస్తున్నది మంచిపని. ఉద్యోగం కావాలంటే అక్కడే దొరక్కపోదు. నీకు క్వాలిఫికేషన్, ఎక్స్‌పీరియన్సూ కూడా ఉన్నాయి. జీవితంలో పరిస్థితులతో రాజీపడకపోతే కష్టం. అందర్నీ బాధపెట్టి, నిన్ను నువ్వు బాధ పెట్టుకుని ఈ ఉద్యోగం ఎవర్ని ఉద్ధరించడానికి ? ఒక

రకంగా నాకన్నా నువ్వే అదృష్టవంతురాలివి. కొన్నాళ్ళైనా నీ చదువుని సార్థకం చేసుకున్నావు

అసలు మనమే ఒకలాంటి అయోమయ స్థితిలో ఉన్నాం చదువుకున్నందుకు ఉద్యోగం చెయ్యాలి అనుకుంటాం దానితోపాటు ఇల్లు, సంసారం అన్నీ ఒకేచోట కుదరాలంటే ఎంతమందికి సమకూరుతుంది మనం అటు పాతకాలం వాళ్ళలాగే ఇల్లే వైకుంఠం అనుకోలేను పోనీ అని ధైర్యంగా నాకిదే కావాలి, నేనిలాగే ఉంటాను అని అనలేం"

"మరి మన ఈ సమస్య తీరేదారి"

"వేరే దారి ఏమీలేదు ఎవరిదారి వాళ్ళు చూసుకోవలసందే. ఇది, ఒకళ్ళది, ఒకళ్ళకి చెప్తే అర్థమయ్యేదికాదు నువ్వుఉన్న ఉద్యోగం వదిలెయ్యడం కొందరికి పిచ్చితనంగా కనపడచ్చు కాని నీ జీవితం ఏమిటో నీకు తెలుసుకదా, నా సంగతే చూడు, ఎక్కడో అక్కడ ఉద్యోగం దొరకదా ప్రయత్నిస్తే అంటారు నా బాధలేమిటో, బాధ్యతలేమిటో ఎవరికి తెలుసు?

నీకింకో సంగతి చెప్పనా? నేనేదో అన్నీ తెలిసినదాన్నని నీకు సలహా చెప్తానని అన్నావు గాని, నాలోను ఈ అసంతృప్తి ఉంది ఒక్కొక్కసారి తీరిగ్గా కూచుని ఆలోచిస్తుంటే పిచ్చెక్కినట్టుంటుంది ఎంతశక్తి, టైము, డబ్బు ధారపోశాం

వెన్నెల కన్నెలు

ఈ ఉపయోగంలేని చదువుకి అనిపిస్తుంది అప్పుడేదో భూతం-ఆవహించినట్టు అందర్నీ ఏదో చేసి కోపం తీర్చుకోవాలనిపిస్తుంది. అది కాస్సేపటికి చల్లారుతుందనుకో ఒకసారేమైందో తెలుసా! ఆయన స్నేహితులెవరో వచ్చారు "నాభార్య కుముద, ఎమ్. ఏ పి హెచ్‌డి అని పరిచయం చేశారు సాధారణంగా నాడిగ్రీ చెప్పరు. అప్పుడెందుకు చెప్పారోమరి వెంటనే వాళ్ళు ఏం చేస్తున్నారండీ' అని అడిగారు ఏం చెయ్యటంలేదంటే ఒకటే ఆశ్చర్యపోవడం పైగా ఏదో ఉద్యోగాలు కుప్పలు తెప్పలుగా ఉంటే నేనే చెయ్యకుండా ఉన్నట్టు మాట్లాడటం "ఇంత చదువుకుని ఊరికే ఇంట్లో ఉండడమేమిటండీ ఏదైనా ఉద్యోగంచెయ్యండి సరదాగా" అని ఓ బోడిసలహా నానెత్తిమీదికి భూతం ఎక్కింది ఏదో సామెత చెప్తారే "మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకని" అలా అయింది నాపని ఆకోపం వాళ్ళు వెళ్ళగానే మా ఆయనమీద చూపించాను పాపం ఆయనకేమీ అర్థంకాలేదు నేనెందుకు చిరాగ్గా ఉన్నానో అప్పుడేమీ మాట్లాడకుండా ఊరుకుని, నాకోపం చల్లారాక అడిగారు "ఎందుకలా ప్రవర్తించావని"

"ఏం చెప్పావు?"

"ఏం చెప్పాను ఆయనకే ఓ చిన్నపాఠం చెప్పాను నన్నెవరైనా క్వాలిఫికేషన్ ఉండి, ఉద్యోగం ఎందుకు చెయ్యటం లేదని అడిగినప్పుడు, "దేశంలో అవసరమైన వాళ్ళకే ఉద్యోగాలు దొరకటంలేదు అవసరాలకు లోటులేకుండా గడుస్తున్న, నేను కాలక్షేపం కోసం ఇంకొకళ్ళకి పోటీగా ఎందుకు వెళ్ళాలని ఉద్యోగం చెయ్యటం లేదని' ఆయన చెప్పాలని చెప్పాను" నవ్వింది కుముద


"ఇదెక్కడి లాజిక్, నీబదులు ఆయన సమాధానం చెప్పడం ఎందుకు?" అయోమయంగా అడిగింది చంద్ర


"ఇది లాజిక్‌కాదు, సైకాలజీ మనం ఏదైనా పనిచేసినప్పుడు అది మంచిపని అని ఎవరైనా పొగిడితే తృప్తిగా ఉంటుంది కదా! అలాగే ఏదీ చెయ్యనప్పుడు కూడా, మనం చెయ్యకపోవడమూ మంచికేనని మన వాళ్ళు సపోర్టు చేస్తే అదోరకం తృప్తి ఎవరైనా నన్ను ఉద్యోగం చెయ్యటం లేదేమని అడిగారనుకో' మావారు నేను చెయ్యాల్సిన ఉద్యోగం, ఇంకో అవసరం ఉన్నవాళ్ళు చేసుకుంటారని అన్నప్పుడు ఇంకొకళ్ళ కోసం త్యాగం చేసినంత తృప్తిగా నాకుంటుంది పైగా నేను ఇల్లువదలి వెడితే, మావారికి ఇబ్బంది, ఆయనకోసం నే నింట్లోనే ఉన్నాననుకుంటే ఇంకో తృప్తి ఆ భూతం నెత్తినెక్కినప్పుడు ఇలా అనుకోకపోతే ఆ పూటకి మన మనసు, ఇల్లు కూడా నరకం అనుకో"

"ఇదంతా మనం అనుకోడమేనని నీకు తెలుసుకదా ఈ ఉత్తుత్తి తృప్తి నీకు సిల్లీగా అనిపించదా? నిన్ను నువ్వు మోసం చేసుకుంటున్నట్టుకాదా?"

"ఇందులో మోసం ఏముంది? ఏదైనా మనం అనుకోవడంలోనే ఉంది చదువుకున్న వాళ్ళందరూ బయటకు వెళ్ళి ఉద్యోగం చెయ్యాలంటే మనదేశంలో ఇంకా ఎంత కాలానికి సాధ్యమౌతుంది? పెళ్ళి చేసుకున్నాక వెరో చోట ఉద్యోగాలు చేసుకుంటూ విద్యాశాలలోలాగా ఉందామంటే, మనం ఉన్న వాతావరణం ఎంతవరకు సహాయపడుతుంది? తగినంత అవసరం లేనప్పుడు మన మనస్సులే అందుకు ఒప్పుకుంటాయా? అలా ఒప్పుకునే పక్షంలో యిప్పుడు నువ్వెందుకు ఇంతగా ఆలోచిస్తున్నావు?" ప్రశ్నల వర్షం కురిపించింది కుముద

"నాకు తల తిరిగి పోతోంది, ఇదంతా ఆలో




ఆండాళ్ ప్రొడక్షన్స్
అంతులేని కథ
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
K.బాలచందర్
మాటలు·పాటలు: ఆత్రేయ
నవయుగ

చిస్తుంటే. మనం ఏదో అనుకుని ఎన్నెన్నో లతో చదువుకుంటాం. చివరికి అన్నీ ఇలా (క్రిందు లవుతాయి''. తల పట్టుకుంది (ద.

''జీవితం వేరు. ఆశ వేరు చంద్రా. జీవితంలో అవసరాన్ని మించి

వెన్నెల కన్నెలు

దేన్నిగురించీ ఆలోచించ కూడదు. ఏదైనా ఇంతే. అందులో లేనిదాన్ని గురించి ఆలోచిస్తుంటే ఆ లోటు మరీ భయంకరంగా ఉంటుంది. ఒక్కొక్కసారి అది లేకపోతే బతుకే దుర్భరం అన్నంత యిదిగా ఉంటుంది. ఆశలన్నవి అందరికీ ఉంటాయి. అవి అన్నీ తీరుతాయా? అలా కోరుకున్నవన్నీ తీరితే మనం మనుషులం ఏందుకవుతాము? ఉన్నదాంతో తృప్తిపడటం మంచిది''

''అదే చేతకావటంలేదు కుముదా.''

''నేర్చుకోవాలి. మా అమ్మనే చూడు. స్కూలుకువెళ్ళి చదువుకోవాలన్న కోరిక ఆవిడకి తీరనేలేదు. పిల్ల పెద్దదయింది. పెళ్ళి చెయ్యాలని స్కూలు మాన్పించారుట. అందుకే ఎప్పుడూ ''నా సరదా నా పిల్లలు తీరుస్తున్నారు. నాకు లేని అదృష్టం వాళ్ళకి అబ్బింది. ఎవరెంతవరకు చదువుకుంటానంటే అంతవరకూ చెప్పిస్తానని'' అంటుంది. మన అమ్మలు చదువుకోవాలనే సరదా మనం తీర్చాం. ఉద్యోగం చెయాలన్న మన సరదా మన పిల్లలవల్ల తీరుతుందేమో, అయినా ఇంకా ముందు ముందు అవకాశం రాదని ఎందుకు అనుకోవాలి. ''కొన్ని బాధ్యతలు నిర్వహించి, పిల్లలు కాస్త పెద్దవాళ్లయాక ప్రయత్నిద్దాం. క్వాలిఫికేషన్ ఉంది కదా'' అని నాకు నేను నచ్చచెప్పుకుంటూ ఉంటాను.

''నేను కూడా అలాగే అనుకోవాలేమో.''

''అంత నిస్పృహగా మాట్లాడకు. నువ్వు వెంటనే రిజైన్ చెయ్యటం ఎందుకు? కొన్నేళ్ల సర్వీసుకి కొన్ని నెలలు సెలవు ఇస్తారేమో కదా.''

''ఇంకా అదొక ఆశా? ఒకసారి వెళ్ళాక మళ్లీ రావటం, జరుగుతుందా?''

''జరగదని ఎందుకనుకోవాలి. నువ్వు వీలైనంత శెలవ పెట్టు. ఈలోగా నీకు బెంగుళూరులో ఉద్యోగం రావచ్చు, లేకపోతే మీవారికే ఏ ట్రాన్స్‌ఫరో రావచ్చుకదా!''

''అటువంటి ఆశలేదేమో. అయినా శెలవు పెడితేనే బాగుంటుందేమో కాని ఒకసారి వెళ్ళాక నేను మళ్ళీ రాగలనని అనుకోను.''

''రావద్దు, రమ్మని ఎవరన్నారు? ఒక్కసారిగా ఉద్యోగం వదిలేశానన్న బాధనీకుండదు సంసారంలో నువ్వుపడితే ఉద్యోగం వదలడానికి అప్పుడు నీకింత బాధగా ఉండదు. అందుకే ముందు శెలవు పెట్టమంటున్నాను.''

''టైమెలా గడుస్తుంది పనిలేకుండా''

''పుస్తకాలు చదువు ఇన్నాళ్ళు సబ్జెక్టుగా చదివింది. ఇంక అన్నిరకాలవీ చదువు. మీవారి సరదా తీర్చు'' చంద్రముఖం ఎర్రబడింది. వాతావరణం తేలికయింది.

కుముదతో మనసులో భారం చెప్పుకున్నాక ఎంతో రిలీఫ్‌గా ఫీలయింది చంద్ర. ''ఏమో కుముద అన్నట్టు తరువాత తనే తేలిగ్గా ఈ ఉద్యోగం వదిలేస్తుందేమో'' తొందరపడి తను ఏ నిర్ణయం తీసుకోలేదని కుముద ధైర్యంచెప్పాక ఇంక వస్తానని లేచింది.

''మనసులో ఏఆలోచనలు పెట్టుకోవద్దని జీవితంలో సాధ్యమైనంత సుఖంగా బతకడానికే ప్రయత్నించాలని'' చంద్రని మళ్లీ ఓసారి హెచ్చరించి, రిక్షా ఎక్కించి, రిక్షా కనపడేటంతవరకూ గేట్లోనే నిలబడింది.

ఎవరో ఇద్దరు రోడ్డుమీద ఎదురుగా వస్తున్నారు. అందులో ఒకతను తననే పరీక్షగా చూడటం చూసి, తనుకూడా అతనికేసి చూసింది. కాని ఎక్కడా చూసిన గుర్తు రాలేదు. రిక్షావేపే చూస్తున్న తను వాళ్ల మాటలు వినటం లేదనుకుని, చూస్తున్నతను రెండో వ్యక్తితో అంటున్నాడు.

''అరె ఈ అమ్మాయా! వీళ్లు మేము యూనివర్సిటీకి ఒకే బస్సులో వెళ్లే వాళ్లం. వీళ్లు నలుగురు. వీళ్లని వెన్నెల–కన్నెలు అనే వాళ్లు అంతా. ఎప్పుడూ –నలుగురూ కట్టగట్టుకుని కలిసేవుండేవాళ్లు. మిగిలినవాళ్లు''. వాళ్లు దూరంగా వెళ్లిపోయారు. ఇంకేం విన్పించటంలేదు.

''వీళ్లు నలుగురు...వెన్నెల–కన్నెలు...''

''భగవంతుడా ఈవెన్నెల–కన్నెలకి పూర్తి పూర్ణిమ లేకపోయినా, అసంతృప్తి అనే అమావాస్య లేకుండాచూడు. ఇంకేం వద్దు'' మనసులోనే ప్రార్థించింది.

సందు తిరిగిపోతున్న రిక్షాలోంచి చెయ్యి ఊపింది చంద్ర. తిరిగి చెయ్యి ఊపి ''రేపటినుంచీ నలుగురివీ నాలుగు దార్లు. ఎవరెవరు ఎలా కలుసుకుంటారో ఎవరికీ తెలియదు. ఇప్పుడూ శశే మీడియేటరు. మళ్లీ నలుగురూ ఒక్కసారి కలుస్తారో లేదో కూడా తెలియదు'' కుముద ఆలోచిస్తూ గేటు మూసింది.

(అయిపోయింది)


లాక్మే
ఎక్సోటికా
టాల్క్
ప్రశస్తమైన ఆ పరిమళం ఘుమ ఘుమ
ఘుమ చిరకాలమూ ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ
ఘుమా ఘుమ ఘుమా ఘుమ ఘుమా ఘుమ
లాక్మే
dCP/LE/41 Tel

సూర్యాస్తాన్ని చూసిన కళ్ళు

యామిని

రెండేళ్ళకోసారి మా బ్యాంకు ఇచ్చే లీవ్ ఫేర్ కన్సెషన్ మీద అమ్మనూ, నాన్ననూ, మా ఆవిడనూ, పిల్లలనూ తీసుకొని ఉత్తరాది యాత్రకు బయలుదేరేను తిరు.సు పయాణంలో బొంబాయిలో దిగేము.

బొంబాయి వచ్చి మూడురోజు లయింది.

ఆరోజు షికారుకు నారిమన్ పాయింట్ దగ్గరకు వచ్చేం.

హోటల్లో తొందరగానే బయలుదేరినా వయసుమీరిన అమ్మకూ నాన్నకూ కూడా వుంటూ ఆరునెలల పసిగుడ్డును పొత్తిళ్లలో పెట్టుకొనివున్న మా ఆవిడతోనూ, కోతిలాంటి మా శీనుగాడితోనూ బొంబాయి ట్రాఫిక్‌కు తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకుంటూ అక్కడికి కొచ్చేసరికి సాయంత్రమయి పోయింది.

"చూడు నాన్నా! అటు చూడు!" అంటూ మా శీనుగాడు నా చెయ్యివదలి ముందుకువరిగెత్తేడు.

గుండ్రని నిప్పుబంతిలా సూర్యుడు సముద్రపు టంచున నిలబడ్డాడు. మావాడెక్కడ సముద్రంలో పడతాడోనని భయంతో మావాళ్లను మెల్లగా రమ్మని సైగచేసి వాడి వెనకాలే నేనూ పరిగెత్తేను. సముద్రంలో వారధిలా కట్టిన రిక్లమేషన్‌లాండ్ చివరికొనకు వెళ్లి నిలబడ్డాను.

ఓసారి చుట్టూ చూసేను. ఎటు చూసినా అగ్గిపెట్టెలతో కట్టినట్లున్న ఆకాశ భవనాలూ, మిగిలినమేరకు సముద్రం.

మనిషి సూర్యుణ్ణీ సముద్రాన్నీ మించలేక పోయాడుకాని లేకపోతే ప్రకృతి సౌందర్యాన్ని నూటికి నూరుపాళ్లు మట్టుపెట్టగలడనిపించింది.

కొద్ది నిముషాల్లోనే సముద్రం సూర్యుణ్ణి మింగేసింది.

చీకటిపడుతూంటే మెరైన్‌డ్రైవ్ మీద క్వీన్స్ నెక్లెస్ తళుక్కుమంది. ఒక్కసారి లైట్లు చూసి, మళ్లీ వెనక్కుతిరిగి కమ్ముకుంటూన్న చీకటిలో తళతళలాడుతూన్న కెరటాలతో నల్లగా మారుతూన్న సముద్రాన్ని చూస్తే గుండె ఝల్లుమంది.

కొంచెం వెనక్కువచ్చి సముద్రంవారే సిమెంటు బెంచిమీద కూర్చున్నాము. శీనుగాడు కొబ్బరినీళ్లు తాగుతానని మారాం మొదలుపెట్టేడు. మావాళ్ల నక్కడే వుంచి వెనుకవైపు కొబ్బరికాయల బండి వుంటే అటు వెళ్లేను.

ఎదురుగా వున్న 'ఒబెరాయ్ షెరటాన్' పేరు చదివి దాని చివరి అంతస్తువైపు చూడబోయేసరికి మెడ నొప్పిపుట్టింది. ఒకదాని తరువాత ఒకటి హోటల్లోకి రకరకాల కార్లు వస్తున్నాయి. వచ్చే కార్లు, వాటిల్లోంచి దిగే మనుష్యులు, వాళ్ల ఖరీదయిన మిసమిసలాడే బట్టలూ, వాళ్ళ హావ భావాలూ చూస్తూంటే, భారతదేశంలోని ఆ భవనం పేదవాడి గుడిసెముందు వాడి పేదరికాన్ని వెక్కిరించడానికి కారులోంచి దిగిన శ్రీమంతుడిలా వుంది.

ప్రక్కనే కారాగిన చప్పుడయితే ఉలిక్కిపడ్డాను. ఇంపోర్టెడ్ ఇంపాలా ఒకటి ఠీవిగా ఊగుతూ ఆగింది.

అందులోంచి ఓ ఆజానుబాహువు దిగి, కారు తలుపు మూసి తాళంచెవి తిప్పుకుంటూ యీల వేసుకుంటూ ఓసారి చుట్టూ చూసేడు. అందమైన ఆధునిక దుస్తుల్లో హుందాగా వున్నాడు. బలంగా ఆరోగ్యంగా వున్న అతని ఎర్రని ముఖంమీద గాలికి నల్లని జుట్టు ఆటలాడుతూంది. వెడల్పయిన ముఖానికి తగినట్లున్న కళ్ళజోడు... ఎక్కడో చూసి నట్లనిపించింది. సరిగ్గా అదే సమయంలో అతనూ నావైపు చూసి తలతిప్పి హోటలువైపు నడవడం మొదలుపెట్టేడు. మధ్యలో ఓసారి వెనుదిరిగి నావైపు చూసేడు. మళ్లీ ముందుకు సాగిపోయాడు. నేనలాగే నిలబడివున్నాను. హోటలు గేటువరకూ వెళ్లి మళ్ళీ వెనక్కుతిరిగేడు. ఒక్క నిముషం నిలబడి మళ్లీ వెనక్కు వస్తున్నాడు. తొందరగా అడుగులేసుకుంటూ నావైపే వస్తున్నాడు. నాకు నాలుగడుగుల దూరంలో నిలబడేసరికి నా మెదడులో ఒక ఆలోచన తళుక్కుమంది.

నేను నోరు తెరిచే లోపల "నేను పొరపాటు పడకపోతే మీ పేరు కాంతారావు కదూ!" కళ్ల జోడు తీసి కళ్లల్లోకి చూస్తూ అడిగేడు ఇంగ్లీషులో.

ఒక్కసారి ఆశ్చర్యం, సంతోషం సముద్ర కెరటాల్లా పొంగేయి నా మనస్సులో.

వెంటనే ఇంపాలాకారు, అతని తీరూ, అతను వెడుతూన్న చోటూ అన్నీ స్ఫురించి, ఒరుసుకు వచ్చిన ఆ కెరటం నడుం విరిగి చెదిరిపోయింది.

"అవును." అన్నాను.

"నేను గుర్తుకొచ్చేనా?" అన్నాడు మళ్ళీ కళ్లజోడు పెట్టుకుంటూ.

"యస్! చంద్రశేఖర్!" అన్నాను పెళ్లిలో మొగుడి పేరు చెప్పిన పెళ్లికూతురులా.

అతను ఇంగ్లీషులో చాలా ఆశ్చర్యార్థకాల వర్షం కురిపించి డ్రామా యాక్టర్‌లా ఎన్నో భంగిమల్లో కదలిపోయి "ఏమైనా తీసుకుందాం నడు." అన్నాడు హోటల్‌వైపు అడుగులేసి.

"ఎక్స్క్యూజ్‌మి! నాతో చాలామంది వున్నారు. మరోసారి కలుస్తాను." అన్నాను.

"ఏమిటిక్కడున్నావ్? ఇక్కడ పని చేస్తున్నావా?"

"లేదు. శలవుపెట్టి యీ వూరు చూడ్డానికి వచ్చేను."

"ఉద్యోగం ఎక్కడ?"

"హైదరాబాద్."

"ఐ సీ! గుడ్!" అని జేబులోంచి ఓ కార్డు తీసి నా చేతిలో పెట్టి తప్పకుండా కలుస్తావు కదూ!" అన్నాడు.

"తప్పకుండా." అన్నాను అప్రయత్నంగా.

"రేపు సాయంత్రం రాకూడదూ! సే... ఎరౌండ్ ఫోర్ థర్టీ..."

"అలాగే!" అన్నాను ఆలోచించకుండా.

"వస్తాను మరి!... నువ్వు తప్పకుండా రా!" అని వెళ్లిపోయాడు.

"ఏమిటండీ! కొబ్బరినీళ్ళు తీసుకొస్తానని ఇక్కడే నిలబడిపోయారూ?" మా ఆవిడ గొంతు విని ఉలిక్కిపడ్డాను. అందరికీ కొబ్బరి బొండాలు తీసుకొచ్చి ఇయ్యమని బండివాడితో చెప్పి వచ్చి బెంచిమీద కూర్చొని చంద్రశేఖర్ ఇచ్చిన కార్డును మెర్క్యురీ దీపాల కాంతిలో చూసేను.

మరో గంట అటూ ఇటూ తిరిగి తిరుగు ముఖం పట్టేము. కాని దారిపొడుక్కూ చంద్రశేఖర్ మనసులో మెదులుతూనే ఉన్నాడు. వాణ్ణి చూసిన ఆశ్చర్యంలో ఏ మాటా అడగలేకపోయాను. స్టేట్స్ నుండి ఎప్పుడు వచ్చేడు? ఏం చేస్తున్నాడు?... తొమ్మిది నెలల క్రితం కలసిన భానుమతి గుర్తు కొచ్చింది. జవాబు దొరకని ప్రశ్న లెన్నో తలనిండా అలుముకుంటున్నాయి.

* * *

నేను భీమవరం కాలేజీలో బి. కాం. మొదటి సంవత్సరం చదివేటప్పుడు శేఖర్‌ను మొదటిసారిగా ఓ రోజు హాకీ గ్రౌండులో కలిసేను. అప్పుడు సన్నగా పొడుగ్గా గెడకర్రలా ఉండేవాడు. ఆ వేళ వాడు నాకు ఎదుటి టీములో ఫార్వర్డ్ ఆడేడు. అద్భుతంగా ఆడేడు. గ్రౌండులో ఎక్కడ చూసినా వాడే. ఆట అయిపోయేక ఓ పావుగంట ఇంటివైపు నడుస్తూ మాట్లాడేను. వాడు అప్పుడు బి.యస్‌సి. మొదటి సంవత్సరంలో ఉన్నాడు. తరువాత ఒకటి రెండు సార్లు కాలేజీలో కలిసినా ఇద్దరం ఎక్కువగా ప్లే గ్రౌండులోనే కలిసేవాళ్ళం. అన్ని గేమ్సూ బాగా ఆడేవాడు. క్రమంగా ఇద్దరి పరిచయమూ పెరిగింది. ఒక రోజు సాయంత్రం నాతో మా హోటలుకు భోజనానికి రమ్మన్నాను. వేరే ఎవరితోనో భోజనానికి వెళ్లాలి అని చెప్పి మాటల ధోరణిలో తన కథ చెప్పేడు.

వాడికి తల్లీ తండ్రీ లేరు. ఎవరో దూరపు చుట్టాలున్నా ఆధారపడడానికి లేదు. అందుకని వాళ్ళనీ వీళ్ళనీ అడిగి కాలేజీ ఫీజు కట్టుకొని నెట్టు

కొంటున్నాడు. నాకేమీ కష్టమూ అభ్యంతరమూ లేకపోతే వారాని కో పూట నాతో మా హోటల్లో భోజనం చేస్తానన్నాడు. నేను వెంటనే సరే నన్నాను.

క్రమంగా మా పరిచయం స్నేహంగా మారడం, వాడి మకాం నా రూమ్‌లోకి మార్చడం, వారానికో పూట బదులు ఒకటి రెండు రోజులు నాతో భోజనం చెయ్యడందాకా మార్పులు వచ్చేయి.


శేఖర్ చదువులో నూ మిగిలిన ఆట పాటల్లోనూ తన ప్రత్యేకమయిన స్థానాన్ని నిలుపు కొనేవాడు. చదువులో వాడి ఏకాగ్రత చూసినా ఏది పట్టుకుంటే అది సాధించే వాడి పట్టుదల చూసినా, కొత్తలో నాకు కొంచెం అసూయగానే ఉండేది. కాని వాడు ఎక్కువగా నాతో ఉండటం, నాతోనే తిరగడంవలన మిగిలిన స్నేహితుల మధ్య నా విలువ కూడా కొంచెం పెరుగుతూన్నట్లు గమనించి వాడి ఆధిక్యతని ఒప్పుకున్నాను.

ఏడాది అయ్యేసరికి వాడు కాలేజిలో హీరో అయిపోయేడు.


అప్పుడు కాలేజీకి కారులో వచ్చే ఇద్దరు ముగ్గురు అమ్మాయిలలో భానుమతి ఒకర్తె. ఆమె ఓ రిటైరయిన యూనివర్సిటీ రీడరుగారమ్మాయి. తల్లి లేని బిడ్డ. గారంగా పెరిగింది. పచ్చని శరీరం, ప్రసన్నంగా ఆకర్షణీయంగా ఉండే ముఖం, నవ యౌవనం వాటికి తగిన ఆధునికమైన వేషంలో... మా కాలేజిలో అమ్మాయి లందరిలో అందంగా ఉంటుందని అప్పటి విద్యార్థులలో చాలామంది అభిప్రాయం.

భానుమతీ, శేఖర్‌ల పరిచయం ఎలా జరిగిందో నాకు తెలీదు. వాడు చెప్పలేదుకూడా. మొదటి సారిగా ఓ రోజు మా రూమ్ ముందు భానుమతి కారులోంచి వాడు దిగడం చూసేను. మరో వారం రోజుల తరువాత ఓసారి ఆమె మా రూముకు వచ్చింది. ఆ వేళ కాలేజి శలవు. మూడు గంటలు కూర్చుంది. కూర్చున్నంతసేపూ చిన్నపిల్లలు తమకు తెలియని వింత విషయాలను గురించి పెద్దవాళ్ళను అడిగినట్లుగా ఎన్ని విషయాలనో గురించి ప్రశ్నలు మొదలుపెట్టింది. వాడి అభిప్రాయం మీద ఆమెకు ఏమాత్రం సంశయం లేదు. ఒక ఆరాధన ఉంది. ఆమె అడిగేవాటికి వాడు తడుముకోవడం లేదు. ఆ వేళనుంచీ వాళ్ళిద్దరికీ ఆంతరంగిక మిత్రు ల్లయ్యేను. వాళ్ళెప్పుడు ఎక్కడ కలిసినా నాకు తెలీ కుండా కలువలేదు. క్రమంగా ఆర్థికంగాకూడా శేఖర్ నామీద అధారపడడం తగ్గిపోయింది.

రెండో సంవత్సరంలో శేఖర్‌ను కాలేజి స్టూడెంట్స్ యూనియన్‌కు ప్రెసిడెంట్‌గా నిల బెట్టేము. ఎలక్షన్ల ముందు ప్రతి క్లాసు రూము లోకీ తీసుకెళ్లి వాడిచేత ఉపన్యాసా లిప్పించేం. విద్యా విధానాల గురించీ, విద్యార్థుల భవిష్యత్తు గురించీ,



యువతరం



రెంటాల హనుమంత్రప్రసాద్ గుంటూరులో బి. ఏ. చదువుకుంటున్న విద్యార్థి. నిత్యం లైబ్రరీకి వెళ్లి అక్కడ తెలుగు పత్రికలన్నీ చదివే దాక కదలనని చెప్పాడు.

రాచకొండ, కొడవటిగంటి, చలం, గోపీచంద్ గార్ల నవలలంటే ఇష్టం.

"సినిమాలు చూసే అలవాటుంది. హిందీ సినిమాలంటే మరీ ఇష్టం. ఈ మధ్య నాకు నచ్చిన హిందీ సినిమా 'షోలే'.

సినిమా తారలను చూడాలన్న సరదా లేదు. నిత్యం వ్యాయామం చేస్తూంటాను. కథలు అవీ వ్రాస్తుంటాను. పేక ఆడటం వచ్చు. కాని డబ్బులు పెట్టి ఆడే అలవాటు లేదు.

మన మంత్రులలో ఏ ఒకరినీ చూడలేదు. చూడాలన్న ఇంట్రస్టు కూడ లేదు.

ఎంతదూరమైనా సరే నడిచే వెళుతుంటాను. కాళ్ళలో సత్తువ లేనప్పుడే వాహనాలను ఉపయోగించాలని నా ఉద్దేశం.

కబాడీ, ఛస్. కారమ్సు తీరిక సమయాలలో ఆడుతుంటాను.

అమ్మాయిలను ఏడిపించే అలవాటు లేదు. నిజం చెప్పాలంటే ఈమధ్య అమ్మాయిలే అబ్బాయిలను గొడవ పట్టిస్తున్నారు. అలాంటిది ఏడిపించాలంటే నాకు ధైర్యం చాలొద్దుటండీ.

నా ఆశయమల్లా త్వరలో ఒక మంచి రచయితగా పాఠకుల హృదయాల్లో నిలవాలన్న కోరిక.

ఏ బుకింగ్ ఆఫీసు దగ్గరనైనాసరే (క్యూ అంటూ వుంటే) 'క్యూ'లో నిలబడతాను. ఒకవేళ అలాంటిది ఏమీ లేకపోతే జబ్బపుష్టితో తోసుకు వెళతాను.

నలుగురిలో సోషల్‌గా తిరగటమంటే ఇష్టం. ఫాషన్సు అంటే బొత్తిగా ఇష్టంలేదు.

ఈ డిగ్రీలు దేనికి పనికివస్తాయో అర్థం కావటంలేదు. చదువు ఐపోగానే ఉద్యోగమంటూ దొరికితే చేయాలనివుంది.

నాకు త్రాగే అలవాటు లేదు. కంపెనీ కోసం తాగేవాళ్లను చూస్తే నయమేననిపిస్తుంది. కాని దాన్నే హేబిట్‌గా మార్చుకుని అది లేనిదే బ్రతకలేమనే వాళ్లంటే నాకు పరమ అసహ్యం" ఇవీ యీ పుష్టిగా నిండుగా కనపడే యువకుని అభిప్రాయాలు. [★★★]

విధానాల్లో రావలసిన సంస్కరణల గురించీ, అంతర్జాతీయ సౌభ్రాతృత్వాన్ని గురించీ వాడు మాట్లాడింది మాట్లాడకుండా మాట్లాడేడు. గ్రామఫోన్‌లోంచి పాట వస్తూన్నట్లుగా నేను ఎప్పుడూ వినని విషయాలు వాడి నోట్లోంచి ధారావాహికంగా ప్రవహించేయి. ఎలక్షను ప్రచారంలో భానుమతి వాడికూడా ఉండడం కూడా వాడి విజయానికి కొంత కారణం కాకపోలేదు.

నాకా రోజు బాగా గుర్తుంది. మేం ముగ్గురం మా రూములో ఏమీ తోచక ఏదో వాదంలో దిగేము. ఆ సందర్భంలో నే నన్నాను. 'పేదవాడి పేదరికానికి వాడే బాధ్యుడు. వాడు చేసుకున్న కర్మలవలన వాడు పేదరికంలో పుట్టేడు' అని. అవి నేను పెద్దగా ఆలోచించి అన్న మాటలు కాదు. శేఖర్‌ను ఉద్దేశించి అన్నవికూడా కాదు. అది వాడికీ తెలుసు. అయినా ఆ మాటలు వాడి హృదయంలో ఎక్కడో సున్నితమైనచోట తగిలేయి. ఆ తరువాత వాడు ఓ గంటసేపు ఆగకుండా ఏకధోరణిలో మాట్లాడేడు. పేదవాడి పేదరికానికి సమాజంలో అన్నీ నాకే కావాలి అనే వున్నవాడి స్వార్థపరత్వమే కారణమన్నాడు. ఎన్నో ఉదాహరణలిచ్చేడు. ఎంతమంది మాటలో 'కోట్' చేసేడు. సమాజంలో ఒక పేదవాడుంటే ఆ బాధ్యత వున్నవాడిదే నన్నాడు. ఆ సమాజానికి కేరక్టర్ లేదన్నాడు. ఆవేశంతో వాడి ముఖం కందిపోయి ఏరికూర్చిన అందమైన మాలల్లా, అద్భుతమైన వాక్యాలు వాడి నోట్లోంచి వెలువడుతూంటే నేను బొమ్మలా అవాక్కయి కూర్చుండిపోయాను. భానుమతి సంగతి చెప్పనక్కర్లేదు. వాడు మాట్లాడడం ఆపేసరికి ఆమె కళ్లు భాష్పపూరితాలయ్యాయి. ఆమె హృదయం స్పందించింది. ఆమె తన హృదయాన్ని వాడి కంకితం చేసింది.

ఆ సంవత్సరం అయ్యేసరికి వాళ్లిద్దరి స్నేహం పతాక స్థానానికి వెళ్ళింది. ఒక విషయం మాత్రం చెప్పాలి. ఇన్నాళ్ళ పరిచయంలోనూ వాళ్ళిద్దరూ కూడా ఒకరిపట్ల ఒకరు గిరిదాటి ప్రవర్తించలేదు.

పరీక్ష లయిపోయేక శలవుల్లో నేను రూము ఖాళీ చేస్తూంటే భానుమతి శేఖర్‌ను ఆ రూమ్

సూర్యుణ్ణి చూసిన కళ్లు

లోనే వుండిపొమ్మంది, వాడికెలాగూ వేరే వెళ్ళదగిన చోటు లేదని. నేను వెళ్లిపోయాను. తరువాత రెండు మూడు నెలల్లో జరిగిన సంఘటనలు నేను చూడలేదు. కాని తరువాత సంవత్సరం యూనివర్సిటీలో కలిసినప్పుడు శేఖర్ మాటల్లో ఆ సంఘటనలు చూసినంత స్పష్టంగానూ నా మనసులో ముద్రించబడ్డాయి.

బి. యస్సీ. లో శేఖర్ కాలేజి ఫస్టు వచ్చేడు. యూనివర్సిటీ ర్యాంక్ కొద్దిలో తప్పిపోయింది. భానుమతికి కూడా క్లాసు వచ్చింది.

రిజల్ట్సు పేపరులో పడిన నాలుగవరోజు భానుమతి చేతిలో ఒక సూట్‌కేస్‌తో శేఖర్ రూమ్ గుమ్మంలో నిలబడింది.

శేఖర్ నిశ్చేష్టుడయిపోయేడు.

"ఏమిటిది భానూ ?"

"ఇంట్లోంచి వచ్చేసేను."

"మీ నాన్నగారు..."

"నాన్నగారే వెళ్లిపొమ్మన్నారు." విశాలమైన భానుమతి కళ్లు మరింత విశాలంగా మారి ఉద్రేకం ఆమె ముఖంమీద తాండవం చేస్తూంది.

"ఎందుకు ?" భయంతో అడిగేడు శేఖర్.

"నాన్నగారికి మనిద్దరి సంగతీ తెలిసింది. అసలు నేనే చెప్దామనుకున్నాను. తరువాత నా ఆలోచన వివరంగా చెప్పేను. ఆయన వీలులేదన్నారు. నేను పట్టుపట్టేను. నా ఆలోచన మార్చుకోకపోతే ఆ యింట్లో వుండడానికి వీలుండదన్నారు ... వచ్చేసేను."

"ఈ వయసులో ఆయనను..."

"ఏం చెయ్యమంటావు చెప్పు !" సూటిగా శేఖర్ కళ్ళల్లోకి చూసింది. శేఖర్ తల దించుకున్నాడు.

"శేఖర్ ! నేను అవినీతికరమైన పని ఏదీ చెయ్యలేదు. నాన్నగారి మనస్సులో వచ్చిన సామాజికమైన సంధిగ్దావస్థ నాకు తెలుసు. మేమిద్దరం ఒకళ్ళనొకళ్ళు కోల్పోతున్నామని తెలుసు. కాని జీవితాల గమ్యం ఇంతకంటే వున్నతమైనదని నా నమ్మకం. అది నీకూడా వస్తే సాధించగలనని ఆశ. ఇంతకంటే ఏం చెయ్యగలను చెప్పు..."

"వేరే మార్గం లేదా ? నువ్వు సాధించదలచుకున్నది మీ నాన్నగారితో వుండే సాధించలేవా ?"

"నువ్వేకదా చెప్పింది ఆదర్శపూరితమైన జీవితం అడుగడుగునా త్యాగం కోరుతుందని. మొదటి అడుగులోనే నన్ను నిరుత్సాహపరచకు. నువ్వూ నీ ఆలోచనలే నాలో శక్తి. నాలో తపన నువ్వు అర్థం చేసుకోగలిగితే...నే నెన్నటికీ ఓడిపోను. నా గెలుపుకు గీటురాయి ఇదిగో నాన్నగారిచ్చిన బ్లాంక్ చెక్. బహుశా నా ఓటమిలో యిందులో అంకెలు నింపుతానని ఆయన ఊహ. లెట్ మి సీ!"

వెంటనే భానుమతి తెలిసిన వాళ్లద్వారా ఆమె వేళకు తగినన్ని ట్యూషన్లు కుదుర్చుకుంది. అదృష్టవశాత్తు కాలేజి తెరువగానే ఆమెకు ఫిజిక్సు డిపార్టుమెంటులో డిమాన్‌స్ట్రేటరు ఉద్యోగం దొరికింది. శేఖర్‌ను ఎమ్. యస్‌సి. లో చేరమని బలవంతం చేసి చేర్పించింది. ఆమె దగ్గర నుంచి వాడికి ప్రతి బుధవారమూ ఉత్తరం వచ్చేది. యూనివర్సిటీలో వాడున్న రెండేళ్లూ ఆమె శక్తికి చాలినంత డబ్బు పంపుతూండేది. వాడికి ప్రపంచంలో ఏకైక బంధువు భానుమతి. యూనివర్సిటీలో నేను శేఖర్‌ను అప్పుడప్పుడు కలుస్తూన్నా నామీద వాడు ఆధారపడివుండవలసిన అవసరం లేకపోవడంతో క్రమంగా మా యిద్దరిమధ్యా కొంచెం సాన్నిహిత్యం తగ్గింది.

కొత్తలో ఎక్కువగా భానుమతిని గురించి మాట్లాడినా రాను రాను ఆమెను గురించి ఎక్కువగా చెప్పడం మానివేశాడు. యూనివర్సిటీలో వాడి సబ్జెక్టులో శేఖర్ ఫస్టు వచ్చేడు. స్టేట్స్‌లో రిసెర్చి చెయ్యడానికి స్కాలర్‌షిప్ దొరికింది. వాడు అక్కడికి వెళ్లేక నాకు రెండుత్తరాలు వచ్చేయి. రెండు ఉత్తరాలలోనూ ఒకటే భావం. వాడే అందలంమీద కూర్చున్నాడో అది భానుమతి పెట్టిన భిక్ష అనీ ఆమెను తనదానిగా చేసుకొని ఆమె ఆశల తీర్చగలిగే రోజుకోసం అనుక్షణమూ ఎదురు చూస్తున్నాడనీ... వాడి కృతజ్ఞతాభావం నాకు చాలా సంతృప్తి నిచ్చింది.

(28వ పేజీ చూడండి)

వేయి గొడ్లను తిన్న రాబందుకు ఒక్క గాలి పెట్టు రాకపోదు!

కాని, ఆ గాలి వచ్చేలోపల కొన్ని అమాయిక జీవాలు బలి కావలిసిందేనా?
రామ రామ అనే పిలుపు తప్ప, అరుపు ఎరుగని రామ చిలుకను సైతం
కాలదన్నుకు పోయే ఈ గ్రద్దవంటి ప్రబుద్ధులకి ఆహుతి కావలసిందేనా?!
అది వారికి శాపమా? లేక వారు చేసిన పాపమా?

ఉమా మూవీస్

అయినవాళ్ళు

కథ దర్శకత్వం
కె. ఈశ్వరరావు

నిర్మాత
బోణం ఆంజనేయులు

మాటలు దాసం గోపాలకృష్ణ సంగీతం శ్రీరాజ్
ఛాయాగ్రహణం ఎస్ నటరాజన్ కూర్పు వీరప్ప



కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలు:
శ్రీ బాలాజీ పిక్చర్స

శ్రీకాకుళం, విశాఖపట్టణం,
తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలు:
నవరంగ్ మూవీస్

నైజాం: సౌజన్య ఫిలింస్

సీడెడ్: శ్రీ బాలాజీ పిక్చర్స

నార్త్ ఇండియా ఒరిస్సా శ్రీ సాయిలక్ష్మి ఫిలిమ్స



'ఇల్లా — వాకిలి'లో రాజసులోచన, కాంతారావు

సినిమా

అక్కినేని...కృష్ణ చిత్రం

పద్మాలయా పిక్చర్స్ నిర్మించే చిత్రాలకు ప్రజాదరణ, ప్రజామోదం లభించగలవన్న నిజాన్ని "పాడిపంటలు" నిరూపించింది.

"నటసామ్రాట్" తో చిత్ర నిర్మాణం చెయ్యాలన్న తలంపు పద్మాలయా సంస్థకు ఏర్పడి రెండేండ్లు అయ్యింది. వారి సంకల్పం సఫలీకృతం అయ్యే రోజు సమీపించింది.

హీరో కృష్ణ మంచి మనిషి... కపటంలేని కర్తవ్య శూరుడు అని అక్కినేని ఎన్నోసార్లు నాతో అన్నారు.

బెంగుళూరులో నాగేశ్వరరావుగారిని, కృష్ణ... విజయనిర్మల కలిసినప్పుడు, "పాడిపంటలు" చిత్ర విజయాన్ని అభినందించి, కృష్ణతో కరచాలనంచేసి, గంటసేపు పిచ్చాపాటీ ముచ్చటించారు.

దేవి ఆర్ట్ ప్రొడక్షన్స్‌లో అక్కినేని

"జీవితాశయం" చిత్ర నిర్మాత వెంకటేశప్ప (రాయదుర్గం) "నటసామ్రాట్" తో చిత్రం నిర్మించే పథకాన్ని అమలు పరచారు.

దాసరి దర్శకత్వంలో తయారయ్యే దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారికి, అక్కినేని అంగీకరించారు. ఈ వార్తను నిర్మాణ నిర్వాహకుడు శ్రీనివాస్ తెలియ చేశారు.

అక్కినేనిగారు ఎప్పుడు కాల్‌షీట్లు యిస్తారో, అప్పుడే చిత్ర నిర్మాణం... అంతవరకు కథాన్వేషణం అన్నారు, నిర్మాతల్లో ఒకరయిన పాండురంగప్ప.

అక్కినేని డైరి

నేను సేకరించిన వార్తలనుబట్టి పరికిస్తే, అక్కినేనిగారి డైరీ 1977 కూడా పూర్తయినట్టు తెలుస్తూంది. ఎవర్ గ్రీన్ హీరో అయె మరి!



నటరత్న...నటసామ్రాట్ కలిసిచిత్రం

లక్షలాది ప్రేక్షకులకు ఒక శుభవార్త. 'నటసామ్రాట్' నాగేశ్వరరావు, 'నటరత్న' రామారావు కలిసి నటించే చిత్రం త్వరలో షూటింగు ప్రారంభమవుతుంది అని రూఢిగా తెలిసింది.

నందమూరి... అక్కినేని కలిసి నటించిన పదకొండు చిత్రాలలో, తొమ్మిదింటికి అత్యధిక లాభాలు వచ్చాయి.

ఇకపై నాగేశ్వరరావు, రామారావు కలిసి నటించడం కానిపని అని అందరూ అనుకున్నారు. కాలం కలిసివస్తే, కానిపని అంటూ ఏదీ లేదు అని ఋజువు కాబోతూంది.

ఎన్ టి ఆర్ ది గ్రేట్

అగ్రశ్రేణి దర్శకుల్లో రామారావుగారొకరు అన్న అభిప్రాయం నాగేశ్వరరావుగారికి వుంది. ఆయన దర్శకత్వంలో అక్కినేని నటించబోతున్నది కార్య రూపం ధరించే రోజు దగ్గర్లోనే వుంది.

హైదరాబాద్ స్టూడియోలో "సామ్రాట్... రత్న'! కలిసి నటించే చిత్రం త్వరలో ఆరంభమవుతుంది. ఇద్దరూ కలిసి నటించే ఆ చిత్రం 365 రోజులు ఆడడం తథ్యము.

తారకరామ పిక్చర్స్‌లో ప్రజానటుడు

"ప్రజానటుడు" రామారావు ముఖ్య నటుడుగా తారకరామ పిక్చర్స్ ఒక వర్ణ చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రారంభించబోతున్నట్టు, నిర్మాత దేవీ వరప్రసాద్ చెప్పారు.

"కళాభినేత్రి" వాణిశ్రీ నాయికగా నటిస్తున్న తారకరామ పిక్చర్స్‌కు అగ్రశ్రేణి దర్శకుడు వుండగలరని తెలిసింది.

దీవార్‌లో ఎన్టీఆర్

రాజ్యం కంబైన్స్ రంగుల్లో నిర్మిస్తున్న "దీవార్" తెలుగు చిత్రం "మే...డే" నాడు విడుదలయ్యేది తథ్యము అని, చిత్రం ప్రోగ్రెస్‌ను బట్టి చెప్పగిలుగుతున్నాను.

"దీవార్" చిత్రం ఎంతటి ప్రజాదరణమసంపాదించిందో, దానికి రెట్టింపు జనామోదాన్నితెలుగు చిత్రం ఆర్జించగలదని ఘంటాపదంగాచెప్పొచ్చు.

"దీవార్" చిత్రంలో ఎన్టీఆర్ పాత్ర పోషణ పవర్‌ఫుల్‌గా...వండర్‌ఫుల్‌గా వుంది. ప్రతి సన్నివేశం ప్రేక్షకుల ప్రశంసల ధ్వనివి అందుకొనే విధంగా ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ తారకరామ, లక్ష్మీరాజ్యం నిర్మాతలు.

అంజలీదేవి...రామకృష్ణ

"నటరత్న" తో బాటు అంజలీదేవి, రామకృష్ణగార్ల నటన అద్భుతంగా వుంది. మూడు పాత్రల చూట్టూ తిరిగే "దీవార్" చిత్రం మాస్‌తోబాటు "క్లాస్"ను కూడా ఆకర్షిస్తుంది. చిత్రంలోని ముఖ్య పాత్రలను మంజుల, లత, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, జయమాలిని, గిరిబాబు పోషిస్తున్నారు.

యాక్షన్ చిత్రాల విజయుడు ఎస్. డి. లాల్ "దీవార్" కు దర్శకుడు. రాజశ్రీ విడుదల.

'భక్త కన్నప్ప'లో కృష్ణంరాజు, వాణిశ్రీ



ి శేషాలు ✦

ఈఏడు అక్కినేని చిత్రాలు

తెలుగు "ఉగాది" నాడు "మహాకవి క్షేత్రయ్య" విడుదలవుతుంది. అక్కినేనికి అత్యంత ప్రీతిపాత్రమైన "క్షేత్రయ్య"ను అంజలీ పిక్చర్ కంబైన్స్ మధుర మనోజ్ఞంగా నిర్మించారు. ఆది నారాయణరావు...సి. ఎస్. రావ్, స్వామి గార్ల కృషి వర్ణనాతీతం... కొండంత ఆశతో ఎదురుచూస్తున్న ప్రేక్షకులు అంతులేని ఆనందాన్ని అనుభవించగలరు.

"క్షేత్రయ్య" విడుదలయిన... నెల రోజుల తర్వాత, రామానాయుడిగారి "సెక్రటరీ" విడుదల అవుతుంది. అక్కినేని...వాణిశ్రీ జంటపట్ల ప్రేక్షకులు పెంచుకున్న ఆశలకు పూర్తి న్యాయం జరుగుతుంది. ఆచార్య ఆత్రేయ...కె. ఎస్. ప్రకాశరావు.. మహదేవన్‌గార్ల ప్రతిభ, విన్సెంట్‌గారి చాతుర్యం, నాయుడుగారి అభిరుచి "సెక్రటరీ"ని వుత్తమోత్తమ చిత్రంగా రూపొందించగలదని నమ్మే ప్రజలు, అమోఘ ఆదరణ చూపగలరు.



'అదృష్టవంతురాలు'లో ఉదయ చంద్రిక, నాగభూషణం



"సెక్రటరీ" తర్వాత రాజేశ్వరీ చిత్ర వారి "మహాత్ముడు" విడుదలవుతుంది. క్లాస్ ఆడియన్స్ మెచ్చే కథాంశం "మహాత్ముడు" చిత్రంలో వుంది. శారద నాయిక. గోపీనాథ్ దర్శకుడు.

సంచలన చిత్రంలో అక్కినేని

"మహాత్ముడు" చిత్ర నిర్మాణం జరిగే సమయంలో ఒక సంచలన చిత్రంలో అక్కినేని నటించే అవకాశం లేకపోలేదు. ఎవరూ వూహించని విచిత్ర సంఘటనలు ఆ సంచలన చిత్రంలో జరగొచ్చు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌కు, జగపతి పిక్చర్స్‌కు, శ్రీరామ చిత్రకు, శ్రీనివాసా ఏజెన్సీస్‌కు, కృష్ణవేణి చిత్రానికి "నటసామ్రాట్" కాల్‌షీట్లు యివ్వగలరని తెలుస్తోంది.

నిజం చెప్పమంటారా !

అక్కినేని నాగేశ్వరరావుగారి కాల్‌షీట్లు 1978లో లభించినా చాలు... అప్పుడే చిత్రం ప్రారంభించడానికి సంశయించము అని చెప్పే నిర్మాతలు ఎందరో వున్నారు. అక్కినేని పట్ల ప్రేక్షకులకు వున్న అభిమానం దిన దిన ప్రవర్ధమానమవుతున్నది నిజం గాబట్టే, నిర్మాతలు ఆయన ఎప్పుడిచ్చినా, అప్పుడే తీయడానికి సిద్ధపడుతున్నారు.

భారీ తారాగణం !

ప్రజల హర్షకు అనుగుణంగా చిత్రాలను నిర్మించి, ప్రఖ్యాతి బడసిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ జూన్ నుండి భారీ వర్ణచిత్రాన్ని నిర్మించబోతున్నది.

ఆంధ్రుల అగ్రనటుడు నాగేశ్వరరావు కథానాయకుడుగా నటిస్తున్న ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి 15వ చిత్రంలో (అన్నపూర్ణా స్టుడియోలో షూటింగు) తెలుగు చిత్ర రంగంలోని అతిరథ శ్రేష్ఠులు ప్రధాన పాత్రలను పోషించగలరన్న నిజాన్ని, నిర్మాత ఎ. వి. సుబ్బారావు చెప్పారు.

భారీ తారాగణం పాల్గొనే పి. ఎ. పి. వారి 15వ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

సింగర్ కారుడ్రైవర్ అయిన వైనం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి "అల్లుడొచ్చాడు" చిత్రంలో రామకృష్ణ పాప్ సింగర్‌గా నటిస్తున్నట్టు రాశాను. సింగర్ కారు డ్రైవర్ అయ్యాడు. ఎందుకో తెలుసా ?

వేషం

ఏ పాపం చెయ్యని తన తండ్రి మీద. వడ్డ అపవాదును రూపుమాపడానికి, నిజాన్ని రాబట్టడానికి రామకృష్ణ డ్రైవర్ కాక తప్పిందికాదు.


వేషం మార్చిన రామకృష్ణ వంచకుడ్ని పట్టుకున్నాడా ? వలచిన వనితను వివాహమాడాడా ? అనేడి ప్రశ్నలకు సరయిన సమాధానం "అల్లుడొచ్చాడు" చిత్రం యివ్వాల్సిందే.

ప్రత్యగాత్మ దర్శకత్వంలో సర్వజనరంజకంగా తయారైన "అల్లుడొచ్చాడు" చిత్రంలో జయసుధ, ప్రభ ప్రధాన స్త్రీ పాత్రలను పోషించారు. "తేనె పూసిన కత్తి"గా నాగభూషణం నటించారు. సహాయ భూమికలను రాజబాబు, అల్లు రామలింగయ్య, కృష్ణకుమారి, జాన్సీ, చిట్టిబాబు, గోకిన రామారావు ధరించారు.

ఈచిత్రానికి చలపతిరావు సంగీతం, సెల్వరాజ్ ఛాయాగ్రహణం మాక్సిమమ్ సహకరించాయి. నిర్మాత ఎ. వి. సుబ్బారావు.

హైదరాబాద్ సారథీ స్టుడియోస్‌లో "అల్లుడొచ్చాడు" చిత్రం తయారైంది. ఆర్టుకు జి. వి. సుబ్బారావు, సహకార దర్శకత్వానికి మోహన్‌గాంధీ అధికారులు. నవయుగ విడుదల.

'ప్రేమబంధం'లో వాణిశ్రీ, శోభన్



సినిమా

దాసరి చిత్రాల జోరు

దాసరి పేరుంటె చాలు, ప్రేక్షకులు చూడ డానికి వువ్విళ్ళూరుతున్నారు. రాబోయే ఆయన చిత్రాలు అందరినీ ఆకర్షిస్తాయి. చిత్ర చిత్రానికి ప్రగతిని సాధిస్తున్న గడుసరిని కావాలనుకునే నిర్మాతలు యిరవై అయిదు మంది వున్నారు. అందరికీ చెయ్యడం సాధ్యమా ?

ఆదిత్య చిత్రవారి ''మనుషులంతా ఒక్కటే'' చిత్రం కని, విని, ఎరుగని వసూళ్లను ఆర్జించగల దన్న నమ్మకం ప్రేక్షకులకు వుంది.

''నటరత్న'' కున్న పాపులారిటీ, 'దాసరి'కున్న పాపులారిటీ ఆదిత్య చిత్ర నిర్మాతలకు కనకవర్షాన్ని కురిపించగలదు.

దాసరికి సరిలేరు మరి ఎవ్వరు అంటె... ఎవరూ ఆగ్రహించరనుకుంటా.

నటరత్న బృందావన విహారం

''నటరత్న'' రామారావు ఫిబ్రవరి రెండవ వారం బృందావన విహారం చేసొచ్చారు.. ఆయనకు తోడుగా పద్మప్రియ వెళ్లింది. ఇద్దరూ బృందావన సౌందర్యాన్ని తనివితీరా ఆస్వాదించారు. ఎలాగో తెలుసా ?

''కళ్లతో రాసిందే కవిత
మనసుతో పాడిందే మమత
ఓ వనితా......యిదే కథ''

అంటూ నందమూరి, పద్మప్రియను కవ్వించారు. ఈ ప్రేమ పాటను శ్రీ రామకృష్ణా చిత్ర వారి రంగుల చిత్రంకోసం, సి. ఎస్. రావ్ చిత్రీకరించారు. డాక్టర్ నారాయణరెడ్డి రాసిన పాటకు, రామకృష్ణ...సుశీల, రాజేశ్వరరావు పూర్తి న్యాయం చేశారు. (గాయక, సంగీత దర్శకులు.)

తారా తోరణం!

శ్రీ రామకృష్ణా చిత్రవారి వర్ణ చిత్రం షూటింగు ఫిబ్రవరి ఆరున ఆరంభమైంది. ఈ చిత్రానికి ఆర్ద్ర రచన్ను, రాజేశ్వరరావు సంగీతాన్ని రామకృష్ణ కళను, ఇషాన్ ఆర్య ఛాయను (ముత్యాల ముగ్గు ఫేమ్) నిర్వహించ, సి. ఎస్. రావ్ దర్శకత్వాన్ని చేపట్టారు.

ఈ చిత్రంలో రామారావు, కృష్ణంరాజు, గుమ్మడి, నాగభూషణం, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి మరియు రామకృష్ణ ప్రధాన పాత్రలను పోషిస్తున్న విజాన్ని నిర్మాణ పర్యవేక్షకుడు విజయా జగన్నాథ్ చెప్పారు.

పద్మప్రియకు ప్రమోషన్

''హేమమాలిని''ని పోలిన పద్మప్రియకు ప్రమోషన్ వచ్చింది. ఆ యోగాన్ని దర్శకుడు సి. ఎస్. రావ్ యిచ్చారు. ''నటరత్న''కు జంటగా నటించే భాగ్యం పద్మప్రియకు లభించింది. రామకృష్ణకు జవరాలుగా ప్రభ నటించ, కృష్ణంరాజు ఒక గొప్ప పాత్రను పోషిస్తున్నారు.

శ్రీ రామకృష్ణ చిత్రను మనోహర్ స్థాపించారు. ''ముత్యాలముగ్గు'' చిత్ర నిర్మాత సుకుమార్...శ్రీ రామకృష్ణా చిత్రనిర్మాత మనోహర్‌కు తమ్ముడవుతారు.

ఇప్పటికి రెండు పాటలు రికార్డయినట్టు, రెండూ చిత్రీకరణ అయినట్టు, దర్శకుడు చెప్పారు. రెండుపాటలను నారాయణరెడ్డి వ్రాసినట్టు, రెండింటిని రామకృష్ణ,సుశీల పాడినట్టు జగన్నాథ్ చెప్పారు.



'బంగారు మనిషి'లో గుమ్మడి, ఎన్.టి. రామారావు

కృష్ణంరాజు 'ఎ' వన్

అన్నారు ''ఇద్దరూ ఇద్దరే'' చిత్రాన్నిచూచిన ప్రేక్షకులు. చిత్రం విడుదలయిన నాడు నేను 'తిరుపతి'లో చిత్రాన్ని చూశాను. కృష్ణంరాజు తెరపై కనిపించి నప్పుడల్లా ప్రేక్షకులు ఆనంద పారవశ్యం చెందారు. చిత్రంలో కృష్ణంరాజా 'ఎ'వన్ అన్నారు.

పాత్రల ఎంపిక!

ప్రేక్షకులు యిచ్చిన మంచి ''తీర్పు'' ను కృష్ణంరాజుకు తెలియచేశాను. తనపట్ల ప్రేక్షకులు ఎప్పుడూ అభిమానాన్ని ప్రదర్శిస్తున్నందుకు కృతజ్ఞలు తెలిపారు.

పాత్రలు నచ్చక, వదిలేసిన చిత్రాలు షేది దాకా వున్నాయి అన్నారు, రాజు.

'భక్త కన్నప్ప' పాత్ర పోషణకు ప్రజల అభినందన ఆశీస్సులు లభించగలవన్న నమ్మకాన్ని కృష్ణంరాజు వ్యక్తపరచారు.

తక్కువ చిత్రాల్లో నటిస్తూ, ఎక్కువకాలం ప్రజల మన్ననలందుకోవడమే తన ధ్యేయ మన్నారు కృష్ణంరాజు.

యువచిత్ర షూటింగు ఎప్పుడు

యువచిత్ర సంస్థను క్వాటగడ్డ మురారి స్థాపించినట్టు, ఆయనకు హీ–మాన్ అంగీకారాన్ని తెలిపినట్టు పాఠకులకుతెలిపి అయిదువారా లయ్యింది.

మద్రాసు పామ్‌గ్రోవులో మురారిని కలిసి నప్పుడు, 'షూటింగు ఎప్పట్నుంచి?' అని అడిగాను.

'ఆగస్టు నుంచి ఆరంభం' అని చెప్పారు. స్టూడియో ఆవశ్యకత లేకుండా భవంతుల్లో షూటింగు జరిపే తన పథకాన్ని, శోభన్ బలపరచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వనాధ్...స్వామి...మామ

యువచిత్ర తలపెట్టిన వర్ణ చిత్రానికి కథ, చిత్రానువాదం, దర్శకత్వం బాధ్యతలను విశ్వనాధ్ స్వీకరించారు. ఛాయాగ్రహణానికి వి. ఎస్. ఆర్. స్వామి, సంగీతానికి మహదేవన్ అధిపతులు. నవయుగ విడుదల



'పొరుగింటి పుల్లకూర'లో కాంచన, జయచిత్ర



'అల్లుడొచ్చాడు'లో కృష్ణకుమారి, జయసుధ

ప్రేమ బంధం ఒక హిట్ చిత్రం

సత్యచిత్రవారి "ప్రేమబంధం" వర్ణ చిత్రం అందరినీ ఆకర్షించే అంశాలను గొనియున్నది. కథను, కథనాన్ని, దర్శకత్వాన్ని విశ్వనాథ్ నిర్వహించారు.

మామూలు చిత్రాలకు భిన్నంగా "ప్రేమ బంధం" రూపం అందుకుంది. చిత్రం ఆద్యంతం హుషారుగా, వుల్లాసంగా సాగింది. ఎక్కడా విసుగు జనించకుండా చిత్రం జనరంజకంగా వచ్చింది. ప్రతి ఫ్రేములో విశ్వనాథ్ విశిష్టత కనిపిస్తుంది.

నటీనటుల్లో 'షావుకారు' జానకి, వాణిశ్రీ, సత్యనారాయణ, దేవదాస్, జయప్రద, రావు గోపాల రావు, జయమాలిని, మాడా, సాక్షి రంగారావు తమ సామర్థ్యాన్ని చూపించారు.

"హీ–మాన్" పాత్రలో ప్రత్యేకత వున్నట్టే, ఆయన నటనలో విశిష్టత వున్నది. మహదేవన్ సంగీతం, రాము ఛాయాగ్రహణం, గొల్లపూడి సంభాషణం పోటీ పడ్డాయి. ఈ హిట్ చిత్రాన్ని సత్యనారాయణ, సూర్యనారాయణ నిర్మించారు.

ఆదర్శ ప్రేమికులు

ప్రేమించడం కొందరికి సరదా, కొందరికి వేడుక, ఇంకొందరికి విలాసం. ఇదొక జాతి. ప్రేమంటే కౌగిలి కాదు. మోహం అంతకంటే కాదు. నిష్కల్మష హృదయాల సంగమం అని వాదిస్తుంది ఇంకొక జాతి ఈ రెండో కోవకు చెందిన వ్యక్తులే గిరిబాబు, భారతి.

గిరిబాబు, భారతి ప్రేమించుకున్నారు తమ ప్రేమ బంధాన్ని తెంచే శక్తి ఎవ్వరికీ లేదన్నారు. పవిత్ర ప్రేమకోసం కలతల కోర్చారు, కన్నీళ్లు దాచారు. పెంచుకున్న ప్రేమ విమలమైనది, పటిష్ఠమైనది అయినపుడు, వధూవరు లిద్దరూ వివాహానికి సంపూర్ణ సమ్మతితో సిద్ధమైనపుడు, ఎలాంటి భయం అక్కరలేదు, ఎవరి అభయం అవసరంలేదు ఈ సత్యానికి సాదృశ్యంగా నిలిచి వధూవరులైన ప్రేమికులే గిరిబాబు, భారతి ఆ ప్రేమికుల ప్రణయగాథే "వధూవరులు" చిత్రం

నృత్య దర్శకుడు వేణుగోపాల్ చిత్రభానూ ప్రొడక్షన్స్ పతాకం క్రింద నిర్మించిన ఈ చిత్రానికి విజయబాబు మాటలు వ్రాసి, దర్శకత్వం నిర్వహించారు విడుదలకు ముస్తాబవుతున్న ఈ చిత్రానికి మాష్టర్ వేణు సంగీతాన్ని, జనార్దనరావు ఛాయను, కందస్వామి కూర్పును ఆర్ రంగారావు కళను సమకూర్చారు పద్మనాభం రమాప్రభ హాస్య రసాన్ని పోషించిన ఈచిత్రంలో అంజలీదేవి, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య,రాధాకుమారి, మిక్కిలినేని, కె.వి. చలం, గిరిజారాణి, త్యాగరాజు, హలం, సి హెచ్ కృష్ణమూర్తి, కళాకర్, నిర్మల, రమామాలిని ముఖ్య పాత్రల్లో, రావి కొండలరావు, కీ. శే. యస్వీ రంగారావు, రేలంగి అతిథి పాత్రల్లో కన్పిస్తారు

విజయప్రభకు విజయబాబు

"వధూవరులు" చిత్ర దర్శకుడు విజయబాబు దర్శకత్వంలో తయారయ్యే మరో చిత్రమే విజయప్రభ మూవీస్‌వారి "మునసబుగారి అల్లుడు" జనవరి నెల ఆఖరి రోజున పాట రికార్డింగ్‌తో ప్రారంభమైన ఈ చిత్రంలో సంగీత, గిరిబాబు నాయికా నాయకులు సంగీత దర్శకుడు వి. గోపాలం తప్ప, మిగిలిన సాంకేతిక వర్గమంతా "వధూవరులు" చిత్రానికి పని చేసినవారే విజయ్‌బాబు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించే ఈ చిత్రానికి యన్ లక్ష్మివిజయబాబు నిర్మాత

కృష్ణ...ప్రదల ప్రణయం

మన్మథుడు కూడా ఆమె అందానికి దాసోహం అంటాడు. అట్టి అవయవ సోయగాన్ని పొందిన జయప్రదను, హీరో కృష్ణ గాఢంగా ప్రేమించాడు. వన్ వే లవ్ కాదు... అందుకనే యిద్దరూ క్షణ మొక యుగముగా గడుపుతున్నారు. ప్రణయంలో పోటీపడ్డారు.

జయప్రద అందాన్ని కృష్ణ వర్ణించసాగాడు. ఏమనో తెలుసా ?

"గోదారికి ఏ ఒడ్డైనా నీరు ఒక్కటే
కుర్రదానికి ఏ వైపైనా అందమొక్కటే"

అని పాడేసరికి, ఆమె మాత్రం వూరుకుందా ?

"కొంగులు రెండూ వేరైనా కోక ఒక్కటే
కుర్రాడికి ఏ పొద్దూ కోరిక ఒక్కటే"

అని ఎదురు దెబ్బ కొట్టింది.

ఈ రసవత్తరమైన దృశ్యం ఆర్.కె.ఆర్ట్స్‌వారి "మనవూరి కథ" రంగుల చిత్రంలో కనిపిస్తుంది.

ఆచార్య ఆత్రేయ రాసిన పై పాటను బాలు ...సుశీల పాడారు. జె.వి. రాఘవులు సంగీతదర్శకుడు.

కె. రంజిత్‌కుమార్ సమర్పించు "మనవూరి కథ" చిత్రానికి కె. రామచంద్రరావు నిర్మాత, హేమాంబరధరరావు దర్శకుడు.



'అంతులేని కథ' జయలక్ష్మి, జయప్రద



'ప్రేమ మందిరం'లో చంద్రమోహన్, విజయలలిత

వాణిశ్రీ...జయసుధ నటిస్తున్న మొదటి చిత్రం

ఆంధ్రుల అగ్రనటి వాణిశ్రీ సరసన నటించాలన్న కోర్కె, జయసుధకు ఎప్పట్నుంచో వుంది. ఆమె కోరికను గజానన చిత్ర నిర్మాతలు తీర్చారు.

"గౌరమ్మా, నీ మొగుడెవరమ్మా" చిత్రం షూటింగు ఫిబ్రవరి ఇరవై ఒకటిన ప్రారంభమయింది, అన్నారు కథకుడు పుష్పరాజ్ (నిర్మాతల్లో ఒకరు) మరొక భాగస్వామి పేరు బసిరెడ్డి.

"గౌరమ్మా, నీ మొగుడెవరమ్మా" చిత్రానికి జె. వి. రాఘవులు సంగీతాన్ని, ప్రకాశ్ ఛాయాగ్రహణాన్ని, అప్పలాచార్య రచన్ను నిర్వహిస్తున్నారు.

పి. లక్ష్మీదీపక్ దర్శకత్వంలో సింగారించుకునే యీ చిత్రంలో రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, జయమాలిని, అల్లు రామలింగయ్య, గిరిజారాణి, మరియు సత్యేంద్రకుమార్ ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు.

"అన్నదమ్ముల కథ" చిత్రంలో దుష్ట పాత్రను అద్వితీయంగా పోషించిన సత్యేంద్ర కుమార్‌కు మళ్లీ అంతే పాత్ర దొరికింది.

జయసుధ భవిష్యత్తు

తక్కువ వ్యవధిలో, ఎక్కువ ప్రజాదరణ పొందిన నటి జయసుధ. "లక్ష్మణ రేఖ" చిత్రం పెద్దగా ఆడకపోయినా, జయసుధ పాత్ర పోషణకు ప్రజామోదం లభించింది. సురేష్‌వారి "సోగ్గాడు" చిత్రం జయసుధ మార్కెట్ వేల్యూను పెంచింది.

గ్లామర్ పాత్రలకు, జయసుధ బాగుంటుంది అనేడి ప్రజాభిప్రాయాన్ని, పరిశ్రమ అంగీకరించబట్టే, ప్రస్తుతం బిజీ స్టార్ కాగలిగింది.

"జ్యోతి" పాత్ర తన నట జీవితంలో కొత్త అధ్యాయాన్ని సృష్టించగలదని, "మంచిమారాజు" పాత్ర, ప్రేక్షకులను ఆకట్టుకోగలదని, విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్‌లోని తన పాత్రకు సింపతీ లభించగలదని జయసుధకు గట్టి నమ్మకం వుంది.

మారుతీ ప్రొడక్షన్స్ (రాజా), సురేష్ ప్రొడక్షన్స్ (సెక్రటరీ), అంజలీ పిక్చర్ కంబైన్స్ (మహాకవి క్షేత్రయ్య) చిత్రాల్లో, జయసుధ వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తూంది.

అక్కినేని మహానటుడు

అని చెప్పి, ఆయన సరసన నటించడంలో సరదా... సంతోషం వున్న నిజాన్ని "క్షేత్రయ్య"లో తార పాత్రను పోషిస్తూన్న జయసుధ చెప్పింది.

ఆ మహానటుడు నిగర్వి అని, సెట్లో ఆయన వుంటే గంటలు నిమిషాల్లా దొర్లుతాయని జయసుధ చెప్పినది నిజమే, సరి.

నాగేశ్వరరావుగారి ప్రక్కన శృంగార నాయికగా నటించాలని వున్నదట, జయకు.

"మహాకవి క్షేత్రయ్య" చిత్రంలో తన పాత్ర పట్ల అక్కినేనిగారు యిచ్చిన సలహాలకు, కృతజ్ఞతలు తెల్పుకుంటూంది, సుధ.

"సెక్రటరీ"లో కూడా, ఆ మహానటుడితో నటించే అవకాశాన్ని సురేష్ అధినేత కల్గించినందుకు, జయసుధ ఎంతగానో వుప్పొంగుతూంది.

— శ్రీనివాస్

'వధూవరులు'లో గిరిబాబు, మంజు



సూర్యుణ్ణి చూసిన కళ్లు

(22వ పేజీ తరువాయి)

ఇది జరిగి ఆరు సంవత్సరా లయిపోయింది. ఆరు నెలల క్రితం నేను మళ్లీ భీమవరం ఆఫీసు పని కోసం వెళ్లేను. ఊళ్లో తెలిసినవాళ్ళు చాలా మంది ఉన్నారు. కాని ఇన్నాళ్ళూ కనీసం ఉత్తరమేనా వ్రాయకుండా నాలుగు డబ్బులు మిగుల్చుకోడానికంటూ ఎవరింటికీ వెళ్లబుద్ధి కాలేదు. అదీకాక నాతోకూడా వచ్చిన ఆఫీసర్లు మరో ఇద్దరు ఉన్నారు. మొదటి రోజు మెయిన్‌రోడ్డుమీద ఓ లాడ్జిలో దిగేము. నేను ఇనస్పెక్ట్ చెయ్యవలసిన బ్యాంకు కాలువ అవతల కొంచెం దూరంలోనే ఉన్నా ఒకప్పుడు ఉన్న ఊరు... అటూ ఇటూ చూస్తూ మెల్లగా వెడదామని ఓ అరగంట ముందు బయలుదేరేను. పాత జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకుంటూ నడుస్తున్నాను.

కాలువమీద కొత్త వంతెన దాటుతూంటూ హఠాత్తుగా నా ఆలోచనలకూ కాళ్ళకూ బ్రేక్ పడింది. నారింజపండు రంగు అంచున్న తెల్లనూలు చీర, అంచు రంగు బ్లౌజు, చేతిలో నాలుగు పుస్తకాలతో ఎదురుగా నడిచి వస్తూంది భానుమతి. నేను సడెన్‌గా ఆగిపోవడం చూసి నా వైపు తల తిప్పింది. చూపు నిలచిపోయింది. నా కళ్ళ కున్న కూలింగ్ గ్లాసెస్ తీసేను.

"హలో ఆర్యా కాంతీ!" అభిమానం కనబరచే చిరునవ్వుతో రోజూ కనబడేవాణ్ణి పలుకరించినట్లు అడిగింది.

ఆశ్చర్యంతో నేను మాట్లాడలేదు. నఖశిఖ పర్యంతం రెండుసార్లు చూసేను. ఆమెలో ఏదో నిండుతనం కొట్టొచ్చినట్లు కనబడుతూంది.

"ఏం గుర్తు రాలేదా?" నవ్వుతో పెదవులు మరికొంత సాగేయి.

"హలో ఆర్యా?" నేను తిరిగి అడిగేను.

"ఎన్నాళ్లయింది వచ్చి?"

"ఈ వేళే వచ్చేను..." వెంటనే గుర్తు కొచ్చింది బ్యాంకు తెరువకుండా వెళ్లి తరువాత క్యాష్ బ్యాలెన్స్ వెరిఫై చెయ్యాలని. ఓసారి వాచీ చూసుకొనే..."నేను అర్జెంటు పనిమీద వెడుతున్నాను. మళ్లీ కలుస్తాను. ఎడ్రసివ్వు" అన్నాను.

"ఎక్కడికెడుతున్నావు?"

కాలువ అవతల ఎదురుగా కనబడుతూన్న రోడ్డు చూపించి దాని ప్రక్కమలుపులో వున్న బ్యాంకు పేరు చెప్పేను.

"అయితే నడు. ఆ రోడ్డుమీదికి మా యిల్లు కనబడుతుంది. చూపిస్తాను." అని వెనకకు తిరిగింది. దారిలో నేను ఆ వూరు వచ్చిన పనీ, ఎన్నిరోజులుండేదీ చెప్పేను. కాలువ దాటి రోడ్డు చివరి కొచ్చేక ఆ సందులో దూరంగా వున్న గోపీ చందనం రంగు డాబా చూపించి అందులో వుంటున్నానని చెప్పింది. సాయంత్రం టీకి రమ్మంది.

[ఇంకా వుంది]



"నీడతో తాను" ఫొటో : ఎస్. రామయ్య

పెట్టేచీర

మల్లాది వెంకట కృష్ణమూర్తి



కల్పకం ఒక్కతే చెల్లెలు నరహరికి

ప్రతిఏడు దీపావళి పండగకి పిలిచి, కల్పకానికి ఒక చీర, జాకెట్టు, పండు, తాంబూలం పెట్టడం నరహరికి గత అయిదేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది.

కల్పకం, నరహరుల తండ్రి పోయి అయిదేళ్ళయింది. తన తండ్రి స్వర్గస్తుడైనప్పటినుంచీ, ఆయన బాధ్యత తనమీద వేసుకుని, తనకు శక్తి వున్నంతలో చీర, జాకెట్టు పెడుతున్నాడు నరహరి చెల్లెలికి.

ఆడపిల్ల కాబట్టి, అన్నయ్యనుంచి ఖరీదైన చీర ఆశించడంలో కల్పకం తప్పులేదు. నరహరి పెద్ద వుద్యోగస్తుడు. చన్నీళ్ళకు వేణ్ణీళ్ళ తోడన్నట్లుగా, నరహరి భార్య కూడా ఉద్యోగంచేసి నాలుగొందలుదాకా సంపాదిస్తోంది.

సంపాయించటంలోని కష్టం తెలుసు కల్పకం వదినకి. స్వతహాగా కొద్దిగా పిసినారికూడా. ఏటేటా తన భర్త కల్పకానికి ఖరీదైన చీరెలు పెట్టడం ఆవిడకి - నచ్చలేదు. నోటితో లేదనేబదులు, చేత్తోనే లేదు అంటే మంచిదనే అభిప్రాయంతో, భర్త యిష్టాన్ని తిరస్కరించడానికి మనస్కరించక, యీసారి తనే కల్పకానికి పెట్టే చీర చవకలో కొనుక్కొచ్చింది.

ప్రతీ ఏడు పెట్టే చీర ఖరీదులో నాలుగోవంతు ఖరీదుచేసే, మామూలుగా ఇంట్లో వాడుకునే కట్టుబడుచీర కొనితెచ్చింది. ఆ వాయిల్‌చీర ఖరీదు నలభైరెండు రూపాయల తొంభై అయిదు పైసలు. ఆ తోపురంగు చీరకి జత అయ్యే జాకెట్టుముక్క గూడా అయిదు రూపాయలకి కొన్నది.

ఎప్పటిలాగే చెల్లెలిని, బావని పండగకి పిలిచాడు నరహరి ఆమె తన ఇంటికి వెళ్ళబోయే ముందు బొట్టుపెట్టి, ఆ వాయిల్‌చీర, జాకెట్ పెట్టారు. వాటిని చూడగానే కల్పకం మొహంలో పొడచూపిన రోషం, అసంతృప్తి గమనించి చెప్పింది నరహరి భార్య ఆడబిడ్డకి.

"ఏం అనుకోకు కల్పకం! యీసారి ఆట్టే మంచి చీర పెట్టే స్థితిలో లేము. మొన్న కాన్పుకి, డాక్టర్ బిల్‌కి నాలుగ్గైదు వందలదాకా అయింది... ఇంట్లో కట్టుకోడానికి నీకు నాలుగే చీరలున్నాయి అందులో. అయిదారుంటే మన్నుతాయి. వచ్చే దీపావళికి మంచి చీర పెడతాంలే అమ్మా!"

కల్పకం సమాధానం యివ్వలేదు. మౌనంగా వుండిపోయింది.

"పోన్లే వదినా!' అనే జవాబుకోసం ఎదురుచూసిన నరహరి భార్య హతాశయురాలైంది.

"దీనికెంత టెక్కో వూరికే వచ్చేదానికి కూడా!" అనుకుంది మనసులో.

వాళ్ళ ఇంటి గడప దాటి, వందగజాల దూరం వెళ్ళాక అన్నది కల్పకం కోపంగా భర్తతో.

"ఈ చీర ఛస్తే కట్టనీ జన్మలో!"

ఆ చీరని యెలా వదిలించుకోవాలో కల్పకం అక్కడికక్కడే నిర్ణయించుకుంది. వెంటనే దానిని అమలుజరిపింది.

* * *

"నలభైరెండు రూపాయల తొంభై అయిదు పైసలు అమ్మగారూ! ధర కాగితం చీరకే అంటించివుంది చూసుకోండి."

"మూడుదఫాలుగా ఇచ్చే పద్ధతిలో ఇస్తాను." అన్నది పని మనిషి.

"నాకు ఇంట్లో కట్టుకోడానికి బొత్తిగా చీరలే లేవు. ఇన్‌స్టాల్‌మెంట్‌లో మంచి చీరలేమైనా వుంటే చూపించు" అని నాలుగు దినాల క్రితం అడిగితే పనిమనిషి ఆ చీరను చూపించింది ఆవిడకి.

తోపురంగు వాయిల్ చీర. ఆవిడకి నచ్చిందా చీర. మొదటి దఫా డబ్బు చెల్లించి ఆ చీరను కొనుక్కుని అడిగింది ఆవిడ— అంటే నరహరి భార్య.

"ఎక్కడిదే ఈ చీర?"

పనిమనిషి సమాధానం చెప్పింది

"మౌలాలీలో మా చెల్లెలు ఓ ఇంట్లో పని చేస్తోంది. ఆ ఇంటావిడ మా చెల్లెలికి పెట్టిందీ చీర ప్రతీఏడు దీపావళి పండుగకి పాతిక రూపాయల చీర కొనిస్తుందిలెండి మా చెల్లెలు యింత ఖరీదు చీరలు కట్టదు కాబట్టి నాకు నలభైకి అమ్మింది."

"మౌలాలీలోనా? ఎవరే ఆవిడ? కొంపతీసి కల్పకం కాదుగదా?" అనుమానంగా, అసహనంగా అడిగింది నరహరి భార్య.

"కల్పకం అమ్మగారు మీకెలా తెలుసండీ?" విస్మయంగా అడిగింది పనిమనిషి, నరహరిభార్యని.

ఎమ్. ఆర్. — విజయవాడ

'సెరిబ్రల్ హెమరేజ్' అంటే ఏమిటి ? ఆ వ్యాధి లక్షణాలు, సంక్రమించే విధానము, నివారణోపాయము తెల్పండి.

మెదడులోని రక్తనాళాలు చిట్లి రక్తం మెదడులోని భాగాలలో చిందడం అనేదే 'సెరిబ్రల్ హెమరేజ్' అంటే. రోగలక్షణాలు, రక్తస్రావం జరిగిన భాగాన్ననుసరించి వుంటాయి.

మెదడునుంచి వెలువడే ముఖ్యమైన 11 జంటల నరాలు, మరికొన్ని అత్యవసర కేంద్రాలవద్ద ఏర్పడితే ప్రమాదకరమయిన మార్పు లేర్పడతాయి.

ఇది రావటానికి వయస్సు మీరటం, రక్తపు పోటు; పుట్టుకతోనే ఏర్పడిన రక్తంలోను, రక్త నాళాలలో మార్పులు మొదలయినవి ముఖ్య కారణాలు. నివారణ, ఆయా పరిస్థితుల ననుసరించి వుంటుంది. వివరంగా వ్రాయాలంటే 10 పేజీలు అవసరం ! !

ఎం. ఎస్. — పుంగనూరు

నా వయస్సు 17 సం.లు. చాలారోజుల నుండి ముఖంమీద మాత్రమే తెల్లని మచ్చలు ఏర్పడినవి. డాక్టరు సలహాపై బెట్‌నావేట్–సి వయోఫారమ్ మొదలైనవి వాడాను. మచ్చలు తగ్గి మరలా వస్తున్నాయి. అవి శాశ్వతముగా పోవాలంటే ఏమి చెయ్యాలి ?

★ తెల్లని మచ్చలు'' అనగానే ఒకే ఒక రోగంవల్లగాని, ఒకే రోగంవలన మాత్రమే వస్తుం డమకోవటం పొరపాటు.

మీరు వాడిన మందులు ''ఫంగస్'' వల్ల ఏర్పడే తెల్ల మచ్చలకే పనిచేస్తాయి. క్రమపద్ధతిలో వాడితే మరల రాగల అవకాశం లేదు.

కాబట్టి, ''విటిలైగో'', ''ల్యూకోడెర్మా'' మొదలయినవి అవునో కాదో తేల్చి చెప్పగల చర్మ వైద్యులను కలుసుకొని వారి సలహాపై మందులు వాడటం శ్రేయస్కరం. ఇంత దూరం నుంచి ఉత్తరం ద్వారా యీ మచ్చలని ఊహించి, గుర్తించి, సలహా చెప్పడం మీకు మంచిదికాదని నా ఉద్దేశం.

ఎమ్. ఎస్. డి. — చిత్తూరు

మా చిన్నపాపకు రెండుమార్లు విరోచనాలు వచ్చినవి. ఆ రెండుమార్లు గ్లూకోజు ఇంజక్షన్లు ఇచ్చినారు. రెండవసారి యిచ్చినా ఫలితంలేక చనిపోయినది. చనిపోయే సమయానికి వయస్సు 14 నెలలు. మాది మేనరికము. ఇలా జరుగకుండా వుండుటకు గర్భముగా వున్నప్పుడు ఏ మందులు వాడవలయునో తెల్పండి.

★ మేనరికానికి, గర్భ సమయంలో తీసుకోతగిన ముందు జాగ్రత్తలకి, విరేచనాలవటంవల్ల పాప మరణించటానికి ఏ విధమైన సంబంధము లేదు.

''గ్లూకోజ్ సలైన్'' యివ్వడం అనేది మాత్రమే ఎంచతగిన విషయం కాదు. విరేచనాలవటం ప్రారంభమయిన వెనుక యెంత కాలవ్యవధిలో యిచ్చినది. విరేచనాలు యెన్నిరోజులుగా వున్నదీ, విరేచనాలయ్యే ముందు శిశువు ఆరోగ్య స్థితి, యీ గ్లూకోజ్‌తోబాటుగా ఇవ్వబడిన మందులు అనే వాటిపై విరేచనాలు తగ్గటం అనేది ఆధారపడి వుంటుంది. సంబంధం లేనివాటికి ముడిపెట్టి తాము బాధపడి, ఇతరులను బాధపెట్టడంతప్ప మరేమీ సాధించలేరు.

వై. జె. — కలకత్తా

మా అన్నయ్య కుమారునికి పుట్టినదగ్గర నుండీ రెండు మోకాళ్ళదగ్గర నుండి పాదాల వరకూ వంకర. కలకత్తా 'శిశుమంగళ్' హాస్పటల్‌లో జేర్చాము. ప్లాస్టిక్ సర్జరీ చేస్తే సరిపోతుందని చేసారు. కాని కాళ్ళు అలాగే వున్నాయి. ఆ కాళ్ళు బాగవుటకు ఏమి చికిత్స చేయవలెను ?


★ ''టాలిపెస్ యీక్వైనో వారస్'' అనే యీ కాళ్ళ వంకర పుట్టినప్పుడే ఏర్పడటం జరుగుతుంది. ఈ వంకర కాలు వున్నవారికి ప్రత్యేకమైన— బూట్లు — (ఇనుపకడ్డీలతో పటిష్టం చేయబడినవి) వున్న వంకర ననుసరించి క్రమ క్రమంగా మార్చుతూ రావలసి వుంటుంది.


ఈ రోగం నయమయ్యేసరికి, కుటుంబంలోని ఇతర సభ్యుల ఓర్పు దాదాపు సమసిపోతుందంటే — దీని వైద్యం, పరిరక్షణ యెంత కష్టతరమైనదో ఆలోచించండి. క్రమేణా రావలసిన మార్పు కాబట్టి తొందరపడి మనసు పాడుచేసుకోవటం అనవసరం అని నా అభిప్రాయం.

ఎస్. వి. బి. — యలమంచిలి

నా వయస్సు 22 సం.లు. వివాహము అయి 4 సం.లు అయినది. మాకు 1 సం.ము వయస్సు గల బాబు వున్నాడు. కొన్ని నెలల నుండి నాకు 'మెన్సస్' రెగ్యులర్‌గా అవటంలేదు. ప్రతి 15 రోజుల కౌకమారు 'మెన్సస్' అవుతున్నది. రక్తస్రావం ఎక్కువగా 6, 7 దినము లుంటున్నది. ఇలా యెందువలన జరుగుతున్నది ?

★ 15 రోజులకి ఒకసారిగా ఋతుక్రమం రావటం అనేది అసహజమయిన లక్షణం అవటం అనేది నిశ్చయమైనదే ! దీనికై, మీకు దగ్గరలో వున్న లేడీ డాక్టర్‌గారిని సంప్రదించటం మంచిది. ఒకవేళ ఏ వసతులూ దగ్గరలో లేకపోతె — ''ప్రిమొల్యూట్–ఎన్'' మాత్రలు రోజుకొకటి వంతున 21 రోజులు వాడి, ఆపితే ఒక వారంలో ఋతుక్రమం రావటం జరుగుతుంది ఇలా 3 ఋతుక్రమాలకు, 5 వ రోజు మొదలుగా, వాడవలసి వుంటుంది. అయితే యీ మాత్రలను, ఆహారం తీసుకొన్న తర్వాతనే క్రమం తప్పకుండా వేసుకోవటం అవసరం. వికారం, కడుపునెప్పి వీటివల్ల రాగల అవలక్షణాలు.




విజయా వారి
శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్
ఈస్ట్మన్ కలర్
నిర్మాతలు:
నాగిరెడ్డి-చక్రపాణి
చక్రపాణి
బాపు
విజయా రిలీజ్
VIJAYA

మాధురి



కుమారి అయ్యగారి నాగజ్యోతి

గుమ్మంలో కారాగిన చప్పుడు విన్న లీల వీదిలోకి తొంగిచూచి వంటింట్లో మజ్జిగ చేస్తున్న తల్లి దగ్గరకు వెళ్లి "అమ్మా! చంద్రం మామయ్య, మాధురి వదిన వచ్చారు" అని చెప్పి వచ్చినంత త్వరగా వీధిలోకి వెళ్లిపోయింది.

కూతురు మాట విన్న సావిత్రమ్మ చేతికి వున్న వెన్న వంటికి రాసుకుంటూ వరండా లోనికి వచ్చేసరికి అన్నగారు, మేనకోడలు ఎదురయ్యారు ఆమెకి.

మాదురిని ఆప్యాయంగా దగ్గరకు తీసు కుంటూ "ఏంరా అన్నయ్యా అంతా కులా సానా! వదినను కూడా తీసుకొని రాలేక పోయావా ?" అని అన్నగారిని పలుకరించి.

"ఒరే వెంకన్నా కారులో సామాను మేడ మీద గదిలో పెట్టు అని అన్నగారికి కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు అందించింది. చెల్లెలి చేతిలోని నీళ్లందుకుంటూ "ఏమ్మా సావిత్రి మీ ఆయనగారి నిద్ర యింకా కాలేదా ?" అన్నాడు చంద్రశేఖరము.

"లేచి చాలా సేపయిందన్నయ్యా అలా పొలందాకా వెళ్లారు. ఇప్పుడే వచ్చేస్తారు. ఈ లోపల మీరు ఫలహారాలు అవీ కానీయండి. మోహన్ కూడ నిన్ననే వచ్చాడు వూరినుంచి "ప్రయాణ బడలికవల్ల యింకా లేవ నట్టుంది" అని మాధురిని తీసుకొని వంటిం టిలోనికి వెళ్లిపోయింది.

ఇంతలో మేడదిగి వస్తున్న మోహన్ మేన మామను చూసి "హల్లో మామయ్యా ఎప్పుడు వచ్చావు ?" అని పలుకరించాడు. "ఇప్పుడే వచ్చామురా. సరేగాని బాగా చదు వుతున్నావా ? క్లాస్ రావాలి. మరి" అన్నాడు చంద్రశేఖరం. మేనమామ మాటలకు నవ్వేసి అటూ, ఇటూ చూసి "ఒక్కడివే వచ్చావా మామయ్యా ?" అని ప్రశ్నించాడు మోహన్.

ఆ ప్రశ్నలోని అంతర్యం గ్రహించి నవ్వుకొని "మాధురి కూడా వచ్చిందిరా. అసలు వారంరోజులనుంచి అది ప్రయాణం కడితే ఈరోజు దానికి యిక్కడ దిగబెట్టి వెళ్ళడానికి నాకు తీరింది. అది ఒక వారం ఉంటుంది. కాని నేనే భోజనము చేసి వెళ్లి పోతాను" అన్నాడు చంద్రశేఖరం.

మాధురి వచ్చిందన్న మాట విన్న మోహన్ ముఖం వికసించింది. ఎప్పుడెప్పుడు ఆమెను చూద్దామా అన్న తహతహ అతనిని అక్కట నిలవనివ్వటము లేదు.

"ఎప్పుడు వచ్చావు బావా?" అన్న మాటకి వెనక్కి తిరిగిన మోహన్‌కు అక్కడ కనిపించిన తండ్రి ఆపద్బాంధవుడిలా కన బడ్డాడు. నెమ్మదిగా తను అక్కడినుండి జారుకున్నాడు.

పెరటిలోకి వెళ్లిన మోహన్‌కి లీలా, మాధురి బాదంచెట్టు క్రింద కనబడ్డారు, నెమ్మదిగా అక్కడకుచేరి "లీలా! యీ బస్తీ దొరసాని ఎప్పుడు వూడి పడిందమ్మా" అన్నాడు చెల్లెల్ని. "ఓహో! తమరు బస్తీ దొరలు కారా? అయినా సిటీలో ఉన్నంత మాత్రాన పల్లెటూరికి రాకూడదా? అసలు నాకు అక్కడికంటే యిక్కడే బాగుంటుంది. ఈ ప్రకృతి అవీ చూస్తుంటే" అంది మాధురి. "అయితే అమ్మాయిగారు పల్లె టూరిలోని ప్రకృతి అందచందాలు తిలకించ డానికి వచ్చారన్న మాట" అన్నాడు కొంత నిరుత్సాహంగా. "అవ్వే తమరిని తిలకించ డానికి వచ్చాము" అంది దర్పంగా మాధురి.

ఇంతలో సావిత్రమ్మ పిలుపు విన్న లీల లోపలకు వెళ్లింది. మోహన్ మాధురికి కొంత దగ్గరగా జరిగి "నిజంగా ఎవరికోసము వచ్చావు చెప్పవా మధూ" అన్నాడు ఆమె కళ్లలోనికి చూస్తూ.

"నీకు తెలియదా బావా ? నే నె వ రి కోసము వచ్చానో" అంది చిలిపిగా అతని వైపు చూస్తూ,

ఆ జవాబుకు మోహన్ తృప్తిగా గాలి పీల్చుకున్నాడు. ఇంతలో లీల వచ్చి అమ్మ మిమ్మల్ని రమ్మంటున్నది, అని వాళ్లను పిలుచుకుని వెళ్లింది. మధ్యాహ్నం భోజనాలు

క్రొత్తది!

అమృతాంజన్ లిమిటెడ్‌వారి విశిష్టమైన

ఆముదము

శుద్ధిచేసినది.
వాసనలేనిది.

అమృతాంజన్ ఆముదము
సాధారణంగా ఇండ్లలో వాడుకొనే మందులను
తయారుచేసే సుప్రసిద్ధ అమృతాంజన్
కంపెనీ వారి మరో విశిష్టమైన ఉత్పత్తి.

అమృతాంజన్ ఆముదము
ఆరోగ్యవంతమైన కుటుంబాలకు.



మూడు సైజులలో లభిస్తాయి:
50 మిలి
100 మిలి
200 మిలి

OBM 3270 TG

కాగానే చంద్రశేఖరంగారు వెళ్లిపోయారు.

సాయంకాలము మోహన్, లీలా, మాధురి తోట చూడడానికి వెళ్లారు. తోటలోనికి అడుగు పెట్టగానే జామిచెట్టు వైపు పరుగు పెట్టింది లీల· తోటకు ప్రక్కగా వున్న చెరువు చూసి అటువైపుకి పరుగు తీసింది మాధురి. ఆమెను అనుసరించి తనూ చెరువు వైపు వెళ్లాడు మోహన్.

నీళ్లలో కాళ్లు పెట్టి ఆడిస్తున్న మాధురి ప్రక్కన కూర్చుంటూ "నీళ్లల్లో కాళ్లు పెట్టకు మొసళ్లుంటాయి అందులోను మగ మొసళ్లు పట్టుకుంటే వదలవు జాగ్రత్త"లని చిలిపిగా ఆమెవైపు చూసాడు.

"నీకాభయ మక్కరలేదు బావా నీ మరదలు అటువంటి మొసళ్లకేమి జడువదు."

"నిజంగా !!!" అని మోహన్ అంటూ యుండగానే కెవ్వుమని అరచి మోహన్ వడిలో వాలిపోయింది మాధురి.

అరెరే!!! ఏమైంది? అని కాలివైపు చూసిన మోహన్‌కి ఆమె కాలుపట్టుకున్న చిన్న చేపపిల్ల కనబడింది. దానిని తీసిపారేసి పకపకా నవ్వుతూ "అయ్యో ... మధూ యింతేనా నీ ధైర్యము" అని ఆమెవైపు చూసిన మోహన్‌కు అరమోడ్పుగా కన్నులు మూసుకుని తన్మయంగా వున్న మాధురిని, అందమైన ఆమె ముఖాన్ని చూస్తూ ఆమె నల్లని ముంగురులు సవరిస్తూ "మధూ" అన్నాడు. "బావా! మనము ఎప్పుడూ యిలానే వుంటే ఎంత బాగుంటుంది" అంది.

మాధురి

"ఆ రోజులు తొందరలోనే వస్తాయి మధూ"

ఇంతలో అరముగ్గిన జామకాయలు రెండు చేతులతోను పట్టుకొని వస్తున్న లీలనుచూసి సర్దుకొని కూర్చున్నారు. తను తెచ్చిన కాయలు వారిద్దరికి యిచ్చి తనూ తింటూ "ఎలాగున్నాయి మాతోట కాయలు వదినా?" అని అడిగింది.

"చాలా బాగున్నాయి. మరి మనము తోట అంతా చూడవద్దూ" అని తోటను చూడడానికి దారితీసిన మాధురిని అనుసరించారు మోహన్, లీల.

అక్కడవున్న పదిరోజులు పది నిమిషాల్లా గడిచాయి మాధురికి. సావిత్రమ్మగారు మాధురిని ఎంతో ప్రేమగా చూసుకొనేవారు. అంతేకాదు ప్రతివారితోను మా కాబోయే కోడలు అని చెప్పుకొని మురిసి పోయేది. ఆ పదిరోజులలో మాధురి, మోహన్‌ల సన్నిహిత్వం ఎక్కువైంది.

కూతురును తీసుకొని వెళ్లడానికి వచ్చిన అన్నగారిలో ముహూర్తాలు త్వరగా చూడండిరా అని హెచ్చరించిన సావిత్రమ్మతో "రిజల్ట్సు రానీ అమ్మా" అన్నారు చంద్రశేఖరంగారు. ఆ యింటిని, బావను, వదలలేక బయలుదేరింది మాధురి.

కాలం ఎప్పుడూ ఒకలా నడువదు. అందమైన వెన్నెల వెనుక కారుమబ్బులు కూడా వుంటాయి. చంద్రశేఖరంగారి జీవితాన్నిచూసి కాలం పరిహసించింది. ఆయన సంసారాన్ని వెన్నెల కాటేసింది.

అన్యోన్యంగా యున్న వారి దాంపత్య జీవితాన్నిచూసి భగవంతుడు ఓర్వలేక ఆయన భార్యను ఆయన నుండి వేరు చేసాడు. వివాహమైన మూడు సంవత్సరములకు వారి అనురాగ ఫలంగా పుట్టింది మాధురి. వారి సంసార నౌక పాతిక సంవత్సరాలు యే ఒడుదుడుకులు లేకుండా సాగిపోయింది.

భార్య పోవడంతో ఆయన జీవితం వక్ర మలుపు తిరిగింది. స్నేహితులతో సరదాగ తీసుకొనే డ్రింక్స్ ఇప్పుడు రోజుకు సీసాలు సీసాలు కాళీ అయ్యే స్థితికి వచ్చింది. ఆయన నిర్లక్ష్యం వలననే బాధ్యతా యుతమైన ఆయన ఉద్యోగం కూడా ఆయనను వదలి వేసింది.

తల్లి పోయిన దుఃఖములో యున్న మాధురికి తండ్రి ప్రవర్తన గోరుచుట్టుమీద రోకటి పోటులాగుంది తండ్రిని వారించే ధైర్యము లేదా అబలకు. చంద్రశేఖరంగారి ఆరోగ్యం రోజు రోజుకు క్షీణించ సాగింది. ధైర్యంచేసి "ఏమిటి నాన్నా మీ ఆరోగ్యం విషయం అసలు పట్టించు కోవటం లేదు ? మీరు యిలాగైతే ఎలాగ చెప్పండి ?" అని మాధురి లంటే "హూ ... నా ఆరోగ్యం ఎలాగుంటే ఏమిటమ్మా దేవతలాంటి మీ అమ్మ పోయాక" అనేవారు. "మీరు అలాగంటే ఎలా నాన్నా ? నాకు యింకెవరున్నారు ?" అని గ్రుడ్లమ్మటి నీరు కారుస్తున్న మాధురి తల నిమురుతూ "నీకేమమ్మా నిన్ను పువ్వుల్లో పెట్టుకొని చూసుకునే మోహన్ వున్నాడు" అనేవారు.

భార్య సంవత్సరీకాల సమయానికి చంద్రశేఖరంగారి ఆస్తి సగానికి పైగా తరిగిపోయి అనారోగ్యం హెచ్చింది. ఈ విషయాలు ఆనోట ఆ నోట సావిత్రమ్మగారి దాకా వెళ్ళాయి. భార్య సంవత్సరీకాలు చాలా నిరాడంబరంగా జరిపించారు చంద్రశేఖరంగారు.

పంటలు యింటికి వచ్చే సమయమనే నెపంతో వదినెగారి సంవత్సరీకాలకు రాలేదు సావిత్రమ్మ. ఇంటి పరిస్థితులతో కుమిలి పోసాగింది మాధురి. ఏ పరిస్థితులు ఎలా మారినా ఆ యింటి వంట మనిషి వెంకమ్మ మాత్రము మాధురిని కంటికి



రెప్పలా చూసుకుంటుంది. ఆమెది చిన్నప్పటి నుంచి పెంచిన ప్రేమ

కష్టాలు ఎప్పుడూ ఒంటరిగా రావు అనారోగ్యంతో మంచము ఎక్కిన చంద్ర శేఖరము గారు తన జీవిత కాలము యింక రోజులలో వుందని చెల్లెల్ని, బావమరదిని రమ్మని ఉత్తరం వ్రాసారు బనారస్‌లో మెడిసిన్ చదువుతూయున్న మోహన్‌కు యిక్కడి పరిస్థితి వివరిస్తూ ఎలాగైనా ఒక్కమారు వీలుచూసుకొని రమ్మని రాసింది మాధురి

మాధురి వుత్తరం అందిన వెంటనే వచ్చాడు మోహన్. అక్కడి పరిస్థితులు

చూసి నిశ్చేష్టుడై పోయాడు. అతన్ని చూసి "బావా! అని అతని భుజంమీద తల పెట్టి బావురుమని యేడ్చింది" మాధురి. ఆమెను ఓదార్చడం చేతకాక 'ఊరుకో మధూ! కష్టాలు కలకాలం నిలచిపోవు తప్పకుండా మామయ్య కోలుకుంటాడు' అని ఆమె కన్నీరు తుడిచాడు మోహన్.

"ఇంకేమి మిగిలింది బావా! కష్టాలు నిలబడక పోవడానికి ఈ యిల్లు తప్పించి ఏమీ మిగలలేదు. పోనీ అంటే నాన్నగారి ఆరోగ్యం చూద్దామంటే, ఆయన పరిస్థితి చూస్తూవుంటే ఆయనేనా నాకు దక్కుతారు అనే నమ్మకం లేకుండాపోయింది. ఏడవక నేను చేయగలిగింది ఏముంది చెప్పు" అని వెక్కివెక్కి ఏడుస్తున్న మాధురిని చూసి తను కూడ దుఃఖము ఆపుకోలేకపోయాడు.

ఆటో దిగి లోపలికి వచ్చిన సావిత్రమ్మ అక్కడ కొడుకును చూసి ముఖం చిట్లించు కొని "నీవు ఎప్పుడు వచ్చావురా? యిక్కడికి" అంది.

"ఇక్కడ పరిస్థితి బాగుగాలేదు ఒకసారి వచ్చి వెళ్లమని మాధురి వుత్తరము రాస్తే వచ్చానమ్మా" అన్న కొడుకు మాటలకు ముభావంగా వూరుకుంది. తల్లిలో ఈ మార్పు ఏమిటా అని అనుకుంటూ ఆమెను ఏదో అడగబోయిన మోహన్ మాధురి రాకతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు.


"రండి అత్తయ్యా రండి మామయ్యా" అని సాదరంగా వాళ్లను ఆహ్వానించి తండ్రి గదిలోనికి దారి తీసింది మాధురి "నాన్నకు ఎలాగుందమ్మా" అడిగారు రఘురామయ్య గారు. "ఏమీ బాగులేదు మామయ్యా. రండి చూద్దురుగాని" అని లోపలికి దారి తీసింది. అన్నగారిని చూసిన సావిత్రమ్మకి దుఃఖము ఆగలేదు. అప్పటికే మాట పడిపోయింది చంద్రశేఖరం గారికి. చెల్లెలికి ఏదో చెప్పాలని ప్రయత్నముచేసి చేతకాక ఆమెవైపు ఆశగా చూశారు. కొంతసేపటికి భారమైన హృద యాలతో అందరు గది బయటికి వచ్చారు.

ఎంతో ఆపేక్షగా మాట్లాడే మేనత్త ముభావంగా వుండడము మాధురిని చాలా బాధించింది. సావిత్రమ్మ కొడుకును పిలిచి "నీవు యిక్కడ వుండి చేయవలసినది ఏమి లేదు సాయంకాలము బండిలో బనారస్ వెళ్లిపో. చదువు పాడైపోతుంది" అని ఆజ్ఞాపించింది.

తన మనస్సులోని కోరిక చెల్లెలికి చెప్ప కుండానే భార్యను చేరుకున్నారు చంద్రశేఖరం గారు. మాధురి దుఃఖాన్ని ఆపడం ఎవ్వరికి సాధ్యంకాలేదు. సావిత్రమ్మ ఒకటి రెండు మార్లు "వూరుకో అమ్మా అందరు అదృష్ట జాతకులు వుండరు, తల్లీ తండ్రులను యింత త్వరగా పోగొట్టుకోవడం నిజంగా దురదృష్టం. చేసుకున్నవాళ్లకు చేసుకున్నంత" అని ఓదార్చుతున్నట్లు వ్యంగ్యంగా అనేది.

అంత దుఃఖములోను మేనత్త మాటలకు ఆశ్చర్యపోతూ చూసేది మాధురి. వంట మనిషి వెంకమ్మ చూపే ఆప్యాయతకు కరిగి పోయేది.

చంద్రశేఖరంగారికి కావలసిన ఖర్మకాండ అంతా దగ్గరుండి జరిపించారు రఘురా



మయ్యగారు. మర్నాడు బయలుదేరుతారనగా భార్యతో "మాధురిని కూడా మనతోటే తీసుకొని పోదాము ఎలాగూ మన యింటికి రావలసిన పిల్లేకదా! ఇక్కడ ఒక్కర్తి వుంటే బెంగటిల్లి పోతుంది" అన్నారు రఘురా మయ్యగారు.

భర్త మాటలకు మండిపడుతూ "మాధురిని మనతో తీసుక వెళ్ళడమా! చాల్లెండి చెప్పొచ్చారు. ఒక తల్లా తండ్రా ముద్దు ముచ్చట్లు తీర్చడానికి పోనీలే అంటే బ్యాంక్‌లో దమ్మిడీ లేదు. రేపొద్దున పెద్ద డాక్టరు కాబోయే నాకొడుక్కి లక్షల లక్షల కట్నం వస్తుంది. పోనీ అంతగా కావాలను కుంటే కొంత ఖర్చు మనం భరించి గంతకు తగ్గ బొంతలాగ ఎవడికో కట్టపెడదాం దాన్ని. అంతేకాని వెర్రిమొర్రి ఆలోచనలు మటుకు చేయవద్దు" అంది సావిత్రమ్మ.

ఆ మాటలు ప్రక్కనే వరండాలో కూర్చుని శూన్యంలోకి చూస్తున్న మాధురి చెవికి విద్యుద్ఘాతంలా తగిలాయి కొంచెం సేపటికి తేరుకుని "ఛీ...ఛీ...యేం ప్రపంచం బాబు డబ్బు...డబ్బు... ఆరోజు తన తండ్రి రెండుచేతులా ఆర్జిస్తున్న రోజు కార్లలో తిరిగే తనను అందరికి చూపించి మాకోడలు అని పరిసిపోయిన మేనత్తేనా ఇలా మాట్లాడేది. ఆఖరికి ప్రేమాభిమానాలు, రక్తసంబం ధాలుకూడా డబ్బుతోనే ముడిపడి వుంటాయి కాబోలు" అని ఆలోచించ సాగింది మాధురి.

భర్తతో వాదించి రుస రుస లాడుతూ బయటకు వచ్చిన సావిత్రమ్మ మాధురి అక్కడ వుండడం చూసి వులిక్కిపడి మళ్లీ సర్దుకొని యేమి జరుగనట్లు "ఏమమ్మా మధూ వంటరిగా యిక్కడ కూర్చున్నావు" అంది.

ఇంతలో యేదో జ్ఞాపకం వచ్చినట్లు "అమ్మా! మధూ! మీ అమ్మవి బోలెడు ఖరీదైన పట్టుచీరెలు బీరువాలో పడేసారు పోనీ ఓ నాలుగు లీలకు యివ్వకూడదు రేపు ఎవరైనా పెళ్లివారు వస్తే కట్టుకోవడానికి వుంటాయి" అంది యేదో రహస్యం చెపు తున్నట్లు దగ్గరగా జరిగి.

"నా ముద్దు ముచ్చట్లు అవి వాటితోటే తీరాలి కదా అత్తయ్యా నాకు

కొనిపెట్టడానికి ఒక తల్లా తండ్రా ?" అని విసురుగా లోపలికి వెళ్ళిపోయింది మాధురి. ఆ మాటలు వీపుమీద ఛెళ్ళున చరిచినట్లు యింది సావిత్రమ్మకి. "ఏం చూసుకొనో ఆ విరగబాటు" అని సణుక్కుంది యేమీ చెయ్యలేక.

అన్నీ పోగా ఆఖరుకు యిల్లొక్కటే మిగిలింది మాధురికి. ఆ యింటితోపాటు వంట మనిషి వెంకమ్మ పనివాడు గంగులు ఆమెను వదలలేదు. "ఈ నిర్భాగ్యురాలిదగ్గర యేం బాగుపడతారు మంచి యిల్లు చూసుకొని వెళ్ళిపోండి" అన్న మాధురి మాటలకు అడ్డు పడుతూ.

"కష్టాలలో తినడానికి గతిలేని మమ్మల్లను చేరదీసి పూకు యింత నీడ నిచ్చారు బాబుగారు. యిప్పుడు యిన్ని కష్టాలలో వున్న నిమ్మల్లను వదలి పూ దారిన మేము ఎలా పోగలం తల్లీ?" అని ఏళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు గంగులు.

"అదేమిటమ్మా మాధురి! కష్టాలు కలకాలం వుండిపోవు భగవంతుడి దయవల్ల మళ్ళీ మంచి రోజులు వస్తాయి. నిన్ను వదలి వెళ్ళిపోవడానికి మేమంత విశ్వాసఘాతకులం

మాధురి

కాము తల్లీ" అని ఓదార్చింది వెంకమ్మ. "చూడమ్మా ఓ పని చేద్దాము మనకు యింత యిల్లు ఎందుకు కొంతభాగం అద్దెకు యిచ్చేద్దాము కొంత ఒడుదుడుకులు తగ్గుతాయి" అని సలహా చెప్పింది. ఆ ఆలోచన నచ్చిన మాధురి, ఆ సలహానే అమలు జరిపింది. అంత దుఃఖములోను వాళ్ల ఆదరణకు ముగ్ధురాలైంది మాధురి.

ఇంక ఆమెకు తండ్రి చెప్పించిన చదువు, సంగీతము, వుండనే వున్నాయి, కాని యింత గొప్పగా బ్రతికి ఒకరి క్రింద పని చెయ్యడానికి ఆమె అంతరాత్మ అంగీకరించలేదు. వెంకమ్మ సలహాతో రేడియో స్టేషనులో ఆడిషన్‌కు అప్లయి చేసింది, అందులో సెలెక్టు అయి ఒకటి రెండుసార్లు ఆమె రేడియో ప్రోగ్రాము యిచ్చేసరికి, ఆమెలో వున్న అద్భుత శక్తి నలువైపులా వ్యాపించింది. ఆమె పాట విన్న ఒక సినిమా డైరెక్టరు తన సినిమాలో ప్లేబేక్ పాడమని కోరాడు. కొన్నాళ్లకు ఏ సినిమాలో చూసినా కుమారి మాధురి పాడిన పాట తప్పనిసరిగా ఒక్కటైనా వుండేది. ఇప్పుడు ఆమె ఒక క్షణం కూడా తీరికలేని బిజీ ఆర్టిస్టు.

ఒక్క క్షణం తీరిక దొరికినా బాబును గురించి ఆలోచన ఆమెను వేన్నాడేది. ఆ ఆలోచనల నుంచి దూరంగా వుండడానికి అనేక వ్యాపకాలు కల్పించుకొనేది.

"ఈనాటి చిత్రసీమ కార్యక్రమంలో మాధురిగారు పాడిన కొన్ని పాటలు గ్రామఫోను రికార్డులు విన్నారు" అన్న ఎనవున్సుమెంటు విన్నాక తన్మయంలో నుంచి తేరుకుని కళ్ళు విప్పిన మోహన్‌కు ఎదురుగుండా కాఫీ కప్పుతో నిలబడ్డ సావిత్రమ్మ కనపడింది. ఆమె కళ్లు కోపంతో ఎర్రబారి వున్నాయి. "అయిందా ఏ తన్మయత్వం. నీకు పిచ్చిగానీ పట్టిందా? ఎప్పుడూ ఆ దిక్కుమాలిన దాని నామస్మరణేనా! అసలు నా మాటంటే లక్ష్యం వుంటేగా నీకు. నా మాట వినరా మోహన్, మాధురికి యేదో ఒక సంబంధం చూసి మేను పెళ్లి చేస్తామంగాని, నీవు ఆ ఎం. ఎల్, ఏ. గారి అమ్మాయిని చేసుకోరా బోలెడు కట్నము యిస్తారు చక్కగా ముమ్మాద ముచ్చట్లూ తీరుస్తారు" అని చెప్పుకుపోతున్న సావిత్రమ్మ " అమ్మా !!! "

అన్న మోహన్ అరుపుతో వులిక్కిపడింది. "మాదురికి మీరు పెళ్లి చేయవలసిన పని లేదమ్మా, ఆమె పేరు చెబితేనే ప్రతివాళ్ళు బ్రహ్మరథం పడతారు. మాధురి అంటే ఎవరనుకున్నావు. తల్లీ తండ్రి లేనిది, మేనత్త చేత అవమానాలుపడ్డ మనిషికాదమ్మా, ఈనాడు మాధురి అంటే ఆబాల గోపాలనికి ప్రీతిపాత్రురాలు నిగర్వి, సహనము మూర్తీభవించిన దేవతామూర్తి. ఆమెకాదు, ఆమెను కాదన్న మనము దిక్కుమాలిన వాళ్లము. ఈరోజే చెపుతున్నానమ్మా నేను పెళ్ళంటూ చేసుకుంటే మాధురినే చేసుకుంటాను లేక పోతే నీ కొడుకు జీవితాంతము బ్రహ్మచారి గానే వుంటాడు జ్ఞాపకముంచుకో" అని విసురుగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

భోజనానికి కొడుకును పిలవడానికి వచ్చిన సావిత్రమ్మ రగ్గు కప్పుకొని పడుకున్న మోహన్ వంటిమీద చెయ్యివేసేసరికి అతని ఒళ్ళు వేడిగా కాలిపోతూ వుంది. గాభరాగా క్రిందికి వచ్చి భర్తకు చెప్పి డాక్టరుకు కబురు చేసింది.

డాక్టరు వచ్చి యింజక్షన్ యిచ్చాడు. వారం రోజులు ట్రీట్‌మెంటు చేసిన తర్వాత డాక్టరు పెదవి విరచి "ఇంక యిక్కడ లాభం లేదు వెంటనే పట్నం తీసుకుని వెళ్ళండి" అన్నాడు. ఆమాటలకు మరీ బెంబేలుపడి వెంటనే అతనిని పట్నం తీసుకొని వెళ్ళి హాస్పటల్‌లో జాయిన్ చేసారు. జ్వరం తీవ్రత ఎక్కువయింది పరాకు మాటలు ప్రారంభించాడు మోహన్ "మధూ...ఒక్కసారి యిక్కడకు రావా...నామీద కోపమా... ప్లీజ్ ఒకసారి వచ్చి నన్ను క్షమించానని చెప్పవా ? ప్లీజ్ ఒక్క పాటపాడవా మధూ" అంటూ పలవరిస్తున్న కొడుకును చూస్తూ వుంటే సావిత్రమ్మ గుండెలు అవిసిపోతున్నాయి దానికితోడు రఘురామయ్యగారు "ఆస్తులు, అంతస్తులు అంటూ చిలకా గోరింకల్లా వున్న వాళ్లని విడదీసావు. నిక్షేపంలాగుండే పిల్లాడెలాగున్నాడోచూడు. చేతులారా చేసుకున్నాక అనుభవించు" అని ఆమెమీద విరుచుకపడ్డాడు.

డ్రాయింగ్ రూములో కూర్చుని క్రొత్త పాటకు ట్యూన్ కుదుర్చుకుంటున్న మాధురి చెప్పుల చప్పుడుకి తల పైకెత్తి ఎదురుగుండా వున్న లీలను చూచి ఆశ్చర్యానందాలతో ఆమె దగ్గరకు వెళ్ళి "అరే లీలా ఈవేళప్పుడు

ఇప్పుడు నేను

—డా॥సి. నారాయణరెడ్డి

మంచు మంటలూ
మౌన ఘంటలూ లేని
విముక్తిణ్ని.
ఇప్పుడు మిట్టమధ్యాహ్నం
ఎండలో పల్లవిస్తున్న
సశక్తిణ్ని.
అంతా శూన్యం; ఎడారిలా
ఆవులించే దైన్యం.
నెత్తిపై పడనున్న కత్తినే
నిలదీసే కారుణ్యం.
చీకట్లో సాగే నడక
వేకువ కాళ్లకు రూపాంతరం.
పానకంలో పొడమే పుడక
పర్యాయ రుచికే నామాంతరం.

యిక్కడికెలా వచ్చావు ?" అంది. మాధురి ఆప్యాయతకు, ఆదరణకు కళ్లమ్మట నీళ్ళు తిరిగాయి. "మేము పట్నము వచ్చి మూడు రోజులయింది వదినా. అన్నయ్యకు చాలా సీరియస్‌గా వుంది. యిక్కడికి తీసుకొని వచ్చి హాస్పటల్‌లో జాయిన్ చేసాము. కళ్ళు మూసినా, తెరచినా, మధూ... మధూ... అని ఒకటే కలవరిస్తున్నాడు వదినా; అమ్మ నీకు చాలా అన్యాయం చేసింది. అది మరచిపోయి, ఎలాగయినా అన్నయ్యను కాపాడుకో వదినా" అని మాధురి కాళ్ళు పట్టుకుంది లీల.


ఆమెను లేవనెత్తి "ఛా ... బావకోసం నన్ను యింతగా బ్రతిమలాడాలా అతనికోసం నా ప్రాణమైనా యిస్తాను. పద పోదాం" అని లేచి లోపల వెంకమ్మతో చెప్పి బయట పోర్టికోలో వున్న కారు దగ్గరకు దారి తీసింది.

ఆసుపత్రి గేటులో నుండి దూసుకు వచ్చిన కారులో నుండి దిగిన మాధురిని, లీలను చూసిన సావిత్రమ్మ ఆశ్చర్యపోయింది. "మాధురి యింత ఉన్నత స్థితిలో వుందా" అన్న ఆశ్చర్యం ఆమె చూపులో స్పష్టంగా కనబడుతూంది.

వార్డులో అడుగుపెట్టిన మాధురి ఎవ్వరి పలకరింపులకు సమాధానమివ్వకుండా మోహన్ మంచము మీద కూర్చుని "బావా!" అంది దుఃఖముతో పూడుకపోయిన గొంతులో.

ఆమె పిలుపు విన్న మోహన్ నాగస్వరం విన్న నాగులా కళ్ళు తెరిచి "మధూ వచ్చావా ... మధూ నాకు తెలుసు నీవు వస్తావని" అన్నాడు ఆనందంగా. మూడు రోజుల తరువాత మూసినకన్ను తెరచిన కొడుకును చూచి ఆ తల్లి తండ్రుల ముఖాలు వికసించాయి. "అమ్మా నీ కోసమే బెంగ పెట్టుకున్నాడు మావాడు" అని ప్రక్కన కూర్చున్న మేనత్త మాటలకు జవాబు చెప్పకుండా మౌనంగా వూరుకుంది మాధురి.

అప్పుడే ఆసుపత్రిలో చాలా మందికి ప్రఖ్యాత సినీ గాయని "మాధురి" వచ్చిందని తెలిసింది. అందరూవచ్చి ఆమెను పలకరించి



మాధురి

వెళుతున్నారు. ఆ మధ్యనే క్రొత్తగా చేరిన డాక్టరు జైపాల్ మాధురి దగ్గరకు వచ్చి "మిస్ మాధురీ, యిన్నాళ్ళుగా మీ పాటలు వింటూ మిమ్మల్ని చూడాలని కలవరించే అభిమానులలో నేను ఒకడిని. ఇన్నాళ్లకు నా కోరిక తీరింది. మీలాంటి గాన కోకిలను కన్న తల్లి తండ్రులు నిజంగా అదృష్టవంతులు" అని ఆమెను అభినందించి వెళ్లాడు.

మాధురి సుశ్రూషవల్ల రెండు మూడు రోజులలో కొంచెం కోలుకోగలిగాడు మోహన్. డాక్టర్లు యింక ఫర్వాలేదన్నారు.

"మాధురీ నీ మంచితనం తెలుసుకోలేక పోయానమ్మా యిన్నాళ్ళు. నన్ను క్షమించి మీ బావను పెళ్లి చేసుకొని మా యింటి కోడలువుకా తల్లి" అంది సావిత్రమ్మ. "ఏమంటావు తల్లీ" అన్నారు రఘురామయ్యగారు.

"మామయ్యా మీరు పెద్దవారు మీ మాటలను కాదనలేను కాని నా తల్లి తండ్రులు వున్నన్ని రోజులు ఎంతో గారాబంగా పెరిగాను, అలాగే అందరూ చీదరించి దూరంచేసిన రోజున నా కష్టాలు కూడా అక్కడే గడిపిన ఆ యింటిని, నా కష్టసుఖాలకు అండగా నిలచిన గంగులు, వెంకమ్మలను విడచి నేను ఎక్కడికి రాలేను" అంది మాధురి. ఆమె మాటలకు నీరుగారి పోయిన తల్లి తండ్రులను చూసి "నాన్నగారూ మీరు ఎందుకు దిగులుపడతారు ఎలాగా అన్నయ్య పట్నంలో ప్రాక్టీసు పెడతాను అంటున్నాడుగా ఈ యింట్లోనే అన్నయ్యా వదినా వుంటారు ఏం వదినా ?" అంది లీల. "ఏమంటావురా ?" అన్నారు కొడుకుని. "నాన్నా నా మధూ నాకు దొరికాక ఎక్కడైనాసరే సంతోషంగా వుంటాను" అన్నాడు మోహన్ ఆనందంగా మాధురి వైపు చూస్తూ.

ఇంతలో అక్కడకు డాక్టర్ వచ్చి "మిస్. మాధురీ. ఇంక మీరు వారిని ఇంటికి తీసుకుని వెళ్ళవచ్చు" అన్నాడు "థాంక్యూ డాక్టర్" అని అక్కడ చెల్లించ వలసిన బిల్ చెల్లించి కాబోయే శ్రీవారు, అత్తమామలతో ఆడబిడ్డతో కారులో తన ఇంటికి బయలు దేరింది ప్రఖ్యాత సినీ గాయని "మాధురి" ఆనందంగా.

మాటిమాటికీ చెవిలోపుల్ల ప్రమాదకరం

మాటిమాటికి చెవులను శుభ్రం చేసుకోవటం వల్ల చెవి గూబ దెబ్బతిని తరచు బాధపడుతుంటారని వైద్య శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. చీపురు పుల్లలకు దూదిచుట్టిగాని, పిన్నుతో గాని, చిన్నపుల్లతోగాని చెవి గెలుక్కోవటంవల్ల గూబ దెబ్బతిన్న 22మందిని బాస్టన్‌లోని మేసచుసెట్స్ [అమెరికా] కంటి, చెవి, పిల్లల ఆస్పత్రిలో పని చేస్తున్న పరిశోధకులు పరీక్షించారు. ఇలాంటి వారిలో చాలా మందికి చెవి గూబ వెనుక ఉండే ఎముకలు విరిగిన వట. ఒకరికి శ్రవణ శక్తి శాశ్వతంగా పోయిందట.

పాపిష్టి డైరీ

యజమానిని చంపిన భార్యా బిడ్డలు

తమిళనాడు కోయంబత్తూరుజిల్లా సూళూరుకు చెందిన పుదూరులో 75 ఏళ్ల పొన్నుస్వామికి నలుగురు మొగపిల్లలట. మొదటి కొడుక్కి వివాహం ఏనాడో అయిపోయిందట. రెండోకొడుకు పెచ్చిముత్తుకు అతని మేనమామ కూతురుకూ పెళ్లి జరగాలని నిర్ణయం ఏనాడో చేసుకున్నారట. దరిమిలాను పెచ్చి ముత్తు మేనమామ క్రైస్తవమతం పుచ్చుకోడంవల్ల అతని కూతుర్ని పొన్నుస్వామి కోడలుగా అంగీకరించనని భీష్మించుకూర్చున్నాడట. అతని భార్య పొన్నమ్మాల్ రహస్యంగా తన కొడుకుల సహాయంతో మేనకోడలును తన రెండో కొడుకు పెచ్చిముత్తుకు ఇచ్చి వివాహం జరిపించేసిందట. అంతేగాక, వీరందరూజేరి ఆ పొన్నుస్వామి వంటరిగా పడుకుని వున్న పాకకు నిప్పు అంటించారట. పొన్నుస్వామి మలమలామాడి చనిపోయారుట. అతను స్వాతంత్ర్యంకోసం అలనాడు పోరాడిన వీరులలో ఒకడట. ప్రభుత్వం గౌరవార్థం అతనికి పింఛను కూడా యిస్తోందట. హంతకులందరికోసం పోలీసు వెతుకుతోందట.

కాలుజారిన కండక్టరు మరణం

మద్రాసులో మాధవరంనుంచివూళ్లోకి వచ్చేపోయే సిటీ బస్సు కండక్టరుగా పని చేస్తున్న 25 ఏళ్ల షణ్ముగం ప్రయాణీకులందరికీ టిక్కట్లు యిచ్చి, ఆనక మెట్లమీద నిలబడ్డాడట బస్సు విపరీతమైనవేగంతో పోతూండగా మాధవరం పాల డైరీ ప్రాంతంలో కాలుజారి బస్సులోంచి క్రిందపడి తలపగిలి చనిపోయాడట.

30 ఏళ్లకు అందిన వుత్తరం!

ఫ్రాన్స్ దేశంలో 1943 లో అలోయిస్ స్క్రివర్మన్ అనే వో అబ్బాయి వాళ్లమ్మకు వో ఉత్తరం రాసి అర్జంటుగా పోస్టులో పడేస్తే ఆ వుత్తరం రయమున బయలుదేరి 1973లో వాళ్లమ్మకు చేరింది. పాపం యీ వుత్తరంకోసం వాళ్లమ్మ ముప్పయ్యేళ్లు ఎదురుచూసిందా! నో అదే వెతుక్కుంటూ వెళ్లింది. వుత్తరాల కెంతెంత విశ్వాసాలు!

దొంగలుపడ్డ ఆర్నెల్లకి...!

ఇటాలియన్ చలన చిత్ర ప్రముఖ దర్శకుడు బెర్నార్డో "లాస్ట్ టాంగిన్ పారిస్" అనే వో సరసమైన చిత్రాన్నితీసి, దానికో తొంభయి కాపీలు వేసి. దాంతో లోకంలో చాలా డబ్బు దున్నేసుకున్నాడట. అంతా అయ్యేక అసలు ఆసినిమాలోని రసాన్ని చూసిన ప్రభుత్వం "హవ్వ" అని నోరునొక్కుకుని ఇంత పచ్చిబూతు సినిమా యిహ ఆడ వీల్లేదు. కనుక యీ సినిమా ప్రతులన్నీ తగుల బెట్టాల్సిందే అని చెప్పిందట. మరింక నవరస శృంగార విందుల భరితమైన సినిమాని చూసిన అదృష్ట ప్రేక్షకులకేమి శిక్ష! హవ్ లక్కి ఆర్దే !!

మాటల్లో మగవాడిదే పైచెయ్యి!

సోషియాలజి ప్రొఫెసర్ వారవ్ ఫెరేల్స్ అనే ఆయన అధిక శ్రమమీద పరిశోధించి నసగటున స్త్రీకన్నా పురుషుడే ఎక్కువ మాట్లాడుతాడని తేల్చారట. అదెటుల!! పడ్డవాడు ఎప్పుడూ ఆనక సణుక్కుంటాడు కదా! అటులనా!! అనే దెవరు? ఇంకెవరు: హూగాట్ ది గట్స్! "షి" యహా.

పొరపాటు తెచ్చిన అనర్థకం

బొంబాయిలో ఒకాయన కుర్రాడికి జ్వరం తీవ్రంగా వచ్చేసిందని ఖంగారుగా డాక్టరు వద్దకు పరుగున వెళ్లి, ఆ విషయం చెప్పి, ఏదో మందు తెచ్చి, అది కిటికీలో దాచాడట. ఆనక టయిమయ్యాక ఆమందుకు బదులు అదే కిటికీలోవున్న నల్లులమందువో డోసు తన చేతులతో తానే తన కొడుక్కి యిచ్చాడట. అదిపుచ్చుకుని, రోగి లోకాంతరానికి వెళ్లిపోయాడట. పోలీసాతని తండ్రిని అరెస్టు చేశారట.

పండు - పడతి

— పైడిపాటి సుబ్బరామశాస్త్రి.

పండు అంటే ఎంత ఆశో
పడతి అన్నా అంతే ఆశ
మానవుడికి.
కాని—
పండు నెంగిలి చేస్తే
తినే వాడు కాదు:
పండు, పాయిఖానా లో
వద్దా, అంతే.
అయితే —
కాలం మారింది!
ఎంగిలయిన పడతి కై
అంగలు వేస్తున్నాడు,
పాపం చేసినదాన్ని, అయ్యో
పాపం! అంటున్నాడు.
ఎంత మార్పు! ఎంత మార్పు
మానవుడెంత మంచివాడయి
పోతున్నాడు.



స్కూలు వెనగ్గా తోట ఉంది. జామ చెట్లున్నాయి. చెట్లెక్కి పళ్లు కోసుకుంటున్నారు పిల్లలు. తోటమాలి కేకలు వాళ్లు లెక్క చెయ్యటంలేదు.

కొంచెం దూరంలో మామిడిచెట్టు క్రింద కూర్చుని రాఘవ, నేను కబుర్లు చెప్పుకుంటున్నాము!

రాఘవ నా స్నేహితుడు... ఆ ఇంగ్లీషు మీడియం స్కూల్లో టీచరు.

ఇంతలో తోట ప్రక్కనుంచే స్కూలు వైపు వస్తూ కనిపించాడొకాయన. తోటమాలి ఆయనతో ఏదో చెప్తున్నాడు.

నే నడిగేలోపలే చెప్పాడు రాఘవ. "...వస్తున్నాడు హిరణ్యకశిపుడు. ఆయనే మా అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ... పిల్లలకి టెర్రర్!"

"పిల్లలు కాకపోతే పెద్దాళ్లు కోసుకుంటారా జాంపళ్ళు!" అన్నాను.

"అది ఆయన గ్రహించడు. ఇంగ్లీషు ప్రొఫెసర్ కదా... ఇంగ్లీషువాడి డిసిప్లినే అన్నిట్లో కావాలంటాడు!"

అంతలోనే పిల్లలు ఆయున్ను చూసి పారిపోబోయారు. కేకవేసి అందర్నీ పిలిచాడు... లైనులో నిలబెట్టాడు! ప్రశ్నల వర్షం కురిపించాడు.

"పద మనమో మాట చెపుదాం..." అన్నాను.

"ప్చ్! లాభం లేదురా! ఆయన పట్టిన కుందేటికి మూడే కాళ్లు!"

"పోయిందేముంది? ప్రయత్నిద్దాం..."

ఇద్దరం బయలుదేరి దగ్గరగా వెళ్ళాము.

ప్రిన్సిపాలుకి రిపోర్టు చేస్తానన్నాడు. అందర్నీ వారంపాటు సస్పెండు చేయిస్తానన్నాడు' అదీకాక ఫైన్ వేయిస్తానన్నాడు... ఇన్ని మాటలూ ఇంగ్లీషులోనే అన్నారు.

"ఆయనకి తెలుగు రాదా!" అన్నాను నెమ్మదిగా.

"రాకపోవటం ఏమిటి? సిసలైన తెలుగోడు... పేరు పరంధామయ్య! కాని, తెలియని వాళ్లకి 'పి. ధామ్'అని చెప్పుకుంటాడు ఇంగ్లీషులో..."

మా రాఘవ నాగమని సంజ్ఞచేసి ఆయన దగ్గరగా వెళ్లాను "నాలుగు జాంపళ్లు కోసుకున్నంతలో ఏంపోయిందండీ! పాపం పిల్లలు— ఈసారి కొదిలెయ్యమని ఇంకెప్పుడు చెయ్యమని వాళ్లంటున్నారుగా!"

"నథింగ్ డూయింగ్. ది సీజ్ నాట్ పన్షయివ్!...హండ్రడ్త్ టైవ్. అయామ్ నాట్ గోయింగ్ టులీవ్‌దెమ్ ... కమాన్ — ఫాలోమీ! లెటజ్ గోటుది ప్రిన్సిపాల్ !..." అని నేనింకా ఏదో చెప్పేలోగా విస విస నడచిపోయాడు.

బిక్కు బిక్కు మంటూ పిల్లలు వెన్నంటి వెళ్లారు.

"నే చెప్పలే!" అన్నాడు రాఘవ.

"వీడి పోజు మండ! ... తెలుగులో అడిగితే..."

"చెప్పానుగా అచ్చ తెలుగు వాడని ..."

"అంటే?"

"అసలు తెలుగులో మాట్లాడని వాడని.

వారం (13.2.76) పత్రికలో వేయనందుకు మేము చాలా విచారించినాము.

గుగ్గిలాపు సన్యాసిరావు, మహంది నారాయణ మూర్తి. (శృంగవరపుకోట)

* * *

మనుగడలో మలుపులు (సీరియల్) మాకు బాగా నచ్చింది. 13.2.76 సంచికలో నిజం చెప్పకు, కథ మాకు బాగా నచ్చింది. తె. రామలక్ష్మిగారి అడ్రెస్ మాకు తెలియపర్చండి. ఈ వారం సంచిక మమత ముఖచిత్రం మాకు బాగా నచ్చింది.

సావిత్రి. వై. వేషవతారం (పోతవరం)

కథలు

13.2.76 తేది వార పత్రికలో 'విమలా రామ్మం'' గారు వ్రాసిన ''నిజం చెప్పకు'' కథ చాలా బాగుంది. వాస్తవిక జీవితానికి చాలా దగ్గరగా ఉంది. కాని ఎటొచ్చి కథచివరలో ప్రకాశం

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

మనసంత విషయమై రాధకు ఎలా చెప్పాడు. ఆమెను ఎలా కన్విన్స్ చేశాడో చెబితే చాలా బాగుండేది. ఎం. ఉషారుబాబు (వైజాగ్)

* * *

20.2.76 నాటి మీా పత్రికలో ప్రచురితమైన 'చంద్రునికో నూలు పోగు' కథానిక రచించిన గోవిందరాజు సీతాదేవి గారికి నా హృదయపూర్వక అభినందనలు. ప్రచురించిన మీాకూను. 'ప్రేమ' సూత్రాని కంకితమై పోయే రచనలు చేస్తున్న యీా నాటి రచయిత(త్రు)ల వూహాల కతీతంగా 'సీత' లాంటి అభాగ్య యువతుల జీవన మార్గానికొక ఆధారం చూపుతూ 'హరీన్' లాంటి ఆదర్శ యువకుని పాత్రను సృష్టించడం నిజంగా మెచ్చదగింది.

ఎం. అప్పారావు (శ్రీకాకుళం)

యువతరం

మీారు ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'యువతరం' శీర్షికలో కొందరిని పరిచయము చేస్తున్నారు. కాని ఆ పరిచయాల వలన ఈ పత్రిక పాఠకులుగా మేము నేర్చుకోవలసింది ఏమిటి. ఆయా యువతి యువకులకు ఏయే హెయిర్ స్టైల్స్ నచ్చుతాయో, ఏయే భాషలచిత్రాలు ఏయే తెలుగు చిత్రాలు నచ్చుతాయో, ఏ సినీ యాక్టర్లంటే యిష్టమో మేము తెలిసికోవాలని యీా శీర్షిక ప్రవేశపెట్టారా. ఇది కూడ నేర్చుకోవలసిన విజ్ఞానములో ఒక భాగమా. ఈ శీర్షిక మాకు నచ్చలేదు.

జి. వెంకటరామారావు (పెదవోగిరాల)

అట్నే మాట్లాడితే తెలుగులో మాట్లాడ్డం పరువు తక్కువగా భావించేవాడని.''

నాకు నవ్వు వచ్చింది.''...అయితే, ప్రిన్సిపాల్‌కి రిపోర్టు యిచ్చేస్తాడంటావా ? '' అన్నాను.

''ఇస్తాడు. అన్నంతపని చేస్తాడు.''

''పద. మనమో మాట చెపుదాం.''

''లాభంలేదురా! ఈయన ఏమంటే ఆయన దానికి సై ! ...ఈయన ఇంగ్లీషులో ఉద్దండి పిండం అని ఆయన అభిప్రాయం. ... ఇంక తిరుగులేదు ధావ్‌గారి బాజానీని!''

''లెటజ్ ట్రై !''

ఇద్దరం నవ్వుకుంటూ ప్రిన్సిపాల్ రూము దగ్గరకి వెళ్లాము.

పిల్లల క్షమాపణలు లెక్కచేయలేదు - ప్రొఫెసర్ ధావ్‌గారు. 'సైలెన్స్' అని వాళ్ల నోళ్లు మూయించాడు.

వాళ్లమీద ఫిర్యాదు ప్రారంభించాడు.

'' ... దోజ్ ట్రీస్ ... '' అని మధ్యలో హఠాత్తుగా ఆగిపోయాడు.

''వ్రుట్ట్రీస్? ...వాట్ట్రీస్ '' అన్నాడు ప్రిన్సిపాల్ అడ్డుపస్తూ.

''దోజ్...దోజ్...'' మళ్లీ తడుము కున్నాడు ప్రొఫసర్. వెంటనే పిల్లలవైపు తిరిగి ''ఆల్‌రైట్! దిసీజ్ లాస్ట్ వార్నింగ్! బిలీవ్! యుదిస్ టైమ్! బి అన్‌గార్డ్ ! నౌ గోటు యువర్ క్లాసెస్! ... '' అన్నాడు.

పిల్లలు బతుకుజీవుడా అని మరుక్షణంలో తుర్రున పారిపోయారు.

ప్రిన్సిపాల్ తెల్లబోతూ చూసాడు.

ప్రొఫెసర్‌గారి నవ్వులో జీవం లేదు. ''...లెటజ్‌సే నెక్స్ట్ యియర్ సర్!...''అని చర చర తన క్లాసువైపు వెళ్లిపోయాడు.

రాఘవ నా చెయ్యి పట్టుకొని వెనక్కి లాక్కుపోయాడు.

''ఏమిట్రా యిది?''

వాడు నవ్వునాపుకోలేక పొట్ట పట్టుకుంటున్నాడు.


''...మనం చెపితే వినలేదు. వాళ్లు గోల పెడితే వినలేదు...అంత హఠాత్తుగా మనస్సు మార్చుకున్నాడేమిటి ?'' అన్నాను ఇంకా ఆశ్చర్యపోతూనే !

''ఇంకా అర్థంకాలే ?'' అన్నాడు రాఘవ నవ్వు నాపుకుంటూ.

''ఏమిటి ?''


''...దోజ్ దోజ్ ... దగ్గర ఎందుకాగిపోయాడనుకున్నావ్ ? ప్రొఫసర్ ధావ్‌గారు ఇంగ్లీషులో జాంపండు నేమంటారో మర్చిపోయాడన్నమాట !''

అంతే! ఆతర్వాత కడుపట్టుకోవటం నావంతయింది !



* అవీ - ఇవీ - అన్నీ *

పెళ్లిచూపులు



భాగ్యనగర్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ అయిన శ్రీ డి. గోపాలకృష్ణన్ పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ గ్రాడ్యుయేట్. అక్కడ తీసిన "పెళ్ళి చూపులు" అనే ప్రయోగాత్మక హాస్య చిత్రంలో ఈ యువ కళాకారుడు నటించి బహుమానాలు పొందారు. ఈ మధ్యనే 18 నిముషాల నిడివి గల ఈ చిత్రాన్ని విజయవాడలో ప్రత్యేకంగా వేశారు. శ్రీ గోపాలకృష్ణన్‌కి ఇదే భాగ్యనగర్ ఇన్‌స్టిట్యూట్‌లోనే డైరెక్టర్ అయిన శ్రీ వి. రాధాకృష్ణలకు తెలుగులో ప్రయోగాత్మక చిత్రం తీయాలని వుందని చెప్పారు. (ఐ. వి.)

కాలేజీ నాటికల పోటీ

జనవరి నెలలో గుంటూరు హిందూ కళాశాలలోను ఏలూరు సి. ఆర్. రెడ్డి కళాశాలలోను



ఇంతర కళాశాలల నాటికల పోటీలు జరిగాయి. రెండుచోట్ల విడివిడిగా జరిగిన పోటీలలో పాల్గొన్న నాటికలను విద్యార్థులే వేశారు. తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాల ఆంగ్ల భాషధ్యాపకులు డి. నసీరుద్దీన్ రాసి, దర్శకత్వం వహించి విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన "దేముడూ నీకు దిక్కెవరు?" ఒక చోట ఉత్తమ రచనగాను,రెండో చోట ఉత్తమ ప్రదర్శనకి, దర్శకత్వానికి గాను బహుమతులు రావటమే గాక ఇందులో పాల్గొన్న వారికి మొత్తం మీద ఎనిమిది బహుమతులు లభించాయి. శ్రీ నసీరుద్దీన్ గత ఆరేళ్లుగా విద్యార్థుల కోసం నాటికలను తయారు చేసి ఎన్నో బహుమతులను ప్రశంసలను అందుకుంటున్న యువ అధ్యాపకుడు. ఈయన నటుడు, చిత్రకారుడు కూడా (ఐ. వి.)

రంగస్థల దర్శకుడు

శ్రీ సి. శ్రీరాములు ఆంధ్ర విశ్వవిద్యాలయం రంగస్థల దర్శకులుగా నియమితులు ఐనారు.



శ్రీరాములు గారు విద్యార్థి దశనుంచి నాటక రంగంములో ఎన్నో బహుమతులు చూరగొనడమే కాక తెలుగు దేశంలో "మరో మొహెంజదారో" ద్వారా నూతన ప్రయోగకర్తగా,దర్శకునిగా, నటునిగా ప్రయోగకర్తగా, పేరు గణించారు. "సుడిగుండాలు"లో లాయర్‌గా నటించారు. భారతీయ నాట్యసంఘ సిఫారస్సుపై లోగడ లండన్‌లో శిక్షణ పొంది బి. డి. ఎల్. డిప్లొమా పొందారు. విదేశాలలో 1970లో పర్యటించారు. (ఐ.వి.)

వక్తృత్వంలో పోటీలు

కాకరపర్తి భావనారాయణ కళాశాల డిబేటింగ్ క్విజ్ క్లబ్ ఆధ్వర్యాన విజయవాడలో జనవరి 27వ తేదీన తెలుగులో రాష్ట్రస్థాయి డిబేటు పోటీలు జరిగాయి. రాష్ట్రంలోని 16 కళాశాలలు పాల్గొన్న ఈ పోటీలో టి. జె. పి. ఎస్. కాలేజి, గుంటూరు టీము ప్రథమ బహుమతి (రోలింగ్ ట్రాఫీ), మిసెస్ ఎ.వి. యన్. కాలేజి, విశాఖపట్నం, టీము ద్వితీయ బహుమతి (రోలింగ్ ట్రాఫీ), హిందూ కాలేజి, గుంటూరు, తృతీయ బహుమతి గెల్చుకున్నాయి. టి. జె పి. ఎస్. కాలేజి విద్యార్థిని కుమారి సి. హెచ్. కిరణ్మయికి ఉత్తమ వక్త బహుమతి(రోలింగ్ ట్రాఫీ)లభించింది. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. సుందరం డిబేటు పోటీలగురించి వివరించగా, లెక్చరర్ శ్రీ కె. హనుమంతరావు, శ్రీ సి. రామారావు పోటీ కార్యక్రమం నిర్వహించారు. డా. కె. కె. విశ్వేశ్వరశాస్త్రి, వందన సమర్పణ చేశారు. కె. బి. ఎస్. కాలేజి తరఫున ఎ. వెంకటేశ్వర్లు, కె. వి. వి. ఆర్. వి. విశాలాక్షి పాల్గొన్నారు.

పై వారమే

'చరక సంహిత'

పెద్దకథ ప్రారంభం!

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, ... Editor: S. Radhakrishna



అంజలీ పిక్చర్స్ కంబైన్ సమర్పించు

మహాకవి
క్షేత్రయ్య

ఈస్ట్‌మన్ కలర్‌లో

సంగీతం-నిర్మాత
ఆదినారాయణ రావ్

దర్శకత్వం
ఆదుర్తి & C.S. రావు
B.A(LITT).

తారకరామ: నవభారత్: శ్రీతారకరామ

THARAKARAMA